
చదువు
రూ॥ 180/-
పేజీలు: 210




ప్రతులకు:
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్),
హైదరాబాద్-68, ఫోన్: 29884454/53
Email ID: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
అబిడ్స్, బండ్లగూడ,
హిమాయత్‌నగర్ (హైదరాబాద్)
హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★

వక్ఫ్ చట్టం
దాని పర్యవసానాలు

హింస కంటే శాంతి చర్చలే మేలు

ఛిద్రమవుతున్న
మధ్యతరగతి ప్రజలు

లోపలి పేజీల్లో

సంపుటి 27, సంచిక: 291 | శనివారం | 12-04-2025 | హైదరాబాద్

Published from: Hyderabad, Khammam, Karimnagar, Mahabubnagar

పేజీలు: 12 | వెల రూ. 5.00

# ట్రిపుల్ ఆర్ పక్కన డ్రైపోర్ట్

- సరైన ప్రాంతంలో ఏర్పాటు
- ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపకల్పన
- అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం
- హైదరాబాద్ – విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి డిపిఆర్ తయారీపై దృష్టి
- హైదరాబాద్ నగరానికి ఛత్తీస్‌గఢ్ రాజధానితో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు
- జాతీయ రహదారుల నిర్మాణం ఆర్‌ఆర్‌ఆర్ పనుల పురోగతిపై సమీక్ష



ప్రజాపక్షం /హైదరాబాద్

రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్‌ఆర్‌ఆర్ సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని సిఎం అన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం, ఆర్‌ఆర్‌ఆర్ పనుల పురోగతిపై ఐసిసిసిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరిగిన తెలంగాణ, ఎపి అధికారుల సమావేశంలో హైదరాబాద్–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డిపిఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టి సారించాలని సిఎం సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డిపిఆర్ కన్సల్‌టెన్సీ నివేదికను త్వరగా పూర్తిచేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయపూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (ఎన్‌హెచ్ఎఐ) పంపించాలని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయాలని సిఎం ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూసేకరణలో తరువాయి 2లో




## 14న భూ భారతి పోర్టల్ ప్రారంభం

ప్రజాపక్షం/హైదరాబాద్

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఈనెల 14న 'తెలంగాణ భూ భారతి (రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్స్) యాక్ట్ 2025' పోర్టల్‌ను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్‌లోని శిల్ప కళావేదికలో భూ భారతిని పోర్టల్‌ను ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించి ఏర్పాట్లు చేయాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్, శిల్పారామం స్పెషల్ ఆఫీసర్లను సిసిఎల్‌ఎ నవీన్ మిట్టల్ ఆదేశించారు. భూ భారతి ప్రారంభోత్సవానికి కావాల్సిన ఏర్పాట్లను, వేదికపైన పోర్టల్ ఆవిష్కరణకు కావాల్సిన ఏర్పాటు చేయాలని, అలాగే బందోబస్తు ఏర్పాట్లు చేయాలని నవీన్ మిట్టల్ శుక్రవారం సూచించారు.

# దేవాలయాల్లో అక్రమాలకు చెక్

ఇక నుంచి అంతా పారదర్శకమే

విధివిధానాలు ఖరారు చేయండి

అధికారులకు మంత్రి కొండా సురేఖ ఆదేశం

నకిలీ టిక్కెట్ల దందా, ఇతర అక్రమాలపై ఆరా



ప్రజాపక్షం ఎఫెక్ట్

ప్రజాపక్షం/హైదరాబాద్

బిఆర్‌ఎస్ ప్రభుత్వ హయంలో రాష్ట్రంలోని దేవాలయాల్లో చోటు చేసున్న నకిలీ టికెట్ల దందా..ఇతర అక్రమాలపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్రంగా స్పందించారు. గత పదేళ్లలో దేవాలయాల్లో జరిగిన అవినీతిపై '' దేవుడి సొమ్ము దోచుకున్నారు' అనే శీర్షికతో శుక్రవారం 'ప్రజాపక్షం' బట్టబయలు చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే మంత్రి దృష్టికి వచ్చిన ఆయా దేవాలయాల్లో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలపై నివేధికలు తెప్పించుకున్నారు. ఇక నుంచి దేవాలయాల్లో అవినీతి అక్రమాలకు తావులేకుండా, నిధులు దుర్వినియోగం కాకుండా పారదర్శకంగా తరువాయి 2లో

# మూసీ పునరుజ్జీవ పనులు వేగవంతం

- బాపూఘాట్‌లో గాంధీ సరోవర్‌తో పాటు మీర్ ఆలం ట్యాంక్‌బండ్‌పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను పరిశీలించిన ముఖ్యమంత్రి
- జూన్‌లో నిర్మాణ పనులకు టెండర్ పిలవాలని ఆదేశం



ప్రజాపక్షం / హైదరాబాద్

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బాపూఘాట్‌లో నిర్మించ తలపెట్టిన గాంధీ సరోవర్‌తో పాటు మీర్ అలం ట్యాంక్‌పై నిర్మించనున్న బ్రిడ్జి నమూనాలను సిఎం పరిశీలించారు. మీర్ అలం ట్యాంక్‌పై బ్రిడ్జి నిర్మాణ పనులకు జూన్‌లో టెండర్లు పిలవాలని ముఖ్యమంత్రి అన్నారు. ఈలోగా అందుకు అవసరమైన సర్వేలు, నివేదికలు, ప్రతిపాదనలు, డిజైన్లతో డిపిఆర్‌ను సిద్ధం చేసుకోవాలని తరువాయి 2లో



మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా అంబర్‌పేట్‌లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

## ఫ్యూచర్ సిటీ వరకూ మెట్రోరైల్ విస్తరణ

అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయండి 03

సమీక్షలో మెట్రో రెండోదశ విస్తరణ ప్రతిపాదనల పురోగతిపై ఆరా



## ఔటర్ పరిధిలో హద్దుల నిర్ణయంపై ఎన్‌ఆర్‌ఎస్‌సితో ఒప్పందం 03

- ఇక భూ వివరాలు ఎంతో సులభం

# బిఆర్‌ఎస్ సభకు నో పర్మిషన్

- అనుమతి కోసం కోర్టుకెక్కిన గులాబీ పార్టీ
- విచారణ చేపట్టిన హైకోర్టు
- 17వరకు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం
- తదుపరి విచారణ 21కి వాయిదా




ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి

బిఆర్‌ఎస్ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 27న నిర్వహించ తలపెట్టిన బహిరంగ సభకు వరంగల్ పోలీసులు అనుమతి నిరాకరించారు. బీఆర్‌ఎస్ ఆవిర్భవించి పాతికేళ్లు కావస్తున్న సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో భారీ సభను నిర్వహించాలని పార్టీ నాయకత్వం నిర్ణయించింది. దాదాపు ఐదు లక్షల మంది ప్రజలను ఈ సభకు తరలించాలని బీఆర్‌ఎస్ నాయకులు తరువాయి 2లో

# రూ.10వేల కోట్ల బడా ఆర్థిక మోసం



- హెచ్‌సియు భూముల్లో జరిగినట్లు బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆరోపణ
- పర్యావరణ విధ్వంసమూ జరిగిందని విమర్శ
- భూ కుంభకోణంలో సూత్రదారి, పాత్రదారి సిఎం అని వ్యాఖ్య ఆధారాలతో సహా ఫిర్యాదు చేస్తామని వెల్లడి

ప్రజాపక్షం/హైదరాబాద్

హెచ్‌సియు భూముల్లో పర్యావరణ విధ్వంసంతో పాటు రూ10 వేల కోట్ల బడా ఆర్థిక మోసం జరిగిందని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి.రామారావు ఆరోపించారు.ఈ భూ కుంభకోణంలో కర్త, కర్మ, క్రియ, సూత్రధారి, పాత్రధారి అంతా సిఎం రేవంత్ రెడ్డేనని, ఇందులో ఒక బిజెపి ఎంపి పాత్ర కూడా ఉన్నదని,త్వరలోనే ఆయన పేరు భయటపెడుతానని తెలిపారు. ఈ కుంభకోణంపైన ప్రధాని,కేంద్ర ఆర్థిక శాఖ మంత్రికి,ఆర్‌బిఐ గవర్నర్, తరువాయి 2లో

# భూములమ్మిన చరిత్ర బిఆర్‌ఎస్ పార్టీదే



- హైదరాబాద్ చుట్టుపక్కల ప్రభుత్వ భూములు అస్మదీయులకు కట్టబెట్టారు
- అతితక్కువ సమయంలో అత్యంత ఎక్కువగా ప్రజా సొమ్మును కొల్లగొట్టారు
- హెచ్‌సియు భూములపై పూటకో డ్రామా ఆడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న కెటిఆర్ : టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

ప్రజాపక్షం/హైదరాబాద్

జిహెచ్‌ఎంసి పరిధిలో పది వేల ఎకరాలకు పైగా భూములు అమ్మిన చరిత్ర బిఆర్‌ఎస్ పార్టీదేనని టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్‌గౌడ్ విమర్శించారు. హైదరాబాద్ చుట్టు పక్కల అత్యంత విలువైన ప్రభుత్వ భూములను బిఆర్‌ఎస్ అస్మదీయులకు కట్టబెట్టింది వాస్తవమా కాదా అని కెటిఆర్‌ను ఆయన ప్రశ్నించారు. పదేళ్లలో యథేచ్ఛగా భూములు దోపిడీ చేసిన చరిత్ర బిఆర్‌ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. హెచ్‌సియు భూములకు సంబంధించి కెటిఆర్ ఐఎంజి సంస్థ బిల్లిరావుతో 30 శాతం ముడుపులు మాట్లాడుకుని కుదుర్చుకున్న ఒప్పందం బెడిసి కొట్టడంతో తరువాయి 2లో

## లోకాయుక్తగా జస్టిస్ రాజశేఖరరెడ్డి

మానవహక్కుల కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ షమీమ్

ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

ప్రజాపక్షం/హైదరాబాద్



తెలంగాణ రాష్ట్ర లోకాయుక్తగా హైకోర్టు రిటైర్డ్ జడ్జి జస్టిస్ ఎ.రాజశేఖరన్ను నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అలాగే ఉపలోకాయుక్తగా బిఎస్ జగ్జీవన్‌కుమార్, మానవ హక్కుల కమిషన్ ఛైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్‌లను కూడా ప్రభుత్వం నియమించింది. ఇక మానవ హక్కుల కమిషన్ సభ్యులుగా శివాడి ప్రవీణ, బి.కిషోర్‌ను నియమించింది. కాగా వీరి నియామకానికి సంబంధించిన ప్రతిపాదనలకు గత శనివారమే గవర్నర్ ఆమోదం తెలిపారు.

# ప్రతి రైతుకూ నష్టపరిహారం

- అకాల వర్షాలతో నష్టపోయిన అన్నదాతను ఆదుకుంటాం
- రాష్ట్ర వ్యాప్తంగా 24వేల ఎకరాల్లో పంటనష్టం
- మంత్రులు తుమ్మల, శ్రీధర్‌బాబు, పొన్నం వెల్లడి
- సిద్దిపేట జిల్లా ఇబ్రహీంనగర్‌లో దెబ్బతిన్న పంటపొలాల పరిశీలన



ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి

ఆకాల వర్షాలతో నష్టపోయినప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌లు వెల్లడించారు. శుక్రవారం జిల్లాలోని చిన్నకోడూరు మండలం ఇబ్రహింనగర్‌లో ఆకాల వర్షాలు,వడగండ్ల వానతో నష్టపోయిన పంటపొలాలను రాష్ట్ర మంత్రుల బృందం తరువాయి 2లో

# బీహార్, జార్ఖండ్‌లో పిడుగుల వర్షం

- మొత్తంగా 65 మంది మృత్యువాత
- బీహార్‌లో వడగళ్ల బీభత్సానికి ఇళ్లు ధ్వంసం



**పాట్నా/హజారీబాగ్ :** బీహార్, జార్ఖండ్‌లో పిడుగుల, వడగళ్ల వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. రెండు రాష్ట్రల్లో పిడుగులు పడి మొత్తంగా 65 మంది ప్రాణాలు కోల్పోయారు. తాజాగా బీహార్‌లో మరో 36 మంది మృతి చెందినట్లు నివేదికలు రాగా ఈ రాష్ట్రంలో మొత్తం మృతుల సంఖ్య 61కి చేరినట్లు శుక్రవారం అధికారులు చెప్పారు. కాగా, గురువారం రాత్రి పిడుగులు, వడగళ్ల వర్షం పడింది. దీంతో 36 మంది వడగళ్లు, వర్షం సంబంధిత ఘటనలో మృతి చెందగా, 22 మంది పిడిగుపాటుకు గురై ప్రాణాలు కోల్పోయారు. గురువారం సాయంత్రం నాటికి 25 మంది మృతి చెందినట్లు నివేదికలు రాగా, వివిధ జిల్లాల నుంచి వచ్చిన పూర్తి సమాచారం మేరకు శుక్రవారం నాటికి ఆ సంఖ్య 61కి చేరినట్లు అధికారులు పేర్కొన్నారు. ఒక్క నలంద జిల్లాలోనే అత్యధికంగా 23 మంది మృతి చెందారు. ఈ మేరకు రాష్ట్ర విపత్తు నిర్వహణ విభాగం ఒక ప్రకటనను జారీ చేసింది. నలంద తరువాత భోజ్‌పూర్ ఆరుగురు, శివాన్, తరువాయి 12లో

## టెట్ పరీక్షలు జూన్ 15 నుంచి

- 30వ తేదీ వరకు నిర్వహణ
- ఈనెల 15 నుంచి దరఖాస్తుల స్వీకరణ

ప్రజాపక్షం/హైదరాబాద్

తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టిజి టెట్ 2025) షెడ్యూల్‌ను పాఠశాల విద్యాశాఖ శుక్రవారం విడుదల చేసింది. జూన్ 15 నుంచి 30 వరకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారీత పరీక్షలు నిర్వహించనున్నారు. టెట్ షెడ్యూల్‌కు సంబంధించిన తరువాయి 2లో

# విద్యాహక్కు చట్టం అమలు ఎప్పుడు?

చెప్పాలని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రైవేట్ విద్యా సంస్థల్లో పేద విద్యార్థులకు ఉచితంగా 25 శాతం సీట్లను కేటాయించాలనే విద్యా హక్కు చట్టాన్ని ఎప్పటి నుంచి అమలు చేస్తారో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. చట్టం అమలుకు తీసుకున్న చర్యల వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని గత ఏడాది అక్టోబర్ 19న ప్రభుత్వం జారీ చేసిన మెమో మేరకు ఉచిత సీట్లు ఇచ్చేందుకు తీసుకునే చర్యలపై నివేదిక ఇవ్వాలంది. విచారణను ఈ నెల 21కి వాయిదా వేసింది. ఈలోగా అఫిడవిట్ వేయాలని పేర్కొంది. దేశంలో 2009లో తీసుకొచ్చిన విద్యా హక్కు చట్టంలోని సెక్షన్ 12(1)సీ ప్రకారం ప్రీ ప్రైమరీలో పాటు ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలని, ఈ చట్టాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయడం లేదంటూ తాండవ యోగేష్ అనే లాయర్ 2020లో తరువాయి 12లో

గ్రూప్–1 ఎస్టీ రిజర్వేషన్ల పెంపుపై

# ప్రభుత్వానికి నోటీసులు

పోస్టుల భర్తీ జరిపితే తీర్పుకు లోబడి ఉంటాయన్న హైకోర్టు


కౌంటరు దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశం

ప్రజాపక్షం/హైదరాబాద్


రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చేపట్టిన గ్రూప్–1 నియామకాల్లో ఎస్టీ రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంపు చేయడాన్ని సవాల్ చేసిన కేసులో రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తమ ముందున్న వ్యాజ్యాలపై తుది ఉత్తర్వులు వెలువడేలోగా ప్రభుత్వం గ్రూప్–1 పోస్టుల భర్తీలో ఎస్టీ రిజర్వేషన్లను పెంపుదల జరిపితే అవి తామిచ్చే తుది తీర్పుకు లోబడి ఉంటాయని షరతు విధించింది. ప్రభుత్వం తమ వాదనలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వం 2022లో జారీ చేసిన జీవో 33 ద్వారా పెంచిన ఎస్టీ రిజర్వేషన్లను విద్యా, ఉపాధి రంగాలకు వర్తింపజేయాలని రాష్ట్ర ప్రభుత్వం తరువాయి 12లో

# అమెరికాపై చైనా ఎదురుదాడి

సుంకాలను 125 శాతానికి పెంపు



**బీజింగ్:** చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను 145 శాతం పెంచడం ప్రకంపనలు సృష్టిస్తున్నది. చైనా ఉత్పత్తులను లక్ష్యంగా చేసుకొని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం విమర్శలకు గురవుతున్నది. కాగా, చైనా కూడా ఈ నిర్ణయంపై దీటుగా స్పందించింది. అమెరికా వస్తువులపై టారిఫ్‌ను 41 శాతం పెంచింది. దీనితో ఈ టారిఫ్ 125 శాతానికి చేరింది. అమెరికా నుంచి దిగుమతి అవుతున్న వస్తువులపై ఇప్పటి వరకూ 84 శాతం సుంకం ఉండేది. అమెరికా ఏకపక్ష నిర్ణయాలతో సుంకాలను భారీగా పెంచడాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ)లో చైనా సవాలు చేసింది. ఇప్పటి వరకూ టారిఫ్ పెంచిన దేశాలేవీ ప్రతిస్పందనగా అమెరికాపై అలాంటి నిర్ణయమే తీసుకోలేదు. సరైన సమాధానం ఇచ్చిన తొలి దేశం తరువాయి 12లో



# ప్రపంచం
WORLD NEWS

## పుతిన్ – విట్‌కాఫ్ భేటీ



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రత్యేక దూత స్టీవ్ విట్‌కాఫ్ ఉక్రేయిన్ అంశంపై రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లో చర్చలు జరిపారు. ఈ విషయాన్ని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ధృవీకరించారు. చాలా కష్టతరమైన పని కొనసాగుతున్నదని, సహజంగానే ట్రంప్ ప్రత్యేక ప్రతినిధిగా విట్‌కాఫ్ తమ అధ్యక్షుడు పుతిన్ కోసం ఏదైనా సమాచారం తీసుకొని వస్తారని పెస్కోవ్ అన్నట్లు టాస్ వార్తా సంస్థ తెలిపింది. పుతిన్ ఆయన మాటలు వింటారని, వారి చర్చల్లో అనేక అంశాలు ఉంటాయని, అందులో ఉక్రెనియా పరిష్కారం కూడా ఉంటుందన్నారు. కాగా , రష్యా ఆర్థిక చర్చల ప్రతినిధి కిరిల్ డిమిత్రియెవ్, విట్‌కాఫ్‌లు సెయింట్ పీటర్స్‌బర్గ్‌తో కలిసి ఒక హోటల్‌కు వెళ్తున్న దృశ్యాలు రష్యా మీడియాలో వచ్చాయి. గత కొద్ది కాలంగా ఉక్రెయిన్‌తో కాల్పుల విరమణ వ్యవహారంపై ప్రతిష్టంభన నెలకొనడంతో తాజా పరిణామాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

# వచ్చే వారం జిన్‌పింగ్ విదేశీ పర్యటన

### అమెరికా మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధమే నేపథ్యం!



**బీజింగ్:** చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ వచ్చే వారం విదేశీ పర్యటన చేయనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలను విపరీతంగా పెంచడం ద్వారా వాణిజ్య యుద్ధం మొదలు పెట్టిన నేపథ్యంలో, జిన్‌పింగ్ పర్యటన ప్రాధాన్యతను సంతరించుకుంది. ఈనెల 14 నుంచి 18 వరకు ఆయన వియత్నాం, మలేసియా, కంబోడియా దేశాల్లో పర్యటిస్తారని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రకటించింది. చైనా ఎగుమతులపై అమెరికా 145 శాతం సుంకాలను విధించడం ద్వారా బీజింగ్‌తో వాణిజ్య యుద్ధాన్ని తీవ్రతరం చేసిన విషయం తెలిసిందే. ఈ పరిణామాలు మొదలైన తర్వాత తన మొదటి విదేశీ పర్యటనలో మూడు ఆగ్నేయాసియా దేశాలను చైనా అధ్యక్షుడు సందర్శించనున్నారు. ఆగ్నేయాసియా దేశాల సంఘం (ఏషియాన్) కూటమిలో ఈ మూడు దేశాలకు సభ్యత్వం ఉంది. ఈ సమూహంతో చైనా గత సంవత్సరం 962.28 బిలియన్ డాలర్ల విలువైన లావాదేవీలు జరిపింది. చైనా మొత్తం ఎగుమతుల విలువ 575 బిలియన్ డాలర్లు. చైనా, దాని ఆసియా పొరుగు దేశాల మధ్య పోటీతత్వ వాణిజ్య స్వభావం ఉందని, ఇవన్నీ ఎగుమతి ఆధారిత ఆర్థిక వ్యవస్థలు కావడంతో కీలకంగా వ్యవహరించాలని నిపుణులు సూచిస్తున్నారు. అమెరికా అత్యధిక మార్కెట్‌ను కలిగి ఉన్నందున, భవిష్యత్తులో తగ్గబోయే ఎగుమతులను దృష్టిలో ఉంచుకొని, ఇప్పటి నుంచే తగిన నిర్ణయాలు తీసుకోవాలని స్పష్టం చేస్తున్నారు. ఇలావుంటే, చైనాపైనే అమెరికా ప్రధానంగా గురిపెట్టినట్టు స్పష్టమవుతున్నది. ప్రస్తుతం పెంచిన సుంకాలను ఇతర దేశాలకు వర్తింప చేయడంలో ఆచితూచి వ్యవహరిస్తున్న ట్రంప్, చైనా విషయంలో మాత్రం దూకుడుగా ముందుకెళుతున్నారు. చైనాపై విధించిన సుంకాలు అమల్లోకి రావడమే ఇందుకు నిదర్శనం.

**ట్రంప్ సుంకాలపై ప్రతీకారం తీర్చుకున్న ఏకైక దేశం చైనా:**

వియత్నాం, మలేషియా, కంబోడియా దేశాలు అమెరికా సుంకాల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే ద్వైపాక్షిక వాణిజ్య సుంకాలను రూపొందించడానికి సమయం కోరాయి. ట్రంప్ సుంకాలు చైనాపై ఎక్కువగా ఉండటంతో, ఈ వారం ప్రారంభంలో జిన్‌పింగ్ పొరుగు దేశాలతో ఉన్న విభేదాలను పరిష్కరించుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతేగాక, సప్లయి చైన్‌ను పెంచడం ద్వారా పొరుగు దేశాలతో వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడానికి బాటలు వేస్తున్నారు. ట్రంప్ ప్రపంచవ్యాప్తంగా సుంకాలను భారీగా పెంచిన తర్వాత జిన్‌పింగ్ తన మొదటి బహిరంగ ప్రసంగంలో, పొరుగు దేశాల భాగస్వామ్యంతో కూడిన సమాజాన్ని నిర్మించడానికి కృషి చేస్తామని అన్నారు. ఈ దిశగా కొత్త నిర్ణయాలు, సరికొత్త వ్యూహాలు అవసరమని వ్యాఖ్యానించారు. అమెరికా వైఖరిని నిరసించాలని పొరుగు దేశాలతోపాటు, ప్రపంచ దేశాలకు పిలుపునిచ్చారు. పొరుగు దేశాలకు సంబంధించిన వ్యవహారాలపై జరిగిన ఉన్నత స్థాయి కేంద్ర సమావేశంలో జిన్‌పింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. మంగళ, బుధవారాల్లో జరిగిన రెండు రోజుల సమావేశంలో పాలక కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అమెరికాతో సంబంధాలు మరింతగా దెబ్బతిన్నందున చైనా తన పొరుగు దేశాల విధానాలను క్రమంగా పునఃరూపకల్పన చేస్తోంది. ఆ క్రమంలోనే, ఇటీవల భారతదేశంతో సరిహద్దు ఉద్రిక్తతలను తగ్గించుకుంది. జపాన్, దక్షిణ కొరియా వంటి ఇతర పొరుగు దేశాలతో తన సంబంధాలను మెరుగుపరచుకోవడానికి ప్రయత్నించింది. తూర్పు లడఖ్ సైనిక ప్రతిష్టంభన కారణంగా నాలుగు సంవత్సరాలుగా స్తంభించిపోయిన భారత్–చైనా సంబంధాలు, గత అక్టోబర్‌లో రష్యాలోని కజాన్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని జిన్‌పింగ్ కలిసిన తర్వాత మెరుగుపడే సంకేతాలను కనిపించాయి. ఉద్రిక్తతలు తగ్గించుకోవడానికి ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. వివిధ స్థాయిల్లో చర్చలు జరుగుతున్నాయి. దక్షిణ కొరియా, జపాన్ దేశాలతో చైనా ఇటీవల వాణిజ్య చర్చలు నిర్వహించింది. ఐదు సంవత్సరాలలో ఈ మూడు దేశాల మధ్య ఆర్థిక చర్చలు జరగడం ఇదే మొదటిసారి.

### బీజింగ్‌తో స్పెయిన్ చర్చలు

స్పెయిన్ ప్రధాన మంత్రి పెడ్రో సాంచెజ్ శుక్రవారం చైనా రాజధాని బీజింగ్ చేరుకున్నారు. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌ను కలుసుకున్నారు. అనంతరం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై జరిగిన సమావేశంలోపాల్గొన్నారు. సాంచెజ్ రాక సందర్భంగా జిన్‌పింగ్ మాట్లాడుతూ, అమెరికా వ్యవహారాన్ని దుయ్యబట్టారు. ఈ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఏకంకావాలని యూరోపియన్ యూనియన్ (ఇయు)కు పిలుపునిచ్చారు. స్వేచ్ఛా వాణిజ్యానికి ఇయుతో కలిసి చైనా అడుగులు వేస్తున్నదని, అయితే, అమెరికా ఒక్కసారిగా టారిఫ్‌లు పెంచడం వల్ల ప్రపంచ వాణిజ్యంపై ప్రతికూల ప్రభావం పడుతున్నదని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలను ఆర్థికంగా దెబ్బతీయడమే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉద్దేశంగా కనిపిస్తున్నదని, అయితే, ఈ ప్రయత్నాలను సాగనివ్వబోమని అన్నారు. అమెరికా తీరును అన్ని దేశాలూ ఖండించాలని ఆయన కోరారు.

# గాజాలో నీటి కటకట

### ఖాళీ చేసి వెళ్లిన వారిపై కూడా వైమానిక దాడులు

గాజాపై ఇజ్రాయెల్ చర్యలు ప్రభావం భవిష్యత్తులో పాలస్తీనా బృందాల సహనశక్తిపై ప్రభావం చూపుతుందని ఐక్యరాజ్యసమితి హెచ్చరించింది. ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల హై కమిషనర్ రవీనా శందాసాని శుక్రవారం నాడు మాట్లాడుతూ 'గాజాలో మరణాలు, విధ్వంసం, స్థానచలనం, కనీస అవసరాల నిరాకరణతో పాటు, వారి స్వస్థలాల నుంచి వెళ్ళిపోవాలని పదే పదే సూచించడాన్ని ప్రస్తావించారు. గాజా పౌరులపై ఇజ్రాయెల్ జరుపుతున్న వైమానిక దాడుల్లో అత్యధిక శాతం బాధితులు పిల్లలు, మహిళలేనని అన్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 9 వరకు ఇజాయెల్ నివాస భవనాలు, టెంట్లపై 224 దాడులు నిర్వహించిందని పాత్రికేయులకు ఆమె తెలిపారు. సుమారు 36 దాడులకు సంబంధించి ఐక్యరాజ్యసమితి మానవహక్కుల కార్యాలయంల సమాచారాన్ని సేకరించగా, బాధితులు మహిళలు, పిల్లలు మాత్రమే ఉన్నారని చెప్పారు. డెయిర్ –ఎల్–బలాహ్‌లో భవనంపై ఏప్రిల్ 6న జరిగిన దాడిలో ఒక పాప, నలుగురు మహిళలు, నాలుగేళ్ళ అబ్బాయి చనిపోయారని వివరించారు. పాలస్తీనావాసులను ఖాళీ చేసి వెళ్ళిపోవాలని సూచించిన ప్రాంతాలకు వెళ్ళిన వారిపై కూడా అక్కడ ఇజ్రాయెల్ దాడులు నిర్వహిస్తోందని ఆమె అన్నారు. గాజాలో జరుగుతున్న దాడుల కారణం అక్కడ ఏ ప్రదేశం సురక్షితం కాదన్నారు. ఉదాహరణకు ఖాన్ యూనిస్‌లో పౌరులను మావాసి ప్రాంతానికి వెళ్లమన్నారని, అక్కడ కూడా టెంట్లపై మార్చి 18 నుంచి చేసిన దాడులు చేశారని తెలిపారు. గత వారం రోజులుగా గాజా వాసులకు పరిశుద్ధ నీరు కూడా లభించడం లేదని, ఇజ్రాయెల్ దాడులు పెంచినప్పటి నుంచి నీటి సరఫరాను నిలిపివేశారని, గాజా నగరంలో దాహంతో ప్రజలు అల్లాడుతున్నారని, రానున్న రోజుల్లో మరింత క్లిష్ట పరిస్థితులు ఏర్పడతాయని మునిసిపాలిటీ అధికార ప్రతినిధి ఒకరు వెల్లడించారు. యుద్ధం మొదలైనప్పటి నుంచి ఇప్పటి వరకు 61,700 మంది హతమైనట్లు పాలస్తీనా అధికారిక వర్గాలు వెల్లడించాయి.

### మార్కెట్ పతనంతో రిపబ్లికన్ నేతకు భారీ లబ్ధి



టారిఫ్ సంక్షోభం నడుమ ప్రధాన స్టాక్‌ల కొనుగోలు పరంపరలో రిపబ్లికన్ పార్టీ నాయకురాలు మేర్జోరీ గ్రీన్ ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. డెల్, అమెజాన్, లులులెమన్ వంటి పెద్ద సంస్థలకు చెందిన షేర్‌లు 40 శాతానికి పడిపోయినప్పుడు ఆమె వాటిని భారీగా కొనుగోలు చేసినట్లు సిబిఎస్ న్యూస్ బైటపెట్టింది.టారిఫ్‌ల పె ంపు నిర్ణయానికి ట్రంప్ విరామం ప్రకటించిన వెంటనే మార్కెట్ కోలుకొన్న వెంటనే మార్జరీ గ్రీన్ భారీగా లబ్ధి పొందినట్లు ఆరోపణలు తలెత్తాయి. తన పెట్టుబడులన్నీ పారదర్శకంగా ఉన్నాయని ఆమె సమర్థించుకున్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీదే (మొదటి పేజీ తరువాయి)

కెటిఆర్ నానా యాగి చేస్తున్నారన్నారు. హెచ్‌సియు భూములు ప్రైవేట్‌పరం కాకుండా కాపాడిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనన్నారు. ఆ భూములు ప్రస్తుతం ప్రభుత్వానికే చెందుతాయన్నారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ప్రభుత్వ ఆస్తుల విధ్వంసంపై చర్చకు సిద్ధమా? అని సవాల్ విసిరారు. గాంధీభవన్‌లో శుక్రవారం జరిగిన మీడియా సమావేశంలో మహేష్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బిఆర్‌ఎస్ హయంలో తెలంగాణ వ్యాప్తంగా ఎన్ని ఎకరాలు డీఫారెస్ట్ చేశారని ప్రశ్నించారు. అత్యంత తక్కువ సమయంలో అత్యంత ఎక్కువ ప్రజా సొమ్మును కొల్లగొట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది బిఆర్‌ఎస్ అని విమర్శించారు. హెచ్‌సియు భూములపై పూటకో డ్రామా ఆడుతూ కెటిఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ డ్రామారావు పేరును కెటిఆర్ సార్థకం చేసుకుంటున్నారని మహేష్‌కుమార్ అన్నారు.

**టిజిఐఐసి– కంపెనీతో రూ.10 వేల కోట్ల ఒప్పందం**

టిజిఐఐసితో కంపెనీ చేసుకున్న భూముల ఒప్పందం ద్వారా ప్రభుత్వానికి వచ్చిన రూ.10 వేల కోట్లను రైతుల శ్రేయస్సు కోసం ఉపయోగించామని మహేష్‌కుమార్‌గౌడ్ స్పష్టం చేశారు. అధికారికంగా ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అనే కంపెనీకి రూ.170 కోట్లు బదిలీ జరిగిందన్నారు. హెచ్‌సియు భూములను అప్పటి ఎన్‌డిఎ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి, సిఎం చంద్రబాబు నాయుడు కలిసి ఐఎంజి భారత్ కంపెనీకి అప్పగిస్తే కోర్టులో కొట్లాడి వైఎస్‌ఆర్ రద్దు చేయించారని గుర్తు చేశారు. హెచ్‌సియు భూములపై కుట్రపూరితంగానే ఎఐ టెక్నాలజీతో నెమళ్ళు, జింకలు రోదిస్తున్నాయంటూ అవాస్తవాలు ప్రచారం చేశారని మహేష్‌కుమార్ ఆగ్రహ వ్యక్తం చేశారు. అసత్యాలు అవాస్తవాలు ప్రచారం చేసిన వాళ్లను వదిలిపెట్టే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధికి అడుగడుగునా ప్రతిపక్షాలు అడ్డుపడుతున్నాయన్నారు. కెటిఆర్ అరెస్టును అడ్డుకుంటుంది ఎవరో అందరికీ తెలుసునన్నారు. కెటిఆర్ జైలుకు పోవడం ఖాయమన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్‌లో అరెస్టు అవుతానని కెటిఆర్‌కు తెలుసునన్నారు. హెచ్‌సియుకు చెందిన 134 ఎకరాలను కెసిఆర్ టిఎన్‌జిఒలకు ఇచ్చినప్పుడు కెటిఆర్‌కు యూనివర్సిటీల భూమి అని తెలియదా?, బిఆర్‌ఎస్ పాలనలో రియల్ ఎస్టేట్ కంపెనీల యాడ్స్ కంటే సర్కారీ భూముల అమ్మకాల ప్రకటనలే పేపర్లలో పెద్ద ఎత్తున కనిపించిన సంగతి మర్చిపోయారా, 48 గంటల్లో బిజెపి ఎంపి పేరు బయట పెడుతానని చెప్పిన కెటిఆర్ ఎందుకు వెనకడుగు వేశారని అని కెటిఆర్‌ను మహేష్‌కుమార్ ప్రశ్నించారు.

## నష్టపరిహారం (మొదటి పేజీ తరువాయి)

తుమ్మల నాగేశ్వర్‌రావు, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా మంత్రుల బృందం పంట నష్టపోయిన రైతులను వివరాలను అడిగి తెలుసుకొని వారిని ఓదార్చారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీనిచ్చారు. ఆనంతరం వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ ఆకాల వర్షాలతో నష్టపోయిన పంట నష్టపోవటం దురదృష్టకరమన్నారు. గత మూడు రోజులుగా కురిసిన ఆకాల వర్షం,రాళ్ల వాన మూలంగా రైతన్నకు తీవ్రనష్టం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిఎం రేవంత్‌రెడ్డి, కెబినేట్ నిర్ణయం తీసుకుందన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ పంట నష్ట వివరాలను పరిశీలించి వివరాలను అందచేయాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లాలోనే ఎక్కువ పంట నష్టం జరిగిందని, తర్వాత సిరిసిల్లాలో జరిగిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 24వేల ఎకరాల్లో నష్టం జరిగిందన్నారు. బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వ పరంగా ఆదుకుంటామన్నారు. జిల్లా కలెక్టర్ మనుచౌదరి మాట్లాడుతూ జిల్లాలో 9300 ఎకరాల్లో పంటనష్టం జరిగిందని, ప్రాథమికంగా అంచనా వేయటం జరిగిందన్నారు.వాటిలో 6400 ఎకరాల్లో వరి,1200 ఎకరాల్లో మామిడి, 1600 ఎకరాల్లో కూరగాయల పంట నష్టం జరిగిందనివ వ్యవసాయ ఉద్యానవన అధికారులు పంట నష్టం అంచనా వేస్తున్నారని, నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి నివేదిక అందచేస్తామన్నారు. ఈకార్యక్రమంలో కిసాన్ సెల్ రాష్ట్ర కన్వీనర్ నాయిని నర్సింహరెడ్డి, నెమలి సుభాష్, మీసం మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పక్కన డ్రైపోర్ట్ (మొదటి పేజీ తరువాయి)

ఎదురవుతున్న ఇబ్బందులపై సిఎం ఆరాతీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్‌ఎఐ అంగీకరించడంలేదని అధికారులు సిఎంకు వివరించారు. పంట కాలం దాదాపు పూర్తవుతున్నందున ఆ వెంటనే రైతులతో మాట్లాడి భూసేకరణ పూర్తి చేయాలని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భూ సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వివిధ జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు, ఆర్‌ఆర్‌ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సిఎం అన్నారు. సమీక్షలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ముఖ్య ఇంజినీర్లు తిరుమల, జయభారతి తదితరులు పాల్గొన్నారు.

# అన్నాడిఎంకెతో బిజెపి పొత్తు..

### అమిత్‌షా ప్రకటన



**చెన్నై:** వచ్చే ఏడాది జరుగునున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తులపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శుక్రవారంనాడు కీలక ప్రకటన చేశారు. తమిళనాడులో అన్నాడిఎంకె – బిజెపి కలిసి పోటీ చేయాలని ఇరుపార్టీల నేతలు నిర్ణయించినట్టు ఆన ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జాతీయ స్థాయిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో, రాష్ట్ర స్థాయిలో అన్నాడిఎంకె నేత ఎడప్పాడి కె.పళనిస్వామి నాయకత్వంలో పోటీ చేయనున్నట్టు చెప్పారు. అన్నాడిఎంకెతో ఎలాంటా షరతులు, డిమాండ్లు లేకుండానే పొత్తులు కుదుర్చుకున్నట్టు అమిత్‌షా చెప్పారు. అన్నాడిఎంకె అంతర్గత వ్యవహారాల్లో తాము జో క్యం చేసుకోమని, పొత్తుల వల్ల అటు ఎన్డీయేకు, అన్నాడిఎంకె కూడా లబ్ధి చేకూరనుందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విజన, నీట్ అంశాలపై అడిగినప్పుడు, అన్నాడిఎంకెతో ఈ అంశాలపై చర్చిస్తామని, అవసరమైతే కనీస ఉమ్మడి ప్రోగ్రాం ఉంటుందని చె ప్పారు. డిఎంకె అవినీతి, శాంతిభద్రతల పరిస్థితి, దళిత మహిళలపై అకృత్యాలు వం టి అంశాలపై వచ్చే ఎన్నికల్లో ప్రజలు తీర్పునివ్వనున్నారని అమిత్‌షా అన్నారు. డిఎంకె హయాంలో రూ.39,000 కోట్ల లిక్కర్ స్కామ్, ఇసుక మైనింగ్ స్కామ్, ఎల్కాట్ స్కామ్, ట్రాన్ పోర్ట్ స్కామ్, మనీ లాండరింగ్ స్కామ్‌లు చోటుచేసుకున్నాయని, తమిళనాడు ప్రజలకు డిఎంకె, ఉదయనిధి స్టాలిన్, స్టాలిన్ సమాధానమివ్వాలన్నారు. తమిళనాడు అసెం బ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ఘన విజయం తథ్యమని అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. చెన్నైలో జరిగి ఈ మీడియా సమావేశంలో బిజెపి నేత కె.అన్నామలై, అన్నాడిఎంకె నేత ఎడప్పాడి పళనిస్వామి పాల్గొన్నారు.

## నో పర్మిషన్

(మొదటి పేజీ తరువాయి)

భావిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు భారీగా ఏర్పాట్లు చేసుకుంటున్నారు.ఇప్పటికే ముఖ్య నాయకులు బహిరంగ సభ నిర్వహించే సభాస్థలాన్ని పరిశీలించారు. ఈనెల 27న సభ ఉండడంతో ముఖ్యనాయకులంతా జన సేకరణలో ఉండగా.. ఉమ్మడి వరంగల్, కరీంనగర్ గులాబీ నేతలు సభ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. అయితే హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే సభకు పోలీసుల నుంచి అనుమతి రాకపోవడంతో బీఆర్‌ఎస్ హైకోర్టును ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో సభ అనుమతిపై శుక్రవారం విచారణ చేపట్టింది. దీంతో సభకు అనుమతిపై పరిశీలిస్తున్నామని కోర్టుకు ప్రభుత్వ నాయవాది తెలిపారు. వారం రోజుల్లో వరంగల్ సభ అనుమతిపై నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సభ కోసం బీఆర్‌ఎస్ పెట్టుకున్న పర్మిషన్‌ను అనుమతించకపోవడం, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్లే హైకోర్టులో పిటిషన్ వేసినట్లు బీఆర్‌ఎస్ తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. 17వ తేదీ లోపు సభ అనుమతిపై నిర్ణయం తీసుకోవాలని ఆదేశిస్తూ.. తదుపరి విచారణను హైకోర్టు ఈనెల 21 కి వాయిదా వేసింది. అలాగే వరంగల్ పోలీసులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది

## ఆర్థిక మోసం

(మొదటి పేజీ తరువాయి)

సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్,సెబి,సెంట్రల్ విజిలెన్స్ కమిషన్,సిబిఐ లాంటి సంస్థలకు ఆధారాలతో సహా ఫిర్యాదు చేయబోతున్నామన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణభవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మోసం, విధ్వంసం, దృష్టి మళ్లీంచడం లాంటి త్రిడి మంత్రాను అమలుచేస్తోందని మండిపడ్డారు. టిజిఐఐసికి ఆ భూములపై యాజమాన్య హక్కు లేదని, అయినప్పటికీ తనది కాని భూమిని బ్రోకర్ కంపెనీ ద్వారా బ్యాంక్‌లో తాకట్టు పెట్టారని, ఈ మోసానికి టిజిఐఐసితో పాటు పరిశ్రమల శాఖ కార్యదర్శిని జైలులో పెట్టవచ్చన్నారు. ఎటువంటి వెరిఫికేషన్ చేయకుండానే, భూయాజమాన్య హక్కులను తెలుసుకోకుండానే ఐసిఐసిఐ బ్యాంకు రూ10వేల కోట్ల రుణాన్ని ఇచ్చిందని ఆరోపించారు. స్టాంప్స్, రిజిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రకారం కంచ గచ్చిబౌలి ప్రాంతంలో గజం విలువ రూ 26,900లు మాత్రమే నని, ఈ లెక్కల ప్రకారం 400 ఎకరాలకు రూ. 5,239. 84 లక్షలు అవుతుందని, కానీ రెవిన్యూ శాఖ మాత్రం ఈ భూమి విలువను రూ 30 వేల కోట్లు అని చెప్పుకున్నదని వివరించారు. ప్రభుత్వం, బ్రోకర్ సంస్థ ,ఐసిఐసిఐ బ్యాంకు కుమ్మక్కై ఆ భూమికి లేని విలువను ఉన్నట్టుగా చూపించి, రూ. 10వేల కోట్ల రుణాన్ని తీసుకున్నారని ఆరోపించారు. ఇలాంటి ఆర్థిక మోసంతో ఐసిఐసిఐ బ్యాంకు విశ్వసనీయత దెబ్బతింటుందని, ఆ బ్యాంకు కుప్పకూలే అవకాశం ఉన్నదన్నారు. ఒక ఎకరా రూ 75 కోట్లు అని జూన్‌లో జిఒను జారీ చేశారని, ఐదు నెలల తర్వాత మళ్లీ ఇంకో సంస్థతో నవంబర్ 23న కొత్త వాల్యుయేషన్ తీసుకొచ్చి, ఎకర భూమి రూ. 52 కోట్లు మాత్రమేనని నివేదిక ఇచ్చినట్టు కెటిఆర్ వివరించారు. సెల్ డిడ్ కూడా లేని భూమికి ఐసిఐసిఐ బ్యాంకు ఎలా రుణం ఇచ్చిందని, ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంలో సిఎం రేవంత్ రెడ్డికి అండగా నిలబడిన బిజెపి ఎంపికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా త్వరలోనే ఆయాచిత లబ్ధి జరగబోతుందని కెటిఆర్ ఆరోపించారు. ఈ మొత్తం వ్యవహారం ప్రధాని, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి కి తెలియకుండానే జరిగిందని తాము భావిస్తున్నామని కెటిఆర్ అన్నారు. ఈ కుంభకోణంపై కేంద్ర ప్రభుత్వం విచారణకు ఆదేశించి, తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని, లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వంతో బిజెపి కుమ్మక్కయిందని భావించాల్సి ఉంటుందన్నారు. అక్రమ పద్ధతుల్లో ప్రభుత్వం తీసుకున్న రూ.10వేల కోట్ల బాండ్లను ఆర్‌బిఐ వెంటనే రద్దు చేయాలని కెటిఆర్ కోరారు.

## పనులు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం మూసీ పునరుజ్జీవనంపై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్‌తో పాటు మూసీ రివర్ డెవెలప్‌మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మీర్ అలం ట్యాంక్ పై నిర్మించే బ్రిడ్జికి సంబంధించి కన్సెల్టెన్సీలు తయారు చేసిన నమూనా డిజైన్లను అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ప్రదర్శించారు. రెండున్నర కిలోమీటర్ల పొడవైన ఈ బ్రిడ్జిని అద్భుతంగా నిర్మించాలని, అదే సమయంలో సందర్శకులు, ప్రయాణికుల రక్షణకు అత్యంత ప్రాధాన్యం పండే డిజైన్లను ఎంచుకోవాలని సిఎం అధికారులను అప్రమత్తం చేశారు. ఈ బ్రిడ్జితో పాటు మీర్ ఆలం ట్యాంక్‌పై వివిధ చోట్ల ఐలాండ్‌లా ఉన్న మూడు ప్రాంతాలను పర్యాటకులను ఆకట్టుకునేలా అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. సింగపూర్ లోని 'గార్డెన్స్ బై ది బే'ను తలపించేలా బర్డ్స్ పారడైజ్, వాటర్ ఫాల్స్ లాంటివి ఉండే విధంగా ఈ మూడు ఐలాండ్‌లను అత్యంత సుందరంగా అభివృద్ధి చేయాలని సిఎం సూచించారు. వెడ్డింగ్ డెస్టినేషన్‌కు వీలుగా ఉండే కన్వెన్షన్ సెంటర్లతో పాటు అడ్వంచర్ పార్క్, థీమ్ పార్క్, అంఫీ థియేటర్‌ను ఏర్పాటు చేసేందుకు వీలుగా డిజైన్లు ఉండాలన్నారు. బోటింగ్‌తో పాటు పర్యాటకులు విడిది చేసేలా రిసార్ట్స్, హోటల్స్ అందుబాటులో ఉండాలని సూచించారు. ట్యాంక్‌లో నీటిని శుద్ధి చేయటంతో పాటు ఐలాండ్‌ను అభివృద్ధి చేసేందుకు అవసరమైన అన్ని ప్రతిపాదనలతో డిపిఆర్ సిద్ధం చేయాలని చెప్పారు. పిపిపి మోడల్‌లో ఈ ఐలాండ్ జోన్‌ను అభివృద్ధి చేసే విధంగా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. మీర్ అలం ట్యాంక్‌పై నీటి లభ్యతను, వరద వచ్చినప్పుడు ఉండే నీటి ప్రవాహ తీవ్రతను ముందుగానే అంచనా వేసుకుని, భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందు చూపుతో డిజైన్లు చేసుకోవాలని సిఎం ఆదేశించారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన హైడ్రాలజీతో పాటు పర్యావరణానికి సంబంధించి నిపుణులు, లేదా ఆ రంగంలో పేరొందిన సంస్థలతో సర్వే చేయించాలని, ఆ నివేదికల ఆధారంగా అవసరమైన అన్ని అనుమతులు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. మీర్ అలం బ్రిడ్జితో పాటు ఈ ఐలాండ్ జోన్‌ను పక్కనే ఉన్న జూపార్కుకు అనుసంధానం చేయాలని సూచించారు. ఇక్కడి డెవెలప్‌మెంట్ ప్లాన్‌ను దృష్టిలో పెట్టుకుని జూపార్కును అప్ గ్రేడ్ చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జూ అధికారులతో సంప్రదింపులు జరిపి, నిబంధనల ప్రకారం అప్ గ్రేడ్ చేసేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పర్యాటకులను మరింత ఆకట్టుకునేలా అభివృద్ధి ప్రతిపాదనలు తయారు చేయాలని సిఎం చెప్పారు.

## అక్రమాలకు చెక్

(మొదటి పేజీ తరువాయి)

ఉండే విధంగా విధివిధానాలు రూపొందించాలని మంత్రి కొండా సురేఖ దేవాదాయ శాఖ కమిషనర్, ముఖ్యకార్యదర్శితో పాటు ఇతర అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో ఒకే విధంగా దర్శనం టికెట్లు, పార్కింగ్ టికెట్లు, ప్రసాదాల టికెట్లు ఉండే విధంగా చూడాలని సూచించారు. ఎవరు పడితే వారు నకిలీ టికెట్లు ముద్రించకుండా కొత్త విధానాలు రూపొందించాలని అధికారులను కోరారు. అయా జిల్లాల్లో ఉన్న ప్రముఖ దేవాలయాలకు దర్శనం టికెట్లు, పార్కింగ్ టికెట్, ప్రసాదాలు, హుండి, దేవాలయంలోని చిన్నచిన్న దుకాణాల నుంచి లీజు ఫీజు, కొబ్బరికాయల టెండర్లు ఇలా తదితర మార్గాల ద్వారా నిధులు వస్తుంటాయి. ఇలా వస్తున్న నిధులను చాకచక్యంగా కాజేసేందుకు అక్కడి అధికారులు, ప్రైయివేటు వ్యక్తులతో కుమ్మకై దోచుకుంటున్నారు. వీటికి చెక్‌పెట్టేందుకు కొండాసురేఖ ప్రత్నామాయ మార్గాలను సూచించాలని అధికారులను కోరారు. వివిధ రాష్ట్రాల్లో ఉన్న దేవాలయాల్లో అమలులో ఉన్న దర్శనాలు, ప్రసాదాలు, పార్కింగ్ ఫీజులకు సంబంధించి టికెట్లు విధానంపై అధ్యాయనం చేసి నివేధిక ఇవ్వాలని కూడా సూచించారు. ఇక నుంచి దేవాలయాల్లో అక్రమాలకు తావులేకుండా అన్ని విధానాలను ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలనే ఆలోచన కూడా ఉన్నట్లు తెలిసింది.ఇటీవల కొమురవెల్లి, బల్కంపేట, బాసర లాంటి ఆలయాల్లో ఇలాంటి బాగోతాలు వెలుగుచూశాయి. ముఖ్యంగా నకిలీ టికెట్లు, వాడిన టికెట్లను మళ్లీ వాడడం లాంటి అక్రమాలు జరుగుతు న్నాయని గుర్తించిన దేవాదాయ శాఖ.. ఇకపై అన్ని రకాల టికెట్లను ఆన్లైన్లో విక్రయించాలని అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. సాధారణ, విఐపి దర్శనాలు, అభిషేకాలు, ఆర్జిత సేవలు, లడ్డూ, పులిహోరా లాంటి ప్రసాదాల విక్రయాలు, వేములవాడ లాంటి ఆలయాల్లో కోడె మొక్కులు తదితర సేవలన్నింటికీ టికెట్లను మాన్యువల్ గా ఇస్తుండడంతో అక్రమాలు జరుగుతున్నాయి.

**ఈ నెల 15న సమీక్ష సమావేశం..**

దేవాలయాల్లో జరుగుతున్న అక్రమాలను నివారించేందుకు ఈ నెల 15న ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు మంత్రి కొండా సురేఖ అధికారులకు సర్క్యూలర్ జారీ చేసినట్లు సమాచారం.ఈ సమావేశంలో అక్రమాలకు చెక్ పెట్టేందుకు విధివిధానలను రూపొందిస్తారని తెలిసింది.

**పక్కదారి పడుతున్న విఐపి టికెట్లు...**

ఆలయాలకు ప్రముఖులు వచ్చినప్పుడు వారికి ప్రత్యేకంగా టికెట్లను కేటాయిస్తారు. రద్దీని బట్టి రోజుకు 100 నుంచి 400 మంది విఐపిలకు దర్శనం కల్పిస్తారు. అయితే, ఈ టికెట్లకు ఎలాంటి రుసుము ఉండదు. కానీ, కొన్ని ప్రముఖ ఆలయాల్లో ఇఒలతోపాటు ఉద్యోగులు, సిబ్బంది టికెట్లను భక్తులకు విఐపి టికెట్లను వి క్రయిస్తున్నట్లు తెలిసింది. రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు భక్తులు క్యూలైన్లో నిల్చొని ఉండలేరు. కాబట్టి వారిని టార్గెట్ చేసి టికెట్లు విక్రయిస్తుంటారని సమాచారం.

## జూన్ 15 నుంచి

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి వివరాలు ఈ నెల 15న https://schooledu.telangana.gov.in వెబ్ సైట్‌లో అందుబాటులో ఉండనున్నాయి. అదే రోజు నుంచి దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఈ నెల 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరిస్తారు. జనరల్‌లో 60 శాతంపైన, బిసిలకు 50 శాతంపైన, ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగులకు 40 శాతం దాటిన వారు ఉత్తీర్ణత సాధించినట్టు నిర్ధారించారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు (పేపర్ 1), 6వ తరగతినుంచి 8వ తరగతి వరకు (పేపర్2) పరీక్షలు నిర్వహించనున్నారు. కాగా పేపర్ 1కు రూ.750, పేపర్ 2కు ఒక వెయ్యి రూపాయల పరీక్ష ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాల్సి ఉంటుంది. జులై 22వ తేదీన పరీక్ష ఫలితాలు వెల్లడి కానున్నాయి. గుర్తింపు పొందిన ఎన్‌సిటిఇ, ఆర్‌సిఐ సంస్థలలో టీచర్ ఎడ్యుకేషన్ కోర్సులు నిర్వహించిన, లాంగ్వేజ్ పండిత్ కోర్సు చేసిన వారు కూడా టెట్ పరీక్షకు అర్హులుగా పాఠశాల విద్యా శాఖ వెల్లడించింది. టెట్‌కు 20 శాతం వెయిటేజ్‌ను కల్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత జూన్, డిసెంబర్ మాసంలో రెండు సార్లు టెట్ నిర్వహించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా గత ఏడాది డిసెంబర్‌లో టెట్ నోటిఫికేషన్ జారీ చేసి, జనవరిలో పరీక్షలు నిర్వహించారు.

**టెట్ పరీక్ష షెడ్యూల్**

| | |
|---|---|
| నోటిఫికేషన్ | : ఏప్రిల్ 11 |
| నోటిఫికేషన్ డౌన్‌లోడ్స్ | : ఏప్రిల్ 15 నుంచి |
| ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లింపు | : ఏప్రిల్ 15 నుంచి ఏప్రిల్ 30 వరకు |
| ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ | : ఏప్రిల్ 15 నుంచి ఏప్రిల్ 30 వరకు. |
| హెల్ప్ డెస్క్ సర్వీసెస్ (అన్ని పనిదినాలు) | : ఏప్రిల్ 15 నుంచి జులై 22వ తేదీ వరకు |
| హాల్‌టికెట్ల డౌన్‌లోడ్స్ | : జూన్ 9న |
| పరీక్షలు | : జూన్ 15 నుంచి జూన్ 30వ తేదీ వరకు . |
| పరీక్ష సమయం | : (ఉదయం 9గంటల నుంచి ఉదయం 11:30గంటల వరకు మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 4:30గంటల వరకు ) |
| పరీక్ష ఫలితాల వెల్లడి | : జులై 22వ తేదీ |



# జనరల్
STATE & REGIONAL NEWS

## అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన పూలే

కోదండరామ్

ప్రజాపక్షం/హైదరాబాద్: అసమానతలు లేని సమాజం కోసం పరితపించిన మహోన్నత వ్యక్తి మహాత్మ జ్యోతిబా పూలే అని టిజెఎస్ అధ్యక్షుడు, ఎంఎల్‌సి ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ అన్నారు. బిసి రిజర్వేషన్ల సాధనకు పూలే ఆశయం ఆదర్శమన్నారు. మహాత్మ జ్యోతిబా పూలే 198వ జయంతి వేడుకలు హైదరాబాద్‌లోని టిజెఎస్ కార్యాలయంలో బిసి జన సమితి అధ్యక్షుడు జస్వంత్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం జరిగాయి. కోదండరామ్ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కోదండరామ్ మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజ మార్పు సాధ్యమన్నారు. టిజెఎస్ నాయకులు గోపగాని శంకర్‌రావు, పల్లె వినయ్‌కుమార్,నిజ్జేనరమేష్ ముదిరాజ్,ఎం.నరసయ్య, బట్టల రామచందర్, చంద్రగిరి సత్యనారాయణ,పుష్పలీల పాల్గొన్నారు.

# నెక్లెస్ రోడ్డులో జ్యోతిబాపూలే విగ్రహం

### జ్యోతిభా పూలే విగ్రహం ఏర్పాటు స్థలాన్ని పరిశీలించిన సిఎం



ప్రజాపక్షం/హైదరాబాద్ : మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ ఐమాక్స్ సమీపంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. సిఎంతో పాటు స్థలపరిశీలనకు హాజరైన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎంపి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి, మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్, బిసి సంఘాల నేతలు జాజుల శ్రీనివాస్ గౌడ్ తదితరులు స్థలం సర్వే చేసి పూర్తిస్థాయి ప్రణాళికలతో నివేదికను అందించాలని ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

జ్యోతిబాపూలేకు పలువురు ప్రముఖులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు ఘనంగా నివాళ్లు అర్పించారు. జ్యోతిబాపూలే 198వ జయంతి సందర్భంగా శుక్రవారం హైదరాబాద్ అంబర్‌పేటలోని ఆ మహనీయుడి విగ్రహానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పిసిసి అధ్యక్షులు, ఎంఎల్‌సి మహేష్ కుమార్ గౌడ్, సిఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపిలు వి. హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, జిహెచ్ఎంసి మేయర్ విజయలక్ష్మి , నియోజకవర్గ ఇన్‌చార్జ్ రోహిన్ రెడ్డి, సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి అబ్బాస్, సీనియర్ నాయకుడు డి.జి నరసింహారావు తదితరులు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు.

**సామాజిక న్యాయానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడు జ్యోతిబాపూలే : డిప్యూటీ సిఎం**
సామాజిక న్యాయానికి దిశా నిర్దేశం చేసిన మహనీయుడు జ్యోతి బాపూలే అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కొనియాడారు. హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి డిప్యూటీ సిఎం పూలమాలాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశంలోని అనేకమంది వెనుకబడిన వర్గాలు, ప్రధానంగా మహిళలకు సామాజికన్యాయం జరగాలని జ్యోతిబాపూలే పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ దేశంలో ఆ వర్గాలకు దశా దిశా నిర్దేశం చేశారని డిప్యూటీ సిఎం తెలిపారు. పూలే చూపిన మార్గంలో ప్రయాణిస్తూ వారి ఆశయాలు నెరవేర్చడం కోసం కాంగ్రెస్ పార్టీ, ప్రజా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని తెలిపారు. ఎస్‌సి కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, సిడిఎస్ నిర్వాహకులు మల్లేపల్లి లక్ష్మయ్య, సీనియర్ జర్నలిస్టు రామచంద్ర మూర్తి పూలేకు నివాళ్లు అర్పించారు.

**బిసి కమిషన్ కార్యాలయంలో పూలేకు ఘన నివాళి :** జ్యోతిబాపూలే జీవిత చరిత్ర నేటి తరానికి ఆదర్శప్రాయమని బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ కొనియాడారు. బిసి కమిషన్ కార్యాలయంలో శుక్రవారం బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, అధికారులు మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఘనంగా నివాళులర్పించారు.

**సమానత్వం కోసం పోరాడిన తత్వవేత్త జ్యోతి-బాపూలే- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**
సమానత్వం కోస పోరాడిన భారతీయ సామాజిక తత్వవేత్త జ్యోతిబాపూలే అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కొనియాడారు. పూలే చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పూలే ఆశయాలకనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాన్ వెస్లీ పిలుపునిచ్చారు. హైదరాబాదు సెంట్రల్ సిటీ కార్యదర్శివర్గ సభ్యులు ఎం.మహేందర్, ఎస్ఎఫ్ఐ హైదరాబాదు నగర కార్యదర్శి అశోక్‌రెడ్డితో పాటు, నాయకులు కార్యకర్తలు పూలేకు నివాళులర్పించారు.



# ఫ్యూచర్ సిటీ వరకు మెట్రో

### మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి ఆదేశం

ప్రజాపక్షం / హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీ వరకు మెట్రోను విస్తరించాలని, అందుకు అవసరమైన తుది ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో శుక్రవారం మెట్రో విస్తరణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సిఎంతో పాటు సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, శ్రీనివాసరాజు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సిఎం ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎండి.ఎన్‌విఎస్.రెడ్డి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించిన ప్రతిపాదనల పురోగతిని ముఖ్యమంత్రి ఆరా తీశారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతులు రావాల్సి ఉందని, ఇప్పటికే ఢిల్లీలో అధికారులను కలిసి సంప్రదింపులు జరిపినట్లు అధికారులు సిఎంకు వివరించారు. హైదరాబాద్ మెట్రో రెండో దశ విస్తరణకు సంబంధించి నాగోల్ నుంచి శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వరకు (36.8 కి.మీ.), రాయదుర్గంకోకాపేట నియోపాలిస్ (11.6 కి.మీ.), ఎంజిబిఎస్‌చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్‌పటాన్‌చెరు (13.4 కి.మీ.), ఎల్‌బి నగర్‌హయత్ నగర్ (7.1 కి.మీ.) మొత్తం 76.4 కి.మీ.ల విస్తరణకు రూ.24,269 కోట్ల అంచనాలతో డిపిఆర్‌ను రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించింది. కేంద్రంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం చెరిసగం నిధులు భరించేలా జాయింట్ వెంచర్‌గా ఈ ప్రాజెక్టు చేపట్టేలా ప్రతిపాదనలు తయారు చేసింది. కేంద్రం నుంచి అనుమతులు సాధించేందుకు నిరంతరం ప్రయత్నించాలని, అనుమతులు రాగానే పనులు ప్రారంభించేందుకు సన్నద్ధంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఎయిర్ పోర్టు నుంచి ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్ డెవెలప్‌మెంట్ యూనివర్సిటీ వరకు 40 కిలోమీటర్ల మేరకు మెట్రో విస్తరించేందుకు కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధి చెందుతుందని, భవిష్యత్తు నగర విస్తరణ అవసరాల దృష్ట్యా మెట్రోను మీర్‌ఖాన్‌పేట వరకు పొడిగించాలని, అందుకు అవసరమయ్యే అంచనాలతో డిపిఆర్ తయారు చేసి కేంద్రానికి పంపించాలని సిఎం సూచించారు. హెచ్‌ఎండిఎతో పాటు ఎఫ్ఎస్‌డిఎను (ఫ్యూచర్ సిటీ డెవెలప్‌మెంట్ అథారిటీ) ని ఈ రూట్ మెట్రో విస్తరణలో భాగస్వామ్యులను చేయాలని సిఎం చెప్పారు.

# జగిత్యాలలో ఎసిబి దాడులు

### రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డ సీనియర్ అసిస్టెంట్ రఘు

ప్రజాపక్షం/జగిత్యాల ప్రతినిధి : జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లోని ట్రెజరరీ ఆఫీసులో శుక్రవారం అవినీతి నిరోధక శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ట్రెజరీ ఆఫీసులో పని చేస్తున్న సీనియర్ అసిస్టెంట్ రఘు 7వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి ఆఫీసర్లు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఓ వ్యక్తికి ప్రభుత్వం నుంచి విడుదల చేసిన డబ్బులకు ప్రతిఫలంగా లంచం ఇవ్వాలని సీనియర్ అసిస్టెంట్ రఘు డబ్బులు డిమాండ్ చేయడంతో పాటు నిత్యం వేధింపులకు గురి చేయడంతో ఏసీబీని ఆశ్రయించగా వారి సూచనల మేరకు రఘుకు డబ్బులు ఇస్తుండగా అధికారులు పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు.

# సమాచార హక్కును కుదించే ప్రయత్నం: ఐజెయు

హైదరాబాద్ : సమాచార హక్కును పరిరక్షించే పేరుతో ప్రజల సమాచార హక్కును కుదించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాన్ని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజెయు) తీవ్ర ఆందోళన వ్యకం చేసింది. ఈ మేరకు ఐజెయు అధ్యక్షులు కె. శ్రీనివాస్ రెడ్డి , సెక్రెటరీ జనరల్ బల్విందర్ సింగ్ జమ్ము శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. డిజిటల్ వ్యక్తిగత డేటా పరిరక్షణ (డిపిడిపి) చట్టం కింద సమాచార హక్కు (ఆర్‌టిఐ) చట్టానికి తీసుకువచ్చిన సవరణలు, ఆర్‌టిఐ చట్టాన్ని బలహీనపరుస్తాయని, తద్వారా ప్రజల సాధికారతను తగ్గిస్తాయని వారు పేర్కొన్నారు. ఇప్పటికే రాష్ట్రపతి ఆమోదం పొందిన డిపిడిపి చట్టం, నియమాలు నోటిఫై అయిన తర్వాత అమల్లోకి వస్తుంది. ఈ చట్టంలోని ఒక నిబంధన ఆర్‌టిఐ చట్టంలోని సెక్షన్ 8(1)(జె)ను మార్చనుంది. ఆ నిబంధన ప్రజా ప్రయోజనాల దృష్ట్యా వ్యక్తిగత సమాచారాన్ని బహిర్గతం చేయడానికి అనుమతిస్తుంది. తాజాగా తీసుకువచ్చిన మార్పులతో నిబంధన దానిని కూడా అనుమతించదు. ఈ నిబంధనను ప్రభుత్వం తొలగించాలని కోరారు.

# గొప్ప సంస్కర్త జ్యోతిబాపూలే



### సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : భారత దేశంలో సామాజిక సంస్కరణలు, విద్యా, వైద్యం, స్త్రీ సమానత్వం కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన గొప్ప సంస్కర్త, గొప్ప ఉద్యమకారుడు మహాత్మ గాంధీ జ్యోతిబాపులే అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహాత్మగాంధీ జ్యోతిబాపూలే 19వ జయంతి సందర్భంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పూలే విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చాడ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలోని సతారాలో తోటిమాలి కుటుంబంలో జన్మించారని, చిన్నతనంలోనే తల్లిని కోల్పోయిన ఆయన విద్యాభ్యాసంలోనే అనేక అడ్డంకులు ఎదుర్కోన్నారన్నారు. అదే విధంగా చిన్న వయస్సులోనే కుల వ్యవస్థలోని అసమానతలను గమనించారని, ఎప్పటికప్పుడు సమాజంలో జరుగుతున్న కలాధిపత్యంపైన నిరంతరం ప్రశ్నించేవారని, 1873లో సత్యశోధకు సమాజాన్ని ఏర్పాటు చేసి సత్యం సమానత్వం ఆధారంగా సామాజిక సంస్కరణలు చేపట్టారని, కుల వివక్ష మతచారాలు. ఆస్పృశ్యకతను వ్యతిరేకించేవారన్నారు. కుల వ్యవస్థపై పోరాటం చేస్తునే దళిత హక్కుల కోసం , అంటరానితనం వారి కోసం నిరంతరం ఉద్యమించేవారన్నారు. పూలే అడుగు జాడల్లో నేటి యువత నడుచకోవాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ మాట్లాడుతూ పూలే నవభారత నిర్మాణానికి నాంది పలికిన సామాజిక దార్శనికుడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కిష్టపురం లక్ష్మ ణ్, కనుకుంట్ల శంకర్, నాయకులు బన్సిలాల్, పిట్ల మల్లేశం, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి జెర్రిపోతుల జనార్ధన్, నాయకులు వేల్పుల ప్రసన్నకుమార్, అనిరుద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ బ్యాంక్‌లో సమస్యలను పరిష్కరించాలి

### హైదరాబాద్‌లో ఇండియన్ బ్యాంక్ ఉద్యోగుల ప్రదర్శన




ప్రజాపక్షం/హైదరాబాద్ : ఇండియన్ బ్యాంక్‌లో సమస్యలను పరిష్కకరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు శుక్రవారం హైదరాబాద్ లిబర్టీ ప్లాజాలోని ఇండియన్ బ్యాంక్ ఫీల్డ్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్స్ (ఎఫ్ఐబిఇయు) పిలుపు మేరకు హైదరాబాద్‌లోని వివిధ శాఖలలో పనిచేస్తున్న ఇండియన్ బ్యాంక్ ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొన్నారు. బ్యాంక్‌లో ఉన్న సాధారణ ఖాళీలలో క్లరికల్ స్టాఫ్, సబ్ స్టాఫ్, స్వీపర్లు, డ్రైవర్లను తగినంతగా నియమించాలని, అలహాబాద్ బ్యాంక్‌ను ఇండియన్ బ్యాంక్‌లో విలీనం చేసిన తర్వాత ఉద్యోగులకు ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌ఫర్ పాలసీని, పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలను వెంటనే చేట్టాలని, బ్యాంకులో పనిచేస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు కనీస వేతనాలు, బోనస్ చెల్లించాలని, బ్యాంకులో ఉన్న శాశ్వత ఖాళీలలో తాత్కాలిక ఉద్యోగుల సేవలను క్రమబద్ధీకరించాలని వారు డిమాండ్ చేశారు. ఉద్యోగులను ఉద్దేశించి ఎఫ్ఐబిఇయు సెక్రటరీ జనరల్ ఇ.అరుణాచలం మాట్లాడుతూ 1997–2000 మధ్య కాలంలో బ్యాంక్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఇండియన్ బ్యాంక్‌లో నియామకాలపై నిషేధం విధించారని, సిబ్బంది, అధికారుల సహకారంతో బ్యాంక్ వేగవంతమైన పురోగతిని సాధించిందని, గత రెండు దశాబ్దాలుగా అపారమైన లాభాలను కూడా ఆర్జించిందన్నారు. అయినప్పటికీ సబ్ స్టాఫ్, స్వీపర్ల నియామకం పూర్తిగా జరగలేదని, బ్యాంకు కొంత వరకు క్లరికల్ సిబ్బందిని నియమిస్తున్నప్పటికీ, శాఖలలో వృద్ధి, వ్యాపారం, పని ఒత్తిడితో పోలిస్తే ఇది సరిపోదన్నారు. ఇప్పటికీ అనేక శాఖలు తక్కువ సిబ్బందితో కొనసాగుతున్నాయన్నారు. సేవలు ఆలస్యం కావడం పట్ల కస్టమర్లు కౌంటర్ సిబ్బందిని దుర్భాషలాడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలహాబాద్ బ్యాంక్‌ను ఇండియన్ బ్యాంక్‌లో విలీనం చేసి ఐదేళ్లు గడిచినా ఉద్యోగులకు అవార్డు కోసం ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌ఫర్ పాలసీపై సంతకం చేయడంలో యాజమాన్యం ఆలస్యం చేస్తోందని విమర్శించారు. బ్యాంక్‌లో కారుణ్య నియామకాలను వెంటనే చేపట్టాలని కోరారు. ఎఐబిఇఎ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు మాట్లాడుతూ బ్యాంకింగ్ రంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఇటీవల జరిగిన ఎఐబిఇఎ సమావేశంలో చర్చించామని, ఆ సమస్యలను ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్‌తో మరింత ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించిందని చెప్పారు. ఇండియన్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ (ఎపి,టిఎస్) జనరల్ సెక్రటరీ పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ సమస్యలపై 54 డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ అన్ని శాఖల నుండి ఇండియన్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌కు విజ్ఞాపన పత్రాన్ని సమర్పించామన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 19న అన్ని జోనల్, ఎఫ్‌జిఎం కార్యాలయాల ముందు ధర్నాను, 25వ తేదీన ఒక రోజు సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి యూనియన్ అధ్యక్షుడు ఎం.ఎస్.కుమార్ అధ్యక్షత వహించగా, యూనియన్ జాయింట్ జనరల్ సెక్రటరీ జి.నల్లప్ప రెడ్డి, మహిళా కౌన్సిల్ కన్వీనర్ జి.పద్మ తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము (భూసేకరణ)
నాగర్‌కర్నూల్ జిల్లా
ఫారం-7
(Declaration) రూఢీ ప్రకటన

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

గెజిట్ నెం. 16/2025 తేది: 13.03.2025
ఫైల్ నెం. G2/1479/2024

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని సుద్దకల్ గ్రామ పరిధినందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ.3.31 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరి కెనాల్ -64 (MJR-2) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ.3.31 గుంటలు భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ -64 (MJR-2) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామం:సుద్దకల్ మండలం: కల్వకుర్తి జిల్లా: నాగర్‌కర్నూల్

| క్ర. సం. | సర్వే నెం./ SD నెం. | పట్టా/ ఇనాం etc., | భూ వర్గీకరణ మెట్ట/ అరుతడి/ తరి | భూ సేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ.గుంటలు | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల ఇతర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 89 | పట్టా | మెట్ట | 0.23 | రావుల నవీన్ కుమార్‌రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి (0.03) రావుల రోహిత్ రెడ్డి తండ్రి శేఖర్ రెడ్డి (0.03) రావుల రఘుమారెడ్డి తండ్రి లింగయ్య (0.02) పుట్ట నాగేంద్రమ్మ భర్త నర్సింహులు (0.05) ఎర్రవోలు రాంచంద్రయ్య తండ్రి బాలయ్య (0.10) గుండాల బాలయ్య తండ్రి జంగయ్య రావుల శేఖర్ రెడ్డి తండ్రి వెంకట్రెడ్డి గుండాల బచ్చయ్య తండ్రి జంగయ్య రావుల పద్మ భర్త సుధాకర్ రెడ్డి పుట్ట యాదయ్య తండ్రి రాములు బుర్రి రాంరెడ్డి తండ్రి జంగయ్య రావుల రఘుమారెడ్డి తండ్రి లింగయ్య గుండాల జంగమ్మ భర్త బక్కయ్య రావుల వేణుగోపాల్ రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి | 88 | 93 | 90 | 88 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 90 | పట్టా | మెట్ట | 1.17 | రఘులోలు శ్రీకాంత్ రెడ్డి తండ్రి రఘుమారెడ్డి (0.11) రావుల నవీన్ కుమార్ రెడ్డి తండ్రి సుధాకర్ రెడ్డి (0.08) రావుల వేణుగోపాల్ రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి (0.08) గుండాల మల్లయ్య తండ్రి జంగయ్య (0.07) ఉమాపురం బొందమ్మ భర్త జంగయ్య (0.11) ఎర్రవోలు బాలస్వామి తండ్రి జంగయ్య (0.12) ఉమాపురం లక్ష్మమ్మ భర్త వెంకటయ్య మహమ్మద్ అబేద్ తండ్రి అహ్మద్ గోరెంట్ల పవన్ తండ్రి కృష్ణయ్య రావుల రోహిత్‌రెడ్డి తండ్రి శేఖర్‌రెడ్డి | VB | 93 | 91 | 89 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 93 | పట్టా | మెట్ట | 1.31 | కుమ్మరి అంజనమ్మ భర్త వెంకటయ్య (0.10) చాకలి బాల్ లక్ష్మయ్య తండ్రి మదేలు (0.17) చాకలి లక్ష్మమ్మ భర్త బాలస్వామి (1.04) కుమ్మరి వెంకటయ్య తండ్రి నారాయణ సుర్య వెంకటే రాములు తండ్రి బాలయ్య గుండాల రాములు తండ్రి బాలయ్య బాదాం గణేష్ తండ్రి విష్ణుమూర్తి చాకలి లింగయ్య తండ్రి లక్ష్మయ్య బుద్దారం మణెమ్మ భర్త కృష్ణయ్య | 90 | 103 | 92 | 95 | లేవు | లేవు | [illegible] | 0.17 |
| మొత్తము 3.31 గుం. | | | | | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ.సే.), యూనిట్-I, MGLISP,నాగర్‌కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్‌కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్ నాగర్‌కర్నూల్

DIPR RO NO.22/LA/PP/Advt/Pub/2025-26


# 'బిఎఎస్'కు నిధులను విడుదల చేయండి

### సిఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ


ప్రజాపక్షం/హైదరాబాద్ : ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రారంభించిన 150 బెస్ట్ అవలేబల్ స్కూల్స్‌కు (బిఎఎస్) రాష్ట్ర ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోవడం శోచనీయమని బిఆర్‌ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. బిఎఎస్ పాఠశాలల్లో చదువుతున్న 25 వేల మంది పేద విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు శుక్రవారం లేఖ రాశారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం 2023–24 విద్యా సంవత్సరానికి సంబంధించిన రూ. 130 కోట్ల నిధులను కేటాయించామని, ఇందులో మొదటి విడత రూ.50కోట్ల నిధులు విడుదలయ్యాయని, రెండో విడత నిధులను విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ రావడంతో, నిధులు విడుదల చేయలేకపోయామని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా రూ.80 కోట్లను విడుదల చేయకుండా నిర్లక్ష్యం వహించిందని, 2024–25 విద్య సంవత్సరానికి సంబంధించిన నిధులను కూడా విడుదల చేయలేదని హరీశ్ రావు పేర్కొన్నారు.

# గ్రీస్ కార్మికుల సమ్మెకు సంఘీభావం

### ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : గ్రీస్ దేశ కార్మికుల వీరోచిత పోరాటం విజయవంతమైన సందర్భంగా కార్మికులకు ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాల్‌రాజ్ అభినందనలు తెలిపారు. గ్రీస్ కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, నిరుద్యోగులు, ఎదుర్కొంటున్నట్టుగానే గ్రీస్ దేశంలో కూడా అలాంటి సమస్యలతో బాధపడుతూ గ్రీస్ దేశ కార్మికులు వీరోచితమైన సమ్మె చేయటం ఫలితంగా గ్రీస్ దేశంలో నౌకలు, విమానాలు, రైళ్ల స్తంభించాయని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులు 24 గంటల నిరవధిక సమ్మెకు పిలుపునివ్వటం, సమ్మె విజయవంతం కావటాన్ని ఎఐటియుసి అభినందిస్తుందన్నారు. అధిక ధరలతో కుటుంబ పోషణ భారంగా మారిందని, గౌరవ ప్రదంగా జీవించేందుకు సముచితమైన వేతనాలను పెంచాలని, గ్రీస్ కార్మికులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారన్నారు. 24 గంటల సమ్మె చేశారంటే రోడ్లు, వాయుమార్గం, జల, రవాణాను కార్మికులంతా స్తంభింపచేయటాన్ని ఆయన అభినంధించారు. గ్రీసు కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలిపారు.

# 'స్కాలర్ షిప్ టెస్ట్ రద్దు చేయండి'




### శ్రీనిధి యూనివర్సిటీపై చర్యలు తీసుకోండి : ఎఐవైఎఫ్

ప్రజాపక్షం/హైదరాబాద్ : సుప్రీంకోర్టు, ఎఐసిటిఇ నిబంధనలకు విరుద్ధంగా రూ.20కోట్ల స్కాలర్ షిప్ టెస్ట్ అంటూ 'ఎస్‌యుసిఇటి 2025' పరీక్ష నిర్వహించనున్న శ్రీనిధి యూనివర్సిటీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని, ఆ పరీక్షను వెంటనే నిలిపివేయాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్)రాష్ట్ర సమితి ప్రతినిధి బృందం హైదరాబాద్‌లోని రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేష్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర మాట్లాడుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ మండలం, యంనంపేట్ లోని శ్రీనిధి విశ్వవిద్యాలయం ఈ నెల 13న ఉదయం 10:30 నుండి 12:30 వరకు అదే క్యాంపస్‌లో రూ 20 కోట్ల స్కాలర్ షిప్ టెస్టు అంటూ పలు గ్రూపులకు పరీక్షలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ టెస్ట్ నిర్వహణ సుప్రీం కోర్టు తీర్పు 2005కు విరుద్ధమన్నారు.ఈ పరీక్షను రాసేందుకు ప్రతి విద్యార్థి నుండి వెయ్యి రూపాయలు పరీక్ష రుసుమును వసూలు చేశారన్నారు.టాలెంట్, స్కాలర్ షిప్ టెస్టుల పేరుతో జరిగే మోసాన్ని అందరూ ప్రశ్నించాలని చెప్పారు.ఈ నెల13వ తేదీన జరిగే టెస్టును ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు టి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.


శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం
కాళేశ్వరం, మహాదేవ్‌పూర్ (ఎం), జయశంకర్ (జిల్లా)
ఇ-ప్రొక్యూర్మెంట్ టెండర్ నోటీసు
ఆర్సీ. నం. 84/2025 : 11.04.2025
జయశంకర్ భూపాలపల్లి జిల్లా, కాళేశ్వరం(వి), మహదేవ్‌పూర్ (ఎం), శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర ఆలయం, సరస్వతి పుష్కరాలు 2025 కోసం 5 పనుల అభివృద్ధికి ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా రూ.152.00 లక్షలకు టెండర్లు ఆహ్వానించబడ్డాయి. మరిన్ని వివరాల కోసం క్రింది https://tender.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించండి: బిడ్ డౌన్లోడ్ తేదీ: 12.04.2025. బిడ్ డౌన్లోడ్ ముగింపు తేదీ (సమర్పణ): 16.04.2025.
Sd/- కార్యనిర్వాహక అధికారి 9502825595
DIPR R.O. No: 316-PP/CL/ADVT/1/2025-26 Date:11.04.2025

ప్రజాపక్షం
శనివారం, ఏప్రిల్ 12

# కాంగ్రెస్ దీక్షాకంకణం

అహ్మదాబాద్‌లో రెండ్రోజులపాటు జరిగిన ఏఐసిసి సమావేశం ద్విముఖ కర్తవ్యాలను నిర్ణయించుకుంది. బిజెపి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మహా అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ముమ్మరం చేయటం, 'న్యాయ–పథం' ద్వారా ''ఆకాంక్షాపూరితం, నిజాయితీతో కూడిన భవిష్యత్''ను నిర్మించటం. రెండు, పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠవంతం చేయటం. 2024 డిసెంబర్‌లో బెళగావిలో నిర్వహించిన సిడబ్ల్యుసి సమావేశం వర్తమాన సంవత్సరాన్ని (2025) సంస్థాగత సాధికారీకరణ సంవత్సరంగా ప్రకటించినందున సంస్థాగత నిర్మాణంపై ఈ సంవత్సరంలోనే చర్యలు తీసుకోవలసి ఉంది. కాంగ్రెస్‌కు ఒకప్పుడు వెన్నెముకగా ఉన్న షెడ్యూల్డు కులాలు, తెగలు, బలహీనవర్గాలు, ముస్లిం మైనారిటీలను, ముఖ్యంగా యువతను, మహిళలను సంస్థాగత బాధ్యతల్లోకి తీసుకువచ్చి నూతన నాయకత్వాన్ని తయారుచేయటం ధ్యేయంగా పార్టీ నేత రాహుల్‌గాంధీ ముందుకు సాగుతున్నారు. బీహార్‌లో ఈ ప్రయోగం చేశారు. జిల్లా స్థాయి నాయకత్వాల్లో 75 శాతాన్ని ఈ బడుగు బలహీనవర్గాలనుంచే నియమించారు. ఇటువంటి మార్పు ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు? పార్టీ అడుగంటినాకనా? దాదాపు అన్ని రాజకీయ పార్టీల్లో నాయకత్వం మారినా, కాంగ్రెస్ మాత్రం అత్యధిక రాష్ట్రాల్లో పాతతరం పెద్దల్లోనే, అగ్రకులాలపట్టులోనే ఉంది. పార్టీ పరిస్థితి నానాటికీ దిగజారుతూ ఉన్నా వారు పదవులు వదలరు. వదిలించే ధైర్యం పార్టీ అధిష్ఠానవర్గానికి లేదు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ ఎన్నికల పరాజయాలకు బాధ్యత వహించేందుకు నాయకులెవ్వరూ ముందుకు రాకపోవటంతో ఆగ్రహంతో, నిస్సహాయతతో రాహుల్‌గాంధీ కాంగ్రెస్ అధ్యక్షపదవి చేపట్టిన రెండేళ్లలోనే 2019 జులైలో రాజీనామా చేశారు. అయినా మకుటంలేని మహారాజులా దేశమంతా తిరుగుతూ, బిజెపి/ఆర్‌ఎస్‌ఎస్ భావజాలం, మోడీ ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా ఒంటరి పోరాటం చేస్తున్నది ఆయనే. 'పప్పు' అని అవహేళన చేసిన బిజెపి అల్పబుద్ధులు ఇవాళ దెబ్బ కాచుకునే స్థితిలో ఉన్నారు. లోక్‌సభలో ప్రతిపక్షనాయకునిగా ప్రభుత్వాన్ని నిలదీస్తూ తన రాజకీయ పరిణతిని చాటుకుంటున్నాడు. కాంగ్రెస్‌ను ఉద్ధరించగలిగింది పార్టీ సంస్థాగత నిర్మాణమే– ముఖ్యంగా హిందీ భాషా రాష్ట్రాల్లో బిజెపితో ముఖాముఖీ పోటీలో నెగ్గుకు రాలేకపోవటం కాంగ్రెస్ పెద్ద బలహీనత. ఉత్తరాదిన పార్టీని పటిష్ఠం చేసే ఉద్దేశంతోనే రాహుల్ గాంధీ రాయ్‌బరేలీనుంచి లోక్‌సభకు ఎన్నికై వాయనాడ్ వదులుకున్నారు. సోదరి ప్రియాంకా గాంధీ ప్రస్తుతం వాయనాడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాంగ్రెస్ సంస్థాగత నిర్మాణంలోకి బడుగుబలహీన వర్గాలు, దళిత యువతను తీసుకురావటంపైనే పార్టీ భవిష్యత్ ఆధారపడి ఉంటుంది.

అహ్మదాబాద్‌లో సబర్మతీ తీరాన పలు దశాబ్దాల విరామం తర్వాత ఏఐసిసి నిర్వహించటమే విశేషం. ఎందుకంటే నాలుగు దశాబ్దాల నుండి బిజెపి గుజరాత్‌లో పాలన సాగిస్తూ ఆ రాష్ట్రాన్ని హిందుత్వ ప్రయోగశాలగామార్చింది. పైగా జాతిపిత మహాత్మాగాంధీ హంతకుల వారసులు దేశంలో విద్వేషం, హింసోన్మాదం వ్యాప్తిచేస్తూనే గాంధీ భజనచేస్తూ దేశ ప్రజల్ని మోసగిస్తున్నారు. స్వాతంత్య్రోద్యమంలో ఏ పాత్రలేని ఆర్‌ఎస్‌ఎస్–జనసంఘ్‌లు బిజెపి అవతారంలో ఆ ఉద్యమ వారసత్వం కోసం మోసపూరితంగా తపిస్తూ, జాతీయోద్యమ అగ్రనాయకుల్లో ఒకరైన సర్దార్ వల్లభ్‌భాయి పటేల్‌ను తమ సొంతంగా ప్రచారం చేసుకుంటున్నారు. భారత రాజ్యాంగాన్ని దశాబ్దాలపాటు గుర్తించని, దానికి తూట్లు పెట్టటానికి ఇప్పటికీ ప్రయత్నిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్/బిజెపిలు రాజ్యాంగ నిర్మాత అయిన బి.ఆర్.అంబేద్కర్‌ను దళిత ఓట్లకోసం ఆరాధిస్తున్నారు. అయినా హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో ఈర్ష్య వెళ్లగక్కారు. కాబట్టి జాతీయోద్యమం, దాని నాయకుల వారసత్వం కాంగ్రెస్‌దని స్పష్టం చేయటానికి అహ్మదాబాద్‌లో ఏఐసిసి జరిపారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షునిగా మహాత్మాగాంధీ ఎన్నికైన శతవార్షిక వత్సరం, సర్దార్ పటేల్ 150వ జన్మదినం పురస్కరించుకుని ఈ సభలు జరిపారు. మహాత్మాగాంధీ, పటేల్ వారసత్వాన్ని తిరిగి పొందటానికి ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ ''న్యాయ–పథ్'' తీర్మానాన్ని వివరిస్తూ, సర్దార్ పటేల్ చెప్పిన మాటలను గుర్తు చేసింది: ''ప్రజలు ఐక్యంగా నిలబడినపుడు, అత్యంత పీడక ప్రభుత్వం కూడా వారిని తట్టుకోలేదు''. దాంతోపాటు, 1948, డిసెంబర్ 18న ఎఐసిసి జైపూర్ మహాసభలో, ''భారతదేశాన్ని నిజమైన లౌకికరాజ్యంగా రూపొందించేందుకు కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం నిబద్ధమై ఉన్నాయి''అన్న పటేల్ ఉద్ఘాటనను ప్రస్తావించింది. ఈ ఉట్టంకింపులు ఎవరిని ఉద్దేశించాయో వివరణ అవసరం లేదు.

జాతీయవాదం పేరుతో బిజెపి హిందూ జాతీయవాదాన్ని ప్రచారం చేస్తున్నది, కాంగ్రెస్ జాతీయవాదం తద్భిన్నంగా ప్రజలందర్నీ కలిసికట్టుగా ఉంచటాన్ని, భారత ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయాన్ని, అట్టడుగు వర్గాలకు హక్కుల రక్షణను కోరుకుంటున్నదని తీర్మానం పేర్కొన్నది. కులం, మతం, భాష, ఆహార్యం, ఆహారపు అలవాట్ల ప్రాతిపదికపై ప్రజల్ని విభజించి, దేశ లౌకిక, ఫెడరల్ స్వరూపాన్ని దెబ్బతీసే బిజెపి విధానాలకు వ్యతిరేకంగా రాజకీయరంగంలో, భావజాలరంగంలో నిరంతరం పోరాటం చేయాలని కాంగ్రెస్ తీర్మానం పార్టీ శ్రేణులను ఆదేశించింది.

అయితే తీర్మానాలకు తగిన కార్యాచరణను ప్రజలు ఆశిస్తారు. ఆ శక్తి, ఆసక్తి కాంగ్రెస్ పార్టీకి ఉందా? బిజెపితో ఢీ అంటే ఢీ అని సంఘర్షణను కొనసాగించగలదా? అందుకు తగినట్లు సంస్థాగత నిర్మాణాన్ని స్వల్పకాలంలో తీర్చిదిద్దుకోగలదా? అన్నది మిలియన్ డాలర్ ప్రశ్న.

# మాతృత్వం మహిళలకు గొప్పవరం

ఆడ జన్మకు సార్థకత అమ్మతనం. కళ్లముందు నడిచే దైవం అమ్మ. అమ్మ కావడం స్త్రీకి తక్కిన అపురూప వరం. అత్యంత శక్తివంతమైన మాతృత్వం ఓ పరమ పవిత్ర కార్యం. ప్రాణాపాయం ఉంటుందని తెలిసి కూడా అమ్మతనమనే పేరును తెచ్చుకోవడానికి తాను గర్భిణిగా నవమాసాలు బిడ్డను మోసి, ప్రసవ వేదనను సంతోషంగా భరించి, కేరు కేరను ఏడ్చే నవజాత శిశువు స్వరాన్ని వింటూ నొప్పులను మరిచి మురిసి పోతుంది అమ్మ అయిన అతివ.

**2025 జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం ఇతివృత్తం:**

గర్భిణిగా, ప్రసవంలో, ప్రసవానంతరం కూడా తల్లికి సురక్షిత ఆరోగ్యాన్ని అందించడం మన కనీస బాధ్యత అని గమనించిన వైట్ రిబ్బన్ అలియెన్స్ సంస్థ చొరవతో ప్రతి ఏట 11 ఏప్రిల్ రోజున భారత దేశవ్యాప్తంగా జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం (నేషనల్ సేఫ్ మదర్‌హుడ్ డే) నిర్వహించడం 2003 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రేమ, త్యాగం, అవధులు లేని ధైర్యం అనే విలువలను ఇంధనాలుగా మలిచి మహిళ మాతృత్వాన్ని అనుభవిస్తుంది. మహాత్మగాంధీ సతీమణి కస్తూర్బ గాంధీ జన్మదినం 11 ఏప్రిల్‌ను పురస్కరించుకొని జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం పాటించుట జరుగుతున్నది. 2025 జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం ఇతివృత్తంగా మాతృ సంబంధ ఆరోగ్య సురక్ష సమానత్వం : ఏ తల్లిని వదల వద్దు అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు.

ప్రపంచ దేశాల్లో భారతీయ మహిళలు లేదా తల్లులు ప్రమాదకర వాతావరణాల్లో జీవితాలను గడుపుతున్నారని, ప్రపంచ గర్భిణి మహిళల మరణాల్లో 15 శాతం వరకు భారత్‌లోనే జరుగుతున్నట్లు తేలడం విచారకరం. సాలీనా 44,000 మంది మహిళలు ప్రసవానికి ముందు, ప్రసవ సమయంలో లేదా ప్రసవానంతరం సరైన వైద్య సేవలు అందని కారణంగా మరణిస్తున్నట్లు తెలుస్తున్నది. మన దేశ గర్భిణులు, ప్రసవ సమయంలో లేదా ప్రసవం తర్వాత తల్లులు 12 శాతం వరకు మరణిస్తున్నారని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్త తల్లుల మరణాలు 99 శాతం అభివృద్ధి చెందుతున్న దేశాల్లో జరగడం గమనార్హం. 1990 నుంచి 2015 వరకు 44 శాతం తల్లుల మరణాలు తగ్గడం, 2016 నుంచి 2030 వరకు ఒక లక్ష తల్లుల్లో 70 కన్న తక్కువ మరణాలు నమోదు అయ్యే విధంగా పలు కటుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. గ్రామీణ, పేద వర్గాలకు చెందిన మహిళలు అధికంగా ప్రమాదకర వాతావరణాల్లో బతుకులు ఈడ్చడం జరుగుతున్నది.

**మాతాశిశు సంక్షేమం ప్రభుత్వాల కనీస బాధ్యత :**

గర్భిణులు, ప్రసవ సమయం, ప్రసవానంతరం తల్లి, బిడ్డ సురక్షకు నాణ్యమైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించడం ప్రభుత్వాల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. ఈ విధులకు సుశిక్షితులైన వైద్య సిబ్బందిని నియమించడం ప్రభుత్వాల కనీస కర్తవ్యం. మాతాశిశు సంక్షేమమే రేపటి ఆరోగ్యవంతమైన పౌర సమాజ స్థాపనకు పునాదులుగా తీసుకోవాలి. అమ్మతనం అమృత భావం. శిశువుకు తెలిసిన తొలి దైవం కన్న తల్లి మాత్రమే. ఇంట్లో కొలువైన ప్రేమ మూర్తి అమ్మ మాత్రమే. మాతృత్వం కోసం పరితపించే మహిళ నుంచి ప్రసవానంతర తల్లి వరకు అన్ని దశల్లో మాతృశిశు ఆరోగ్యాన్ని బలపరచడం మన కనీస బాధ్యత.

అమ్మతనం పట్ల అవగాహన, తల్లులు లేదా గర్భిణులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రసవ సమయ సవాళ్లను అధిగమించడం, సురక్షిత ప్రసవం, ప్రసవానంతర చర్యలు తీసుకోవడం లాంటి అంశాలే కేంద్రంగా జాతీయ సురక్షిత మాతృత్వ దినోత్సవం కొనసాగాలి. అమ్మ లేని తనువు లేదు. అమ్మ ప్రేమకు తత్సమాన బంధం లేదు. అమ్మ ద్వేషించే బిడ్డ ఉండదు. తల్లిపాలు రుచి చూడని తనువు లేదు. అమ్మను ప్రసవ సమయంలో కోల్పోయిన బిడ్డలంత దురదృష్టవంతులు లేరు. అమ్మ మనసు వెన్నంత మృదువు. అమ్మ ప్రేమ కలుషితం కాని అనుభవం. మాతృత్వానికి తలవంచి, అమ్మకు పాదాభివందనం చేసి, నేటి భార్యను రేపటి తల్లిగా భావించి తగు జాగ్రత్తలు తీసుకుందాం. మాతాశిశు సంక్షేమానికి గొడుగు పడదాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037

# వక్ఫ్ చట్టం : దాని పర్యవసానాలు



సయ్యద్ అజీజ్ పాషా
రాజ్యసభ మాజీ సభ్యులు
సిపిఐ జాతీయ కార్యదర్శి

తుదకు మోదీ ప్రభుత్వం తన దుష్ట ఆలోచనలకు అనుగుణంగా, టిడిపి, జెడి(యు), ఇతర మిత్రపక్షాల సహాయంతో పార్లమెంటు ఉభయ సభల్లో వక్ఫ్ సవరణ బిల్లు– 2024ను ఆమోదించింది. దానిపై భారత రాష్ట్రపతి వెంటనే సంతకం చేయడం ఊహించని విషయమేమి కాదు. ఈ చట్టం ఏప్రిల్ 8 నుంచి అమల్లోకి వచ్చింది. ఈ చట్టానికి ముందు 1913, 1923, 1954, 1995 చట్టాలు ఉన్నాయి. ఈ చట్టం పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన నిర్వహణను కలిగి ఉందని తప్పుగా పేర్కొంది. ఇది పూర్తిగా తప్పు. తద్విరుద్ధంగా విలువైన దాతృత్వ, మానవతా ప్రయోజనాల కోసం ఉద్దేశించిన ఆస్తులను స్వాధీనం చేసుకుంటారు. వక్ఫ్ శ్మశానవాటికలు, మసీదులు, పాఠశాలలు, మదరసాలు, ఆసుపత్రులు, ఇతర స్వచ్ఛంద సంస్థలను నిర్వహిస్తుంది. అన్ని మత సంస్థలకు ఆస్తులు, దాతృత్వ ఆస్తులు ఉన్నాయి. కానీ వక్ఫ్ ఆస్తులను మాత్రమే ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారు? కరుడుగట్టిన హిందూత్వ ఆలోచనలు ఉన్నవారు ముస్లింలను, వారి మతపరమైన ఆస్తులను లక్ష్యంగా చేసుకోవడం ద్వారా సమాజాన్ని విభజించి, హిందూ సమాజంపై తమ పట్టును బలోపేతం చేసుకోవచ్చని, తద్వారా తమకు సానుకూల ఫలితాలను పొందవచ్చని విశ్వసిస్తున్నారు. కానీ మెజారిటీ వర్గంలోని గణనీయమైన సంఖ్య వారి సంకుచిత మతపరమైన విధానాన్ని సమర్థించదు.

వారి అంచనాలు తప్పుతాయనేందుకు 2024 పార్లమెంట్ ఎన్నికల ఫలితాలే గొప్ప నిదర్శనం. ఎందుకంటే వారు 2019లో 37.3 శాతం ఓట్లు పొందగా, 2024 పార్లమెంటరీ ఎన్నికల్లో కేవలం 36.6 శాతం మాత్రమే సాధించారు. 400 పార్ (400లకుపైగా సీట్లు) అనే వారి స్వప్నం సాకారం లేదు. అందుకే ఎక్కువ మందిని ఆకర్షించాలనే ఆశతో వక్ఫ్ పేరుతో కొత్త అంశాన్ని తీసుకురావడం ద్వారా ఓట్ల ఏకీకరణ చేయాలని అనుకుంటున్నారు. కొత్త వక్ఫ్ చట్టం దేశంలోని అత్యున్నత న్యాయస్థానంలో సవాలు చేయబడింది. సిపిఐ ప్రధాన కార్యదర్శి డి. రాజా కూడా దాని చెల్లుబాటును, అందులోని రాజ్యాంగ విరుద్ధమైన నిబంధనలను సవాలు చేస్తూ పిటిషన్‌ను దాఖలు చేశారు. అంతేకాకుండా ప్రజలు తిరస్కరిస్తున్న వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 21న దేశవ్యాప్తంగా నిరసనలకు పార్టీ పిలు



పునిచ్చింది. బిజెపి సుదీర్ఘ కాల విరామం తర్వాత హఠాత్తుగా వక్ఫ్ అంశాన్ని చేపట్టడానికి, కొత్త చట్టం అమలు చేయడానికి గల కారణం ముంబైలోని వక్ఫ్ భూమిని అక్రమంగా ఆక్రమించిన అంబానీలను రక్షించడం కోసమే. వారు హైకోర్టులో ఓడిపోయే అవకాశం ఉంది. కాబట్టి వక్ఫ్ చట్టం –1995లోని ప్రాథమిక అంశాలను మార్చడానికి ప్రధాన ప్రేరణ అంబానీల కేసులో వారికి అనుచిత ప్రయోజనం చేకూర్చటమే. అంబానీకి సహాయం చేయడానికి మోదీ ప్రభుత్వం అమితాసక్తిగా ఉంది.

అయినప్పటికీ, ఈ చట్టంలో రాజ్యాంగంలోని 14, 15, 21, 25, 26, 300ఎ అధికరణలను ఉల్లంఘిస్తూ అనేక వ్యతిరేక నిబంధనలు ఉన్నాయి. వక్ఫ్ భూముల పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన నిర్వహణ అనే పేరుతో పార్లమెంటు లోపల, వెలుపల కిరణ్ రిజిజు పదే పదే పేర్కొన్నట్లుగా, కాకుండా వక్ఫ్ ఆస్తులను నాశనం చేయడమే దీని ఏకైక లక్ష్యం. ఇది అసంబద్ధం, తప్పు కూడా. మనం కొత్త చట్టాన్ని నిశితంగా పరిశీలిస్తే, అది అనేక గర్హనీయమైన చర్యలను ప్రవేశపెట్టింది. వాడకం దారు ద్వారా వక్ఫ్ రద్దు, నిపుణులు ఆధ్వర్యంలో విశ్లేషించి, తుది తీర్పునిచ్చే వక్ఫ్ ట్రిబ్యునల్ రద్దు వంటివి కొన్ని. కంపెనీల చట్టం 2013, విద్యుత్ చట్టం 2003తో పోల్చి చూస్తే, అప్పీలేట్ ట్రిబ్యునళ్లలో న్యాయ సభ్యులతో పాటు సాంకేతిక నిపుణులు కూడా ఉండాలి. ఇప్పుడు కొత్త చట్టం జిల్లా కలెక్టర్/మెజిస్ట్రేట్‌కు కేసును నిర్ణయించే అధికారాన్ని ఇవ్వడం అసంతృప్తిని కలిగిస్తుంది. వక్ఫ్ కౌన్సిళ్లలో ఇద్దరు ముస్లిమేతరులను చేర్చడం, పురావస్తు శాఖ పరిధిలోకి వచ్చే వక్ఫ్ స్మారక చిహ్నాలను రద్దు చేసేందుకు డి,ఇ సెక్షన్‌లను తీసుకురావడం పూర్తిగా పక్షపాతపూరితం, అన్యాయం. వక్ఫ్‌లోని ఎక్కువ భాగాన్ని లాగేసుకోవడానికే చట్టం వక్ఫ్‌ను తొలగించింది.

చాలాకాలంగా వినియోగంలో ఉన్నందున వక్ఫ్ ఆస్తులుగా చేర్చబడిన అనేక శ్మశానవాటికలు, మసీదులు, దర్గాలు నిరాధారంగా రద్దు చేయబడ్డాయి. ప్రభుత్వం ఈ చట్టాన్ని వక్ఫ్‌లో పారదర్శకత, జవాబుదారీతనం, సమర్థవంతమైన నిర్వహణను తీసుకురావడానికి ఉద్దేశించినట్లుగా చూపుతోంది. ఇది పూర్తిగా అబద్ధం, నిరాధారం. ఈ చట్టం వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నందున, రాజ్యాంగంలోని అనేక చట్టాలను ఉల్లంఘిస్తున్నందున, లౌకికవాద వర్గాలన్నీ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తాయి.

# హింస కంటే శాంతి చర్చలే మేలు



దామెర రాజేందర్

ఇప్పుడు హింస గురించి మాట్లాడుకోవాల్సిన సందర్భమిది. హింసను కట్టడి చేసే పేరుతో ప్రతిహింస జరుగుతున్న పరిస్థితుల్లో హింస, ప్రతిహింసల గురించి మాట్లాడుకోవాల్సిన సందర్భమిది. పిట్టల్లా రాలిపోతున్న మనుషుల శరీరాల గురించి మాట్లాడుకోవాలి. అటు మావోయిస్టులైన, ఇటు పోలీసు బలగాలైనా మనుషులే... వారివీ ప్రాణాలే కాబట్టి ఇక్కడ యుద్ధనీతి గురించి కూడా మాట్లాడుకోవాల్సిన సందర్భమిది. మల్లయుద్ధాల కాలంలో కూడా బానిస యజమానులు వారి బానిసలను బలశాలులను చేసి మల్లయుద్ధాన్ని పెట్టేవారు. అయితే ఇక్కడ యుద్ధ నీతి గురించి ఎందుకు మాట్లాడుకోవాల్సిన అవసరం ఉందం టే మావోయిస్టులు దారితప్పిన పంథానే కావచ్చు, తమ మార్గం అనుసరణీయం కాకపోవచ్చు, కానీ వారు చేసే యుద్ధం ఇక మేం చేయలేం. తలపడలేం అని అంగీకరించినప్పుడు యుద్ధ నీతి పాటించాల్సిన అవసరం మాత్రం రాజ్యం (పాలకులకు) పై ఉంది. ఆపరేషన్ 'కగార్' పేరుతో జరుగుతున్న మావోయిస్టుల ఏరివేత చాలా స్పీడ్ గా సాగుతోంది. మావోయిస్టులు మనుషులే కాదన్నట్లుగా ఒకరకంగా శత్రుదేశం అన్నట్లుగా మధ్య భారతంలో సైనిక బలగాలతో ఆపరేషన్ కగార్ చేపట్టారు. ఈ ఆపరేషన్ కగార్ తో భద్రతా బలగాలు 2024లో 194 మంది మావోయిస్టులను అంతమొందించగా, 801 మందిని అరెస్టు చేశారు. 742 మంది లొంగిపోయారు. ఇక 2025లో ఈ రెండు మూడు నెలల్లో సుమారు 103 మంది మావో యిస్టులు చత్తీస్‌ఘఢ్ రాష్ట్రంలో వివిధ ఎన్ కౌంటర్లో హతులయ్యారు. ప్రధాన మంత్రి ఛత్తీస్ గఢ్ పర్యటనకు కేవలం కొద్ది గంటలకు ముందు బీజాపూర్ లో 50 మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఇక తాజాగా భారీ స్థాయిలో 86మంది ఛత్తీస్గఢ్ నుంచి మావోయిస్టు సభ్యులు లొంగిపోవడం గమనార్హమే. ఇక పదుల సంఖ్యలో వరుస లొంగుబాట్ల ప్రకటనలు చూస్తూనే ఉన్నాం. ఇవి భవిష్యత్తులోనూ ఇంకా పెరిగే అవకాశం లేకపోలేదు. మావోయిస్టులు కీలకమైన నేతలను కూడా కోల్పోయారు. ఈ పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు శాంతి చర్చలకు సిద్ధపడి ఇటీవల ఓ లేఖను విడుదల చేశారు.

కారణాలు ఏవైనా కావచ్చు కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు తాము సిద్ధమని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ పేరుతో విడుదలైన లేఖలో పేర్కొన్నారు. తక్షణ కాల్పుల విరమణతో పాటు శాంతి చర్చలకు ఆ పార్టీ పిలుపునిచ్చింది. మధ్య భారతంలో సాగుతున్న యుద్ధాన్ని వెంటనే ఆపాలని కోరింది. బేషరతుగా



కాల్పుల విరమణ చేసి శాంతి చర్చలు జరిగేలా శాంతిచర్చల కమిటీ, మేధావులు, పౌర సమాజం చొరవ చూపి అలాంటి వాతావరణం కల్పిస్తే తాము సిద్ధంగా ఉన్నట్లు ఆ లేఖ సారాంశంగా ఉంది.

చర్చల పట్ల తమ వైఖరిని ఆ లేఖలో పేర్కొన్నారు. భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఉగ్రవాద నిరోధక ఆపరేషన్ 'కగార్' ను ప్రారంభించడం, ఈ ఆపరేషన్ ఫలితంగా పెద్ద ఎత్తున హత్యలు, సామూహిక అరెస్టులు, ప్రమాదాలు, మనవ హక్కుల ఉల్లంఘన జరిగిందని, 400 మందికి పైగా మావోయిస్టు నాయకులు, కార్యకర్తలు గిరిజన పౌరులు మరణించినట్లుగా ఆ లేఖ సారాంశంగా మావోయిస్టు పార్టీ పేర్కొంది. మహిళా మావోయిస్టులు విస్తృతమైన లైంగిక హింసను ఎదుర్కొన్నట్లు, అనేక మంది పౌరులను అరెస్టు చేసి చట్ట విరుద్ధంగా నిర్బంధించి హింసించారని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో శాంతి చర్చలకు ముందు మావోయిస్టు ప్రభావిత గిరిజన ప్రాంతాల నుండి భద్రతా దళాలను వెంటనే ఉపహరించుకోవాలని కోరారు. సైనిక మోహరింపులకు ముగింపు పలకాలన్నారు. పౌర ప్రాంతాల్లో సైనిక బల ప్రయోగం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. అయితే ఆ లేఖలో వివిధ అంశాలను ప్రస్తావించడం ఒక అంశమైతే అంతిమంగా హింసను ఆపాలని శాంతి చర్చలకు సిద్ధమని మావోయిస్టు పార్టీ ఒక మెట్టు దిగడం ఆహ్వానించదగ్గ పరిణామం. దీనిని స్వీకరించాలాలి. ఆహ్వానించాలి. ఎందుకంటే హింస కంటే శాంతి చర్చలే మేలు కాబట్టి. అంతే కాదు చంపడం వల్లనో, లొంగుబాట్ల వల్లనో ఒక వాదం లేదా ఒక సిద్ధాంత భావజాలం పూర్తిగా అంతం కాదనేది కాదనలేని సత్యం.

ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా గెరిల్లా పోరాటాల పరిణామాలు అవగాహనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక్కడ మావోయిస్టు పార్టీ మారుతున్న పరిణామాలకనుగుణంగా వ్యూహా లు, ఎత్తుగడలను మార్చుకుని, తమ సిద్ధాంతం ఇప్పుడు ఈ దేశంలో అంతగా అప్లై చేయడానికి పరిస్థితులు అనువుగా లేవనే వాస్తవాన్ని గ్రహించి గెరిల్లా యుద్ధానికి బదులు రాజకీయ పోరాటానికి సంసిద్ధం కావాల్సిన అవసరం ఉంది. ఇప్పటికే మావోయిస్టులు నమ్ముతున్న విప్లవ నమూనాను పట్టుకొని మావోయిస్టులు తమంతట తాము భారతదేశ కార్మిక వర్గాల నుంచి, అభ్యుదయ మేధావుల నుంచి, చివరకు వారి హింసాత్మక పద్ధతులను తిరస్కరించే సానుభూతిపరులైన కార్యకర్తలనుంచీ దూరమయ్యారనే వాస్తవాన్ని ఒప్పుకోక తప్పదు.

అందుకోసమే ప్రధాన స్రవంతి కమ్యూనిస్టు ఉద్యమంలో కలవాల్సిన అవసరాన్ని మావోయిస్టులు గుర్తించాలి. మావోయిస్టులకు తమ మార్గం మార్చుకోవడం లొంగుబాటు ఏమాత్రం కాదు అనేది కూడా గ్రహించాలి.

ప్రజల సమీకరణ, ఎన్నికల్లో పాల్గొనడం, తమ విధానాలను, సమాజాన్ని కాంక్షించే ఆలోచనల ప్రచారంలోనే రాజకీయ పంథా మనుగడలో ఉంటుందని మావోయిస్టులు గుర్తించాలి. అంతే తప్ప రాజ్య హింసను, ప్రజలలో నిరాశ నిస్పృహలను, లేదా మావోయిస్టుల పేరును ఆసరా చేసుకొని సామాన్య పౌరులను, మేధావులను, జర్నలిస్టులను, న్యాయవాదులను, ప్రజాసంఘాల ప్రతినిధులను, ఏమాత్రం అభ్యుదయంగా ఆలోచించే వారిని అర్బన్ నక్సలైట్ల పేరుతో కట్టడి చేసేందుకు అవకాశం కల్పించడానికి కారణం కాకూడదు. ఇది కూడా ప్రజాస్వామ్యంలో మానసిక హింసగానే చూడక తప్పదు. ఇలాంటి ప్రత్యక్ష, పరోక్ష మానసిక హింస జరుగుతున్న నేపథ్యంలో భారతదేశంలో, కనీసం ప్రస్తుత పరిస్థితులలో గెరిల్లా యుద్ధం కాకుండా రాజకీయ పోరాటమే వామపక్షాలకు అనువైన మార్గమని ఇప్పటికే చరిత్ర చెప్తున్న వాస్తవం. ఈ తరుణంలో శాంతి చర్చలకు మావోయిస్టులు సిద్ధపడటం ఆహ్వానించదగినదే. శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించి ఒక మెట్టు దిగడానికి సిద్ధంగా ఉన్న మావోయిస్టుల పట్ల పాలకులు కూడా యుద్ధ నీతిని పాటించాల్సిన అవసరం ఉంది. హింసకు బదులు శాంతి చర్చలకు పాలకులే అనుకూల పరిస్థితులు కల్పించాలి.

rajenderdamera@gmail.com

# ఛిద్రమవుతున్న మధ్య తరగతి ప్రజలు



డా.జి.వెన్నెల గద్దర్,
8374057569

లోకం ఎట్లుంది సిద్దా అంటే ఎవడి లోకం వాడిదన్నట్లు, ఒకవైపు అమెరికా ఓపెన్ ఏఐ, గ్రోక్ ఎక్స్ పేరుతో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ చాట్ బోట్ తయారు చేస్తే దాని తలదన్నే విధంగా చైనా డీప్ సీక్ ఆర్ పేరుతో మరో ఆవిష్కరణ చేసి కృత్రిమ మేధస్సు రంగంలో అగ్రగామిగా చేరింది. 'పెట్టుబడి' బెంగ పట్టుకుని, తన అస్థిత్వాన్ని కోల్పోకుండా చేసే యత్నంలో అమెరికా రోడ్డెక్కింది. ట్రంప్ పెంచిన సుంకం కంపుతో ప్రపంచమంతా గబ్బు పట్టింది. ఈ వాణిజ్య యుద్ధంలో సకల దేశాల స్టాక్ మార్కెట్లు కుదేలు. కార్పొరేట్ శక్తులు బక్కచిక్కిన వైనం, ప్రపంచంలో సామాన్య ప్రజానీకం కొనుగోలు శక్తిని పెంచకుండా కార్పొరేట్ పెట్టుబడి మనుగడ అసాధ్యం. ఏప్రిల్ 7న భారత స్టాక్ మార్కెట్ గణనీయమైన నష్టాలను చవిచూసింది, భారత షేర్ మార్కెట్ పతనం అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ పరస్పర సుంకాల వల్ల ఏర్పడిన ప్రపంచ వాణిజ్య యుద్ధం ప్రభావం నుంచి పెరుగుతున్న భయాల మధ్య ప్రధాన ప్రపంచ మార్కెట్లో కనిపించే ధోరణులకు ప్రతిబింబం. చైనా నుంచి వచ్చే వస్తువులపై సుంకాలు మరీమరీ పెంచి చివరికి 124 శాతం మోతతో ట్రంప్ ధోరణితో విస్తుపోయిన చైనా అమెరికా వస్తువులపై 84 శాతం సుంకం పెంచింది. అమెరికా అహంకారంతో వ్యవహరిస్తూ ఇతర దేశాలపై పిచ్చి కుక్కలా ప్రవర్తిస్తుంది. గత నెలలో అక్రమ వలసదారులకు కాళ్ళు చేతులు కట్టిపడేసి యుద్ధ విమానాల్లో తరలించి ట్రంప్ తన వికృత స్వభావాన్ని చాటుకున్నాడు. గ్రీన్ కార్డు ఉంటే శాశ్వత నివాసానికి యోగ్యత ఉండదని తేల్చిచెప్పారు. గోల్ కార్డు ప్రవేశపెట్టాడు, అక్రమ వలసదారులు ఉంటే ప్రతిరోజూ 86 వేలు కట్టాలని హుకుం జారీ చేశారు. రాష్ డ్రైవింగ్ చేస్తే వీసా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు, అక్రమ వలసదారులు ఉంటే వారి ఆస్తులు అటాచ్ చేస్తున్నారు. యుఎస్ లోని సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ మ్యాథమెటిక్స్ చదువుతున్న ఎంఎస్, బిఎస్ విద్యార్థులు తమ చదువులు ముగిసిన తర్వాత దేశం విడిచి వెళ్లాలి. ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ వర్క్ ఆథరైజేషన్‌ను తొలగించడానికి కాంగ్రెస్‌లో బిల్లు ప్రవేశపెట్టారు. ఇంతకుముందు ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ గ్రాడ్యుయేషన్ తర్వాత మూడు సంవత్సరాల వరకు యుఎస్‌లో ఉండి ఉద్యోగం వెతుక్కోవడానికి వీలు ఉంది. దీనివల్ల అమెరికాలో విద్య అభ్యసిస్తున్న మూడున్నర లక్షల విద్యార్థుల భవిష్యత్తు త్రిశంకు స్వర్గంలో ఉంది.

అమెరికా సుంకానికి ఆంధ్ర రొయ్యలు ఢమాల్ అయ్యాయి. గత ఇరవై సంవత్సరాలుగా ఆంధ్ర రొయ్యలు 95 శాతం అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. స్థానికంగా వినియోగం అంతంత మాత్రమే. తగినన్ని స్టోరేజ్ యూనిట్లు లేక నిల్వ సౌకర్యం లేక చివరికి క్రాప్ హాలిడే ప్రకటించునేంతవరకు వెళ్లారు. భారత్‌లో సందట్లో సడేమియా అంటూ పెట్రోల్, డీజిల్ పై రెండు రూపాయలు, గ్యాస్ సిలిండర్ పై యాభై రూపాయలు బాదుడు ప్రకటించింది కేంద్రం. దీన్ని దృష్టి మరల్చేందుకు స్థానిక శిష్యగణం శ్రీరామ్ శోభాయాత్ర, హనుమాన్ శోభాయాత్ర పేరుతో వాహనాలకు సైలెన్సర్ తీసి కాలుష్యాన్ని వెదజల్లుతూ, డీజేలతో శబ్ద కాలుష్యాన్ని పెంచు తూ తరిస్తున్నారు. గతంలో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో శ్రీరాముడు ఫొటోతో ఎద్దుల బండి పై ఊరేగించి వడపప్పు పానకం ఇచ్చేవారు. ఉట్లమాను ఏర్పాటు చేసి అందరూ సందడిగా వేడుక చేసుకునే వారు. అది పోయి డిమాండ్ లేని నాయకులు తలకు కషాయం పాగా కట్టుకొని హిందూ ఐక్యత ర్యాలీ పేరుతో ఫ్లెక్సీలు కట్టి, అర్థంపర్థం లేని నినాదాలు చేస్తూ గట్టిగా అరుస్తూ చర్చి, మసీదు దగ్గర ఉద్రిక్తతలు రెచ్చగొడుతున్నారు. వీళ్ళ చేష్టలతో పరమత సహనం సామాజిక సమగ్రత మంట కలిశాయి.

చాలా పెద్ద స్కూళ్లలో ఎక్కువ డబ్బు కట్టి చేర్పిస్తే విద్య తొందరగా వంట పడుతుంది అనుకుంటే వొట్టి భ్రమే. పిల్లల అలవాట్ల స్థిరీకరణ ఐదేళ్ల వరకు ఉండదు. రెండు మూడు సంవత్సరాలు నిండని పిల్లలు, వాళ్ళు చేసే అల్లరి భరించలేక వారిని క్రెచ్, ప్లే స్కూల్, కిండర్ గార్డెన్‌లో వేయడం జరుగుతుంది. అది వాళ్ళల్లో ఉన్న సృజనాత్మకత దెబ్బతీసినట్లే. చదువు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించేగా ఉండాలి. విద్య అంతిమ లక్ష్యం ఉపాధి కాకూడదు. కొడంగల్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసించిన తెలంగాణ ముఖ్యమంత్రి విద్య కమిషన్ ఏర్పాటు చేసి విద్యారంగంలో నిష్ణాతులైన వారిని నియమించి స్కిల్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేసి, చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయానికి 550 కోట్లు కేటాయించి తెలంగాణాలో విద్యాభివృద్ధికి తోడ్పడుతున్నారు. బెట్టింగ్ భూతాన్ని పీచమణచడానికి ఇప్పటికే అగ్రతారలపై కేసులు బనాయించారు, పేట్రేగిపోతున్న హింస, అనైతికత అశ్లీలతకు డ్రగ్ మాదకద్రవ్యాల సంస్కృతికి కఠిన చర్యలు తెలంగాణ ప్రభుత్వం చేపడుతుంది.

విశ్వవిద్యాలయాలకు అద్భుతాలు సృష్టించే శక్తి ఉంది, విద్యారంగంలో అత్యంత కీలకం తరగతి బోధనేనని ఉపకులపతులు గ్రహించాలి. విద్యార్థులపై తరగతి బోధన విధానం తీవ్ర ప్రభావం చూపుతుంది, అధ్యాపకులు సైతం విద్యార్థులను ప్రభావితం చేసే విధంగా బోధన విధానాలు, సామర్థ్యాలు ఉన్నతీకరించుకోవాలి. నేడు దేశవ్యాప్తంగా ప్రభుత్వ కళాశాలలు విశ్వవిద్యాలయాలలో విద్యా ప్రమాణాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. గణితం, సైన్స్, సోషల్ స్టడీస్, ఇంగ్లీష్లలో పదవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యం వరుసగా 32 శాతం, 35 శాతం, 37శాతం, 43శాతంగా నమోదయ్యాయని 'నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే' పేర్కొన్నది. నూతన విద్యా విధానంతో సమాన విద్యావకాశాలు దెబ్బతిన్నాయి. పిల్లల్లో అంతరాలు పెరిగిపోయాయి. నాణ్యమైన విద్యను అందించడంలో విద్యా ప్రణాళిక కీలకమైన భాగం. లక్ష్యాలు నిర్దేశించడం, వనరులను నిర్ణయించడం, కాలక్రమాన్ని రూపొందించడం, ప్రణాళికను అమలు చేయడం ద్వారా, విద్యార్థులు సాధ్యమైనంత ఉత్తమమైన విద్యను పొందుతారు. ఆ ప్రణాళిక రూపొందించాల్సిన అధికారులు చేతులెత్తేశారు. గత పది సంవత్సరాలుగా కార్పొరేట్ విద్య తో విద్య వ్యవస్థ చిన్నాభిన్నమైంది. ఏడో తరగతి పాఠాలు ఆరో తరగతిలో బోధించడం, పదో తరగతి పాఠాలు తొమ్మిదో తరగతిలోనే బోధించడం. కేవలం విద్యార్థులను పందెం కోళ్ళల్లా పెంచుతున్నా రు. చదువంటే కేవలం ఇంజనీరింగ్, మెడిసిన్ అనే ధోరణి పెరిగిపోయి సామాజిక శాస్త్రా లు పాతరేశారు. నీట్, జెఇఇ, ఎంసెట్, ఐఐటి, ట్రిపుల్ ఐటీ కోచింగ్ ఇవ్వని స్కూల్ స్కూలే కాదు అన్న రీతిన తల్లి దండ్రులు ఉన్నారు. ఎప్పుడుపడితే అప్పుడు సెలవు లేకుండా బోధించే కళాశాలల్లో తల్లిదండ్రులు చేర్పిస్తున్నారు. కార్పొరేట్ విద్యను ఉక్కుపాదంతో అణచకపోతే రాబోయే అనర్థాలకు సమాజం మూల్యం చెల్లించుకోక తప్పదు.

# జాతీయం

NATIONAL & GENERAL NEWS

## ఉద్యోగం వద్దు...నగదు ఇవ్వండి: ఫొగట్



చండీగఢ్: ప్రముఖ భారత రెజ్లర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే వినేశ్ ఫొగట్‌కి హర్యానా ప్రభుత్వం రెండు ప్రతిపాదనలు చేసింది. పారిస్ ఒలింపిక్స్‌లో ఆమె ప్రదర్శనకు గౌరవ సూచికగా గ్రూప్‌ఎ ప్రభుత్వ ఉద్యోగం కానీ, నగదు బహుమతి కానీ, నివాస స్థలం వంటివి ఇస్తామని తెలిపింది. అయితే వినేశ్ ఫొగట్ ప్రభుత్వ ఉద్యోగం వద్దని, నాలుగు కోట్ల రూపాయల నగదు బహుమతి కావాలని తెలిపారు. ఈ రివార్డులను హర్యానా షెహ్రీ వికాస్ ప్రాధికార్ కింద వినేశ్‌కి అందించనున్నారు. హర్యానా క్రీడా విధానం ప్రకారం టాప్ అథ్లెట్లకు డిప్యూటీ డైరెక్టర్ స్థాయి పదవి ఇవ్వనుంది. కాగా, రాష్ట్ర క్రీడా విధానం ప్రకారం ఒలింపిక్ రజత పతక విజేతకు సమానమైన 30 ఏళ్ల ప్రయోజనాలను వినేశ్ ఫొగట్‌కి అందించాలని హర్యానా మంత్రివర్గం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. సిఎం ప్రకటనతో వినేశ్ ఫొగట్ నగదు బహుమతి అందుకోవాలన్న తన నిర్ణయాన్ని క్రీడా విభాగానికి రాసిన లేఖలో పేర్కొన్నారు. వినేశ్ ఫొగట్ పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్నారు.2024 హర్యానా ఎన్నికల్లో ఆమె జులానా నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు.



## బిహార్ సర్కార్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన ర్యాలీ

పాట్నా: బీహార్‌లో ఎన్డీఏ సర్కారుకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. ఆ పార్టీ అనుబంధ విద్యార్థి విభాగం ఎన్‌ఎస్‌యూఐ... 'పలాయన్ రోకో, నౌకరీ దో' పాదయాత్ర నిర్వహిస్తోంది. ఈ క్రమంలో వారి పాదయాత్ర బీహార్ రాజధాని పట్నాలోని సీఎం నివాసానికి చేరుకోగానే కొందరు నిరసనకారులు ఆ నివాసంలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. అప్పటికే అక్కడ బారికేడ్లు ఏర్పాటు చేసుకుని సిద్ధంగా ఉన్న పోలీసులు... కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ కార్యకర్తలను అడ్డుకున్నారు. దీంతో పోలీసులకు, నిరసనకారులకు మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఒకరినొకరు తోసుకున్నారు. పోలీసులు నిరసనకారులపై వాటర్ కానన్‌లు ప్రయోగించారు. అయినా నిరసనకారులు బారికేడ్లను తోసుకుని వెళ్లగా పోలీసులు అరెస్ట్ చేశారు.

## ఉపాధి పథకం మరో జుమ్లానా?

### ప్రధాని మోదీపై విరుచుకుపడిన రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఏడాది క్రితం ప్రకటించిన ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని కూడా ప్రభుత్వం అమలు చేయడం లేదని రాహుల్ గాంధీ మండిపడ్డారు. ఇది మరో జుమ్లానా అని నిలదీశారు. మోడీని ఉద్దేశించి రాహుల్‌గాంధీ ఎక్స్‌లో పోస్టు చేస్తూ ఆయన ప్రతి రోజూ కొత్త నినాదాలు చేస్తున్నప్పటికీ యువత ఇప్పటికీ నిజమైన అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. భారతదేశానికి ఎంతో అవసరమైన కోట్లాది ఉద్యోగాలను సృష్టించడానికి నిర్దిష్ట ప్రణాళిక ఏమిటని, లేక మరో జుమ్లానా? అని ప్రశ్నించారు. రాహుల్ వ్యాఖ్యలపై బిజెపికి చెందిన అమిత్ మాల్వియా స్పందిస్తూ రాహుల్ గాంధీ బృందం వాస్తవాలను అతనికి వివరించడంలో పూర్తిగా విఫలమైందని, 'భారతదేశ యువతను వెలుగులోకి తీసుకురావడానికి తన ట్రేడ్ మార్క్ అజ్ఞానాన్ని ఆయుధంగా ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. కాగా, 2024 ఎన్నికల తర్వాత, ప్రధాని మోదీ 'ఉపాధి ఆధారిత ప్రోత్సాహకం' పథకాన్ని ఎంతో ఆర్భాటంగా ప్రకటించారని, యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు అన్నారు. ఈ పథకాన్ని ప్రకటించి దాదాపు ఒక సంవత్సరం కావస్తోంది, ప్రభుత్వం దానిని అమలు చేయడం లేదు, దానికి కేటాయించిన రూ. 10,000 కోట్లను తిరిగి తీసుకుందన్నారు. నిరుద్యోగం గురించి ప్రధాని ఎంత తీవ్రంగా ఉన్నారో ఈ పథకమే నిదర్శనమని రాహుల్ ఎద్దేవా చేశారు. అయితే 2004–14లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ ప్రభుత్వంలో కేవలం 2.9 కోట్ల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చారని, 2014–24లో మోడీ ప్రభుత్వ హయాంలో ఆ సంఖ్య 17.19 కోట్లు అని మాల్వియ పేర్కొన్నారు. ప్రభుత్వ ఉపాధి విధానాన్ని రాహుల్ విమర్శిస్తూ విమర్శిస్తూ ఫెయిర్‌ప్లే వ్యాపారాల కంటే స్నేహితులను ప్రోత్సహించడం, పెద్ద కార్పొరేట్‌లపై మాత్రమే దృష్టి సారించడం, ఉత్పత్తి కంటే సమావేశాలకు ప్రాధాన్యత ఇవ్వడం, భారతదేశ స్వదేశీ నైపుణ్యాలను విస్మరించడం ద్వారా ఉద్యోగాలను సృష్టించడం లేదని మండిపడ్డారు. కోట్లాది ఉద్యోగాలను సృష్టించడానికి ఎంఎస్‌ఎంఇలలో పెద్ద ఎత్తున పెట్టుబడి పెట్టడం, పోటీ వృద్ధి చెందగల ఫెయిర్ మార్కెట్లు, స్థానిక ఉత్పత్తి నెట్‌వర్క్‌లకు మద్దతు, సరైన నైపుణ్యాలు కలిగిన యువతమే మార్గం అని ఆయన అన్నారు. ఈ ఆలోచనలతో ప్రధాని ఏకీభవించరన్నారు. అయితే తాను ప్రధానిని నేరుగా ప్రశ్నిస్తున్నానన్నారు. 'ప్రధానమంత్రి జీ, మీరు గొప్ప ప్రదర్శనతో ఇఎల్‌ఐని ప్రకటించారు కానీ, ఈ రూ. 10,000 కోట్ల పథకం ఎక్కడ అదృశ్యమైంది? మీరు మీ వాగ్దానాలతో పాటు మా నిరుద్యోగ యువతను వదిలిపెట్టారా? మీరు ప్రతిరోజూ కొత్త నినాదాలు ఇస్తున్నప్పటికీ మన యువత ఇప్పటికీ నిజమైన అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. భారతదేశానికి ఎంతో అవసరమైన కోట్ల ఉద్యోగాలను సృష్టించడానికి మీ కాంక్రీట్ ప్రణాళిక ఏమిటి, లేదా ఇది మరో జుమ్లానా?' అని ఆయన అన్నారు.

అదానీ, అతని 'బిలియనీర్ స్నేహితులను సంపన్నం చేయడం నుండి అణగారిన వర్గాల యువతకు ఉపాధికి సమాన ప్రాప్తిని కల్పించడంపై ప్రధానమంత్రి తన దృష్టిని ఎప్పుడు మారుస్తారని గాంధీ ప్రశ్నించారు.

## ప్రజల ప్రాథమిక హక్కుల గురించి ఆలోచించాలి

◆ ఇడికి సుప్రీం కోర్టు స్పష్టీకరణ ◆ ఎన్‌ఎఎన్ స్కామ్ కేసు ఢిల్లీకి బదిలీ చేయాలన్న ఇడి పిటిషన్‌పై కోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ : ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి)కు ప్రాథమిక హక్కులుంటే.. ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఆలోచించాలని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. నాగరిక్ అపూర్తి నిగమ్ (ఎన్‌ఎఎన్) స్కామ్ దర్యాప్తును ఛత్తీస్‌గఢ్ నుంచి ఢిల్లీకి బదిలీ చేయాలని ఇడి దాఖలు చేసిన పిటిషన్ విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 అనేది వ్యక్తుల ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లిన సమయంలో కోర్టులను ఆశ్రయించి వాటిని పునరుద్ధరించుకోవడానికి అవకాశం కల్పిస్తుందని బెంచ్ పేర్కొంది. రాజ్యాంగం ద్వారా పరిష్కారాలు పొందే హక్కును కల్పిస్తుందని గుర్తు చేసింది. బెంచ్ ఈ వ్యాఖ్యలు చేసిన తర్వాత సోలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు స్పందిస్తూ.. పిటిషన్‌ను ఉపసంహరించుకునేందుకు అనుమతి కోరారు. అదే సమయంలో మాట్లాడుతూ ఇడికి కూడా ప్రాథమిక హక్కులు ఉంటాయి అని వ్యాఖ్యానించారు. దీనికి బెంచ్ స్పందిస్తూ ఇడికి ప్రాథమిక హక్కులు ఉంటే.. అది ప్రజల ప్రాథమిక హక్కుల గురించి కూడా ఆలోచించాలి అని చురకలు అంటించి.. పిటిషన్ ఉపసంహరణకు అనుమతించింది. ఈ కేసులో నిందితుడైన మాజీ ఐఎఎస్ అధికారికి గతేడాది మంజూరైన ముందస్తు బెయిల్ దుర్వినియోగమైందని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆరోపించింది. దీనికి తోడు ఆ రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన కొన్ని ఏజెన్సీలు ఓ హైకోర్టు జడ్జితో టచ్‌లో ఉంటున్నాయని పేర్కొంది. దీంతో మనీలాండరింగ్ కేసులోని కొందరు నిందితులకు న్యాయపరంగా ఉపశమనం కల్పిస్తున్నాయని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అప్పట్లో ఈ ఆరోపణలు సంచలనం సృష్టించాయి. ఈ కేసులో అత్యున్నత స్థాయి వ్యక్తులకు కేటాయించిన ముందస్తు బెయిళ్లను కూడా రద్దు చేయాలని ఈడీ కోరుతోంది. దీంతోపాటు కేసును ఢిల్లీకి బదిలీ చేయాలని పిటిషన్ దాఖలు చేసింది. ఛత్తీస్‌గఢ్‌లో ప్రజాపంపిణీ వ్యవస్థ కార్యక్రమాలను పర్యవేక్షించే నాగరిక్ అపూర్తి నిగమ్ కార్యాలయాలపై 2015లో రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ దాడులు చేసి.. రూ.3.6 కోట్ల నగదు స్వాధీనం చేసుకొంది. బియ్యం నమూనాలు చాలా నాసిరకంగా ఉన్నట్లు గుర్తించింది. అవి అసలు మనుషులు తినేలా లేవని తేల్చింది. నాడు ఈ సంస్థకు అనిల్ తుతేజా ఛైర్ పర్సన్‌గా ఉన్నారు.

## మహిళలపై మంత్రి వెకిలి వ్యాఖ్యలు

## మంత్రి పదవి నుంచి తొలగింపు



చైన్నై : తమిళనాడు అటవీశాఖ మంత్రి పొన్ముడి.. హిందూ మహిళలనుద్దేశించి దారుణమైన వ్యాఖ్యలు చేశారు. హిందూ మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను ఆయన్ను సిఎం స్టాలిన్ మంత్రి పదవి నుంచి తొలగించారు. ఒక బహిరంగ కార్యక్రమంలో మహిళలు, శైవులు, వైష్ణవుల గురించి అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో తమిళనాడు మంత్రి కె పొన్ముడిని శుక్రవారం అధికార ద్రవిడ మున్నేట్ర కజగం (డిఎంకె) పార్టీ.. పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ పదవి నుండి కూడా తొలగించింది. పొన్ముడి చేసిన వ్యాఖ్యలపై తమిళనాట తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సినీ తారల దగ్గర్నుంచి అధికార పార్టీ సభ్యులు కూడా ఆయన వైఖరిపై మండిపడుతున్నారు. డిఎంకె ఎంపి కనిమొళి కూడా పొన్ముడి వ్యాఖ్యల్ని తీవ్రంగా ఖండించారు. పొన్ముడి ఇటీవలి ప్రసంగం ఆమోదయోగ్యం కాదు. దానికి కారణం ఏదైనా, ఇటువంటి అసభ్యకరమైన వ్యాఖ్యలు ఖండించదగినవి, అని కనిమొళి ఎక్స్‌లో పేర్కొన్నారు. కాగా, ఒక బహిరంగ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొన్ముడి హిందూ మహిళలు నుదుట ధరించే తిలకాలను ప్రైవేట్ పార్ట్స్‌తో పోల్చాడు. దీంతో తమిళనాట అందరూ పార్టీలకతీతంగా విరుచుకుపడుతున్నారు. ఈ ఘటన హిందూ విశ్వాసాలపై దాడిగా బిజెపి అభివర్ణించింది. డిఎంకె ప్రభుత్వంలోని అత్యంత సీనియర్ మంత్రులలో పొన్ముడి ఒకరు. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద 2023లో పొన్ముడిని, ఆయన కుమారుడు, కళ్లకురిచ్చి పార్లమెంటు సభ్యుడు గౌతమ్ సిగ్మని ఇంకా వారి కుటుంబ సభ్యులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) ప్రశ్నించింది. ఈ కేసులో ఇడి రూ.14 కోట్లకు పైగా విలువైన ఆస్తులను జప్తు చేసింది. మార్చి 2024లో, సుప్రీంకోర్టు పొన్ముడిని దోషిగా నిర్ధారించి, నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధించి, స్టాలిన్ మంత్రివర్గంలోకి తిరిగి చేర్చుకోవడానికి అనుమతించింది. మద్రాస్ హైకోర్టు 2023లో ఆయనను దోషిగా నిర్ధారించింది, దీని ఫలితంగా ఆయన వెంటనే శాసనసభ్యుడిగా అనర్హత వేటు పడడంతో అప్పట్లో మంత్రి పదవి నుంచి వైదొలగాల్సి వచ్చింది. ఇప్పుడు మళ్లీ ఇలాంటి మాటలతో మంత్రి పదవి పోగొట్టుకున్నారు పొన్ముడి.

## టెక్నాలజీ, టారిఫ్‌లదే హవా

### కేంద్రమంత్రి జైశంకర్



న్యూఢిల్లీ: ప్రపంచ భౌగోళిక రాజకీయాల్లో రెండు 'టి'లు కీలక భూమిక పోషిస్తున్నాయని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. టెక్నాలజీ, టారిఫ్‌లను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం ఢిల్లీలో జరిగిన కార్నెగీ గ్లోబల్ టెక్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడారు. 'కొద్దికాలంగా మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో ఈరోజు ఇక్కడ 'టి' పదం గురించి చర్చించడానికి మనం సమావేశమయ్యాం. రెండు 'టి'లకు మధ్య ఉన్న సంబంధాన్ని మీరు ఆలోచించాలని నేను కోరుకుంటున్నాను. ఈ భౌగోళిక, సాంకేతిక నేపథ్యంలో మనం ప్రపంచాన్ని ఎలా చూడాలి? నేనైతే దీనినొక అవకాశంగా చూస్తాను. ఈ మార్పు, టి అక్షరం గురించి మాట్లాడేటప్పుడు అమెరికా నుంచే ప్రారంభిస్తాం. ప్రపంచంతో అనుసంధానమయ్యే విధానాన్ని అమెరికా ప్రాథమికంగా మార్చేసింది. దాంతో ప్రపంచంపై దాని పరిణామాలు ఉంటాయి. ముఖ్యంగా టెక్నాలజీ రంగంలో అవి మరింత తీవ్రంగా ఉంటాయి. అమెరికా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండటం ఒకటే అందుకు కారణం కాదు. దాంతోపాటు ఆ దేశ సాంకేతిక పురోగతి అత్యంత కీలకం. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చడంలో టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తుంది అన్నది స్పష్టం. అందుకే మేక్ అమెరికా గ్రేట్ అగైన్‌కు, టెక్‌కు మధ్య సంబంధం ఉంది. 2016 నుంచి 2020 (అప్పుడు ట్రంప్ మొదటిసారి అధికారంలో ఉన్నారు) మధ్య అది ఇంత స్పష్టంగా కనిపించలేదు' అని మంత్రి మాట్లాడారు. చైనా స్థిరమైన ఎదుగుదలను ఆయన ప్రస్తావించారు. ఐరోపాలో నెలకొన్న ఆర్థిక అనిశ్చిత పరిస్థితులను వివరించారు.

## ఎన్‌కౌంటర్‌లో ఉగ్రవాది హతం

శ్రీనగర్ : చీనాబ్‌లోయలోని కిష్త్వార్ జిల్లాలో గుర్తుతెలియని ఉగ్రవాది మరణించినట్లు అధికారులు శుక్రవారం ప్రకటించారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ మూడవ రోజుకి చేరుకున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు ఒక ఉగ్రవాది మరణించారని, ప్రతికూల భూభాగం, వాతావరణం ఉన్నప్పటికీ భద్రతాదళాలు ఆపరేషన్ చేపడుతున్నారని లోయ ఇంచార్జ్, ఆర్మీ వైట్ కార్ప్స్ ప్రతినిధి తెలిపారు. ఏప్రిల్ 9న కిష్త్వార్‌లోని ఛత్రు ఎగువ ప్రాంతంలో ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో పోలీసులతో కలిసి సంయుక్తంగా గాలిస్తుండగా, కాల్పులు ప్రారంభమయ్యాయని అన్నారు. జమ్మూలోని ఉధంపూర్‌లో మరో ఎన్‌కౌంటర్ జరిగిందని సీనియర్ అధికారి తెలిపారు. ఈ ఏడాది జమ్మూలో ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగాయని అన్నారు. మార్చిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు పోలీసులు, ఇద్దరు ఉగ్రవాదులు మరణించారని అన్నారు.

## ఒఎంఆర్ షీట్లను విడుదల చేయండి

బెంగాల్‌లో ఉద్యోగాలు కోల్పోయిన ఉపాధ్యాయులు డిమాండ్

కరుణమోయి నుంచి ఎస్‌ఎస్‌సి కార్యాలయం ఆచార్య సదన్ వరకు ర్యాలీ





కోల్‌కతా : కోల్‌కతా వీధుల్లో శుక్రవారం సామూహిక ఆందోళనల దృశ్యాలు తిరిగి పునరావృతమయ్యాయి. ఆర్‌జి కార్ ఆసుపత్రిలో జరిగిన దారుణమైన అత్యాచార, హత్యపై నిరసనలు నాడు ప్రతిధ్వనించగా, ఈసారి సుప్రీంకోర్టు తీర్పు తర్వాత ఉద్యోగాలు కోల్పోయిన వేలాది మంది ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది వీధుల్లోకి వచ్చి తమ గళాన్ని వినిపించారు. సాల్ట్ లేక్ మార్గంలో ప్రదర్శనకారులు ర్యాలీ చేస్తూ 'మాకు న్యాయం కావాలి' అంటూ నినదించారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఉద్యోగాలు ఆగ్రహం కట్టలు తెచ్చుకుంది. వారిలో తీవ్ర నిరాసక్తత కనిపించింది. 2016 ఎస్‌ఎస్‌సి పరీక్షలకు హాజరైన నిజమైన అభ్యర్థులను గుర్తించడానికి 22 లక్షల ఆప్టికల్ మార్క్ రికగ్నిషన్ (ఒఎంఆర్) షీట్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ, కరుణమోయి నుండి పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ (ఎస్‌ఎస్‌సి) కార్యాలయం ఆచార్య సదన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా విఫలమైందని, కళంకితమైందని తేల్చిన తర్వాత మొత్తం ప్యానెల్‌ను రద్దు చేయాలని సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. కాగా, పునః నియామకం కోరుతూ ప్లకార్డులు చేతపట్టి, నిరసనకారులతో కలిసి వివిధ పౌర సంఘాల సంస్థల సభ్యులు సంఘీభావం ప్రకటించారు. అర్హులైన ఉపాధ్యాయులను వేరు చేయడానికి ఎస్‌ఎస్‌సి ఒఎంఆర్ షీట్ల కాపీలను విడుదల చేయాలని ఒక ప్రదర్శనకారుడు డిమాండ్ చేశారు. అయితే గతంలోనే కమిషన్ ఒఎంఆర్ షీట్లు,డిజిటల్ కాపీలు తమ వద్ద లేవని కలకత్తా హైకోర్టు, సుప్రీంకోర్టుకు చెప్పింది. అవి ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఉద్యోగాలు కోల్పోయిన ఉపాధ్యాయుల ప్రతినిధులు, రాష్ట్ర విద్యా మంత్రి బ్రాత్య బసు మధ్య జరగనున్న కీలకమైన సమావేశం ఫలితం కోసం నిరసనకారులు రోడ్డుపై గుమిగూడి ఆసక్తిగా ఎదురు చూశారు. ఈ ప్రతిష్టంభనకు పరస్పరం అంగీకరించే పరిష్కారం కనుగొనే వరకు తాము వీధులను వదిలి వెళ్ళమని భీష్మించుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన అభ్యర్థులను తిరిగి అదే బ్రాకెట్‌లో చేర్చి, మోసపూరిత మార్గాల ద్వారా ఉద్యోగం పొందిన కళంకిత అభ్యర్థులతో శిక్షించకపోతే ఈ ఆందోళన ఇక్కడి నుండి ఊపందుకుంటుందని హెచ్చరించారు. ఆందోళన అదుపు తప్పకుండా ఆపడానికి ఎస్‌ఎస్‌సి కార్యాలయం వద్ద పోలీసులు, ఆర్‌ఎఎఫ్ సిబ్బందిని పెద్ద సంఖ్యలో మోహరించారు. ఈ వారం ప్రారంభంలో ఉద్యోగాలు కోల్పోయిన ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ బెంగాల్ ప్రభుత్వం త్వరలో సుప్రీంకోర్టు ముందు వివరణ పిటిషన్‌ను వేస్తుందని ప్రకటించారు. మరోవైపు దక్షిణ కోల్‌కతాలోని కస్బాలోని జిల్లా ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కార్యాలయంలో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులపై పోలీసు చర్య కారణంగా శుక్రవారం నిరసనలు మరింత ఊపందుకున్నాయి. యూనిఫాంలో ఉన్న వ్యక్తులు ఆందోళనకారులపై లాఠీ ఛార్జ్ చేయడం, వారిపై దాడి, కాళ్లతో తన్నడం వంటి దృశ్యాలు కూడా వైరల్ అయ్యాయి. కస్బాలో నిరసనకారులను కాలుతో తన్నిన పోలీసు అధికారికి ఇప్పుడు వారిపై నమోదైన కేసులను దర్యాప్తు చేసే బాధ్యత అప్పగించారని ఉపాధ్యాయులు మండిపడ్డారు. ఇటువంటి దర్యాప్తు నుండి మనం ఏమి ఆశించగలం? ఏ నాగరిక సమాజంలోనూ నిందితుడు బాధితులను దర్యాప్తు చేయడు అని ఒక నిరసనకారులు ఆవేదన వ్యక్తం చేశారు.

## కుటుంబ ప్రయోజనాలే ప్రతిపక్షాలకు ముఖ్యం



వారణాసి: ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకు సాగుతోం దని అన్నారు. ఎన్‌డిఎ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభి వృద్ధే ధ్యేయంగా పని చేస్తు న్నారని పేర్కొన్నారు. పూలే దంప తులను ఆదర్శంగా తీసుకొని తాము మహి ళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు. ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ – పరివార్ కా వికాస్' (కుటుంబంతో కలిసి.. కుటుంబం కోసం) అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్ కా సాథ్..సబ్ కా వికాస్' (అందరితో కలిసి..అందరి కోసం) నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు. గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని పేర్కొన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు.

## వారణాసిలో అత్యాచారంపై మోదీ ఆరా

### నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశం

వారణాసి : ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మోదీ శుక్రవారం వారణాసిలో పర్యటించారు. ఉదయం అక్కడ ల్యాండ కాగానే ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజనల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. కాగా వారణాసి పర్యటనలో భాగంగా జరిగిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాశీ నాది..నేను కాశీకి చెందినవాడిని అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. వారణాసి మోదీ సొంత నియోజకవర్గం. 2014 నుంచి ఇప్పటివరకు మూడుసార్లు అక్కడి నుంచి విజయం సాధించారు.

## కమీషన్ అడిగితే.. లోకాయుక్తకు ఫిర్యాదు చేయండి

### కర్నాటక డిప్యూటీ సిఎం శివకుమార్



బెంగళూరు : బిల్లులు చెల్లించేందుకు ఎవరైనా కమీషన్ డిమాండ్ చేస్తే లోకాయుక్తకు ఫిర్యాదు చేయాలని కర్నాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ కాంట్రాక్టర్లకు సూచించారు. గత బిజెపి ప్రభుత్వ హయాంలో కంటే ఇప్పుడు కమీషన్లు పెద్ద ఇబ్బందిగా మారాయని కర్నాటక కాంట్రాక్టర్ల సంఘం (కెఎస్‌సిఎ) ఆరోపించిన నేపథ్యంలో ఆయన స్పందించారు. డిప్యూటీ సీఎం శివకుమార్, మరో ఇద్దరు సీనియర్ మంత్రుల కార్యాలయాల్లో అవినీతి మితిమీరిపోయిందని కాంట్రాక్టర్ల సంఘం గురువారం సంచలన ఆరోపణలు ఆరోపించింది. మంత్రుల కార్యాలయాల్లో బ్రోకర్లు కిక్కిరిసిపోయి ఉంటారని.. మైనర్ ఇరిగేషన్ మంత్రి ఎన్‌ఎస్ బోస్‌రాజు తనయుడు రవి బోస్‌రాజు లావాదేవీలన్నీ తానే జరుపుతారని, ప్రజా పనుల శాఖ మంత్రి సతీశ్ జార్కిహోళి బంధువు ఒకరు శాఖాపరమైన వ్యవహారాల్లో తలదూరుస్తారని ఆరోపించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఆవరణలో డికె విలేకరులతో మాట్లాడుతూ ఆరోపణలను శివకుమార్ ఖండించారు. తనతో పాటు మంత్రులపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. బిల్లులు చెల్లించేందుకు కాంట్రాక్టర్ల నుంచి ఎవరైనా కమీషన్ అడిగి ఉంటే లోకాయుక్తకు ఫిర్యాదు చేయాలన్నారు. కాంట్రాక్టర్లు బిల్లుల కోసం ఎందుకు మంత్రిని అడగాలని ప్రశ్నించారు. వారికి (కాంటాక్టర్లకు) శాఖ బడ్జెట్ తెలియదా? గ్రాంట్ లేనప్పుడు వారు కాంట్రాక్టును ఎలా తీసుకున్నారు? అంటూ ప్రశ్నించారు. బిజెపి హయాంలో తన శాఖ మాత్రమే రూ.లక్ష కోట్లకుపైగా విలువైన కాంట్రాక్టులను ఇచ్చిందని.. ఈ కాంట్రాక్టులకు బిల్లులు చెల్లించమని ఎమ్మెల్యేలు అడుగుతున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలో అసెంబ్లీ ఎన్నికలకు ఏడాది ముందు తాను కాంట్రాక్టర్లను హెచ్చరించానని ఆయన అన్నారు. నిధులు లేకుండా ఏ పని చేయవద్దని హెచ్చరించినా మాన వినలేదని.. ఇప్పుడు రాజకీయ నేతల వద్దకు వస్తున్నారన్నారు.

## విద్యుత్ బిల్లులు చెల్లించని కంగన



సిమ్లా: బాలీవుడ్ నటి, బీజేపీ ఎంపీ కంగనా రణావత్ రెండు నెలల విద్యుత్ బకాయిలు చెల్లించలేదని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ బోర్డు (హెచ్‌పీఎస్‌ఈబీ) స్పష్టం చేసింది. రెండు నెలల విద్యుత్ బకాయిల మొత్తం రూ.90,384 ఉందని తెలిపింది. మేడమ్ బిల్లులు చెల్లించకపోగా... రాష్ట్ర ప్రభుత్వాన్ని దూషించారని రాష్ట్ర పీడబ్ల్యూడీ మంత్రి విక్రమాదిత్య సింగ్ మండిపడ్డారు. మనాలిలోని తన ఖాళీ నివాసానికి నెలకు లక్ష రూపాయల విద్యుత్ బిల్లు వచ్చిందని ఇటీవల మండిలో నిర్వహించిన బహిరంగ సభలో కంగన ఆరోపించిన సంగతి తెలిసిందే. మేడమ్ విద్యుత్ బిల్లులు కట్టరని, బహిరంగవేదికలపై ప్రభుత్వాన్ని దూషిస్తారని మంత్రి తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో పేర్కొన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలలకు చెందిన బిల్లులు రూ.90,384 అని, వాటిలో గతంలో రూ.32,287 కూడా ఉన్నాయని హెచ్‌పీఎస్‌ఈబీ విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. మనాలిలోని సిమ్సా గ్రామంలో కంగనా రణావత్ నివాసంలో ఆమె పేరు మీద 100000838073 నెంబర్ కింద విద్యుత్ కనెక్షన్ ఉందని తెలిపింది. విద్యుత్ కనెక్టెడ్‌లోడ్ 94.82 కేడబ్ల్యూ అని, సాధారణ నివాస సగటు విద్యుత్ లోడ్ కన్నా 1500 శాతం ఎక్కువని పేర్కొంది. అక్టోబర్, డిసెంబర్ వరకు కంగన బిల్లులు సకాలంలో చెల్లించలేదని ఆ ప్రకటనలో తెలిపింది.

## ఎన్‌ఐఏ దర్యాప్తునకు ముంబై పోలీసుల సహకారం:ఫడ్నవిస్





ముంబై: ముంబై ఉగ్రదాడి కుట్రలో ఒకడైన తహవ్వుర్ రాణాను అమెరికా నుంచి భారత్ తీసుకురావడం, ఎన్‌ఐఏ నేతత్వంలో దర్యాప్తు జరుపుతుండటంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ శుక్రవారం స్పందించారు. దర్యాప్తు విషయంలో ఎన్‌ఐఏకు ముంబై పోలీసులు సహకరిస్తారని రాష్ట్ర హోం మంత్రిగా కూడా ఉన్న ఫడ్నవిస్ చెప్పారు. రాణాను ఢిల్లీ నుంచి ముంబై తీసుకువస్తారా అని అడగగా... దానిపై ఎన్‌ఐఏ నిర్ణయిం తీసుకుంటుందని సీఎం జవాబిచ్చారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, ఎన్‌ఐఏ కలిసి రాణాను ఎక్కడికి తీసుకువెళ్లాలనే దానిపై నిర్ణయం తీసుకుంటారని చెప్పారు. ఎన్‌ఏఐకు అన్ని విధాలా సహకరించేందుకు ముంబై పోలీసులు సిద్ధంగా ఉన్నారని, అవసరమనుకుంటే ముంబై పోలీసులు ఎన్‌ఐఏను సంప్రదిస్తారని చెప్పారు. రాణాను విజయవంతంగా భారత్‌కు తీసుకువచ్చి దేశ న్యాయవ్యవస్థ ముందు నిలబెట్టిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఫడ్నవిస్ ప్రశంసించారు. నవంబర్ 2008లో జరిగిన ముంబై ఉగ్రదాడుల్లో తమ కుటుంబాలను కోల్పోయిన ముంబై ప్రజల తరపున ప్రధానికి కతజ్ఞతలు తెలిపారు. ఉగ్రదాడుల తర్వాత ముంబై క్రైం బ్రాంచ్ పోలీసులు తొలుత విచారణ చేపట్టారు. తొలి ఛార్జిషీటు దాఖలు చేశారు. ఆ తర్వాత ఎన్‌ఐఏ రంగలోకి దిగి... దర్యాప్తును తమ అధీనంలోకి తీసుకుంది.



# జనరల్
STATE & REGIONAL NEWS

## తత్కాల్ టికెట్ బుకింగ్స్ మార్పులు

15 నుంచి అమలులోకి..

ఒక తత్కాల్ బుకింగ్ కింద గరిష్టంగా 4టికెట్స్ మాత్రమే

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తాత్కాల్ టికెట్ బుకింగ్స్‌పై ఐఆర్‌సిటిసి కొత్త నిబంధనలను వెల్లడించింది. ఈ కొత్త నిబంధనలు ఈ నెల 15 నుంచి అమలులోకి వస్తాయి. కొత్త నిబంధనల ప్రకారం ఒక తాత్కాల్ బుకింగ కింద గరిష్టంగా నాలుగు టికెట్స్ మాత్రమే బుక్ చేసుకోడానికి వీలు కల్పించారు. తత్కాల్ టికెట్లు రైలు ప్రయాణ తేదీకి ఒక రోజు ముందు లభిస్తాయి. ఏసీ తరగతులకైతే ప్రతి రోజు ఉదయం 10గంటలకు, నాన్ ఏసీ క్లాస్ లకైతే ఉదయం 11 గంటలకు బుకింగ్ మొదలవుతుంది. ఈ విధానంలో లక్షలాది మంది ప్రయాణికులు ప్రయోజనం పొందుతున్నారు. తత్కాల్ సిస్టం ఏజెంట్ దుర్వినియోగం, సాంకేతిక లోపాలు, డిమాండ్ సరఫరా అంతరాయాల కారణంగా పలు సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ నేపథ్యం లోనే ఐఆర్ సిటిసి టికెట్ బుకింగ్ టైమింగ్, క్యాన్సిలేషన్ విధానం, చెల్లింపు విధానం సహా పలు అంశాల్లో మార్పులు చేసింది.



## బిసిలంతా సంయుక్తంగా పోరాడాలి

రాష్ట్ర బిసి హక్కుల సాధన సమితి ఉపాధ్యక్షులు సిహెచ్ దశరథ

**ప్రజాపక్షం/కాప్రా :** జనగణనలో కులగణన దేశ వ్యాప్తంగా కేంద్ర చేపట్టే వరకు ఒత్తిడి తెచ్చేలా బిసిలంతా సంయుక్తంగా పోరాడే సమయం ఆసన్నమైందని రాష్ట్ర బిసి హక్కుల సాధన సమితి ఉపాధ్యక్షులు సిహెచ్ దశరథ అన్నారు. శుక్రవారం ఈసిఐఎల్‌లోని నీలం రాజశేఖరరెడ్డి భవన్‌లో బిసి హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా ఆధ్వర్యంలో ఎ.బాపురాజ్ అధ్యక్షతన రౌండ్ టేండ్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న దశరథ్ మాట్లాడుతూ గత ఆరేళ్లుగా బిసిలు అనేక పోరాటాల ఫలితమే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిసి రిజర్వేషన్ బిల్లు అని, అదే విధంగా ఈ విషయంమై కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర అవలంబించే బిసిల వ్యతిరేక విధానలను రూపుమాపేందుకు కదిలి రావాలన్నారు. మల్కాజిగరి సిపిఐ కార్యదర్శి డిజి సాయిలు గౌడ్ మాట్లాడుతూ బిసి యువతకు చేతి వృత్తుల పనుల్లో జీవనోపాధి ఏర్పాటు చేసుకొనేందుకు రూ.పది లక్షలు ఆర్థిక సాయం అందించాలన్నారు. బిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దామోదర్‌రెడ్డి, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి జె.లక్ష్మి , బిసి హక్కుల సాధన సమితి నాయకులు ప్రమీల, మహాలక్ష్మి , ఆర్. గిరిజా కృష్ణమూర్తి, రైతు సంఘం నాయకులు ఎన్ నర్సింలు, డి.జంగయ్య, ఏఐటియుసి నేతలు శ్రీనివాస్, పి.సత్యనారాయణ, వెంకటేష్ చారి, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు ప్రారంభించాలి

అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి :** జిల్లాలోని 13 కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని, దీనికి సంబంధించిన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని రైస్ మిల్లు యజమానులతో జిల్లా పౌర సరఫరా మేనేజర్ సుగుణబాయి, వ్యవసాయ విస్తరణ అధకారి చంద్రకళలతో కల్సి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు వడ్లను తడి, తాలు, మరియు దుమ్ము లేకుండా తూర్పార బట్టి, ఆరబెట్టి ధాన్యాన్ని తీసుకొని వచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. వరి కోత సమయంలో వరి మార్పిడి యంత్రాల వారితో మాట్లాడి క్రమపద్ధతిలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు వచ్చేలా చూసుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ధాన్యాన్ని జిల్లాలోని రైస్ మిల్లు యజమానులు ఎట్టి పరిస్థితుల్లోనూ కొనుగోలు చేయకుండా చూడాలన్నారు. రైస్ మిల్లుల యజమానులను సన్న వడ్ల దిగుమతుల సమయంలో తగు జాగ్రత్తలు పాటించి వాటిని ప్రత్యేకంగా లాట్లు వేసి ప్రత్యేకంగా రిజిస్టర్లు నిర్వహించాలన్నారు.




## రూ.80లక్షల విలువైన హాషిష్ ఆయిల్ స్వాధీనం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి తెలంగాణాకు గుట్టుచప్పుడు కాకుండా రూ.80లక్షల విలువైన హాషిష్ ఆయిల్ తరలిస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర నిందుతులను రాచకొండ పోలీసులు పట్టుకొన్నారు. వీరి నుండి 4 కిలోల హాషిష్ ఆయిల్, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనకాపల్లి జిల్లా గబ్బాడ గ్రామానికి చెందిన పెట్ల శేఖర్ (25), అనిమి రెడ్డి దుర్గారావు (25)లు అరెస్టయిన వారిలో ఉన్నారు. రైలులో శుక్రవారం ఉదయం భువనగిరి రైల్వే స్టేషన్ చేరుకొన్నారు. ఈ విషయంపై సమాచారం అందుకొన్న ఎస్ఓటి మల్కాజిగిరి, భువనగిరి పోలీసులు సంయుక్తంగా దాడి చేసి వారిద్దరిని అదుపులోకి తీసుకొని వారి నుండి హాషిష్ ఆయిల్ స్వాధీనం చేసుకొన్నామని కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. 200కిలోల నిషేధిత గంజా తయారీ కోసం 4కిలోల హాషిష్ ఆయల్ తయారు చేసి అమ్ముతారని విచారణలో తెల్సిందని ఆయన తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి సరఫరా చేయటం కానీ తీసుకోవటం కానీ చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయన్నారు. భువనగిరి డిసిపి అంక్షాంస్ యాదవ్ , ఎస్ఓటి మల్కాజిగిరి అదనపు డిసిపి రమణారెడ్డి, ఎస్ఓటి1 ఎసిపి అంజయ్య, సిఐ చంద్రశేఖర రెడ్డి,ఎస్సై వాసుదేవ్, భువనగిరి ఇనస్పెక్టర్ సంతోష్ కుమార్‌లు హాషిష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకొన్న వారిలో ఉన్నారు.

## భవనిర్మాణ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

గోడ పత్రిక విడుదల చేసిన ఎఐటియుసి

**ప్రజాపక్షం/అల్వాల్ :** భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై తెలంగాణ రాష్ట్ర భవనిర్మాణ కార్మిక సంఘం ఎఐటియుసి ఈనెల 21, 22 రెండు రోజులు శంషాబాద్ లో ఏర్పాటు చేసినటువంటి మహాసభలను జయప్రదం చేయాలని అల్వాల్ మండల భవనిర్మాణ సంఘం ఆధ్వర్యంలో గోడ పత్రికను విడుదల చేశారు. భవన నిర్మాణ జిల్లా నాయకులు వెంకటేష్ మాట్లాడుతూ, అల్వాల్ మండలంలో భవనిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న అటువంటి సమస్యల పట్ల లేబర్ చట్టాలు అమలు చేయాలని భవనంపై నుండి పడ్డటువంటి కార్మికులకు నష్టపరిహారం ఇవ్వాలని వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకొని కార్మికుల నిత్యం లేబర్ అడ్డల మీద కార్మికులకు ఉన్నటువంటి సమస్యలు మరుగుదొడ్లు ఉండడానికి షెల్టర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప ప్రధాన కార్యదర్శిడి జంగయ్య, ఏఐటీయూసీ నాయకులు రమేష్, సిహెచ్ మల్లేష్, సంతోష్, సిద్దు, భీమయ్య పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో సమూలమైన మార్పు

అన్ని నమ్మిన గొప్ప అదర్శవంతడు జ్యోతిబాపూలే : సిపిఐ



**ప్రజాపక్షం/ హైదరాబాద్ :** చదువు ద్వారా మాత్రమే సమాజంలో సమూలమైన మార్పులు వస్తుందని నమ్మిన గొప్ప ఆదర్శవంతులు జ్యోతిభా పూలే అని సిపిఐ నాయకులు కొనియాడారు. అనాడే అనేక పాఠశాలలను నెలకొల్పి ముఖ్యంగా మహిళలకు విద్యాబుద్ధులు నేర్పించి భారతదేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చిన గొప్ప మహానీయులుని వారు నివాళ్లు అర్పించారు. మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సత్యనారాయణరెడ్డి భవన్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి శ్రామిక మహిళా ఫోరం రాష్ట్ర కన్వీనర్ ప్రేమ్ పావని, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.ఛాయాదేవి, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, స్టాలిన్ పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ప్రేమ్ పావని మాట్లాడుతూ ఆనాడు దేశంలో కొనసాగుతున్న ఆధిపత్య రాజకీయాలను ప్రశ్నిస్తూ జ్యోతిభా పూలే స్వయంగా తన సతీమణి సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పి చదువుకు, జ్ఞానానికి దూరంగా ఉన్న మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలు నెలకొల్పి వారి జీవితాలలో వెలుగులు నింపిన మహానీయుడన్నారు. భూస్వామ్య వ్యవస్థకు గ్రామాలలో కొనసాగుతున్న అణచివేతకు వ్యతిరేకంగా పీడిత వర్గాలను ఐక్యం చేసి కుల వ్యవస్థను దిక్కరించిన యోధుడు మహాత్మా జ్యోతిరావు అని ఆయన్ని ఆధిపత్య వర్గాలు అంతమొందించడానికి అనేక ప్రయత్నం చేసినా వాటిని లెక్కచేయకుండా ఆత్మస్థైర్యంతో నిలబడ్డ ధైర్యశాలి పూలే ప్రేమ్ పావని నివాళ్లు అర్పించారు. ఎస్.ఛాయాదేవి మాట్లాడుతూ ఆధిపత్య బ్రాహ్మణీయ భావజాల కుట్రలకు బలైన ఛత్రపతి శివాజీ చరిత్రను వెలికి తీసిన మహానీయులు జ్యోతిరావు పూలే అన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం శివాజీ, శంబాజీ ల చరిత్రను వక్రీకరిస్తూ నేటి తరానికి ఒక మత విద్వేష రాజకీయాలకు ప్రతీకగా చూపిస్తున్నారని, వాస్తవ చరిత్రలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు.నేడు దేశంలో సంఘ పరివార్ శక్తులు చేస్తున్న సాంస్కృతిక ఫాసిజం ని ఓడించడానికి ఈ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం తమ జీవితాలు త్యాగాలు చేసిన నాయకుల చరిత్రను నేటి తరానికి అందించటమే మన ముందున్న కర్తవ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పడాల నళిని, బొడ్డుపల్లి కిషన్, కౌన్సిల్ సభ్యులు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆరుట్ల రాజ్ కుమార్, జేరిపోతుల కుమార్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు చెట్టు కింది శ్రీనివాస్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చైతన్య,ఎఐవైఎఫ్ జిల్లానాయకులు కళ్యాణ్ , విద్యార్థి నాయకులు అనిల్,అరుణ్,వంశి,కార్మిక నాయకులు రాము, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు జ్యోతిబా ఫూలే

డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కులవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహాయోధుడు మహాత్మా జ్యోతిబా ఫూలే అని దళిత హక్కుల పోరాట సమితి( డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ అన్నారు. మహాత్మా జ్యోతిబా ఫూలే 198 జయంతి సందర్భంగా డిహెచ్‌పిఎస్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ సత్యనారాయణ రెడ్డి భవన్‌లో శుక్రవారం జ్యోతిబా ఫూలే చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ బడుగు, బలహీన, పీడిత వర్గాలకు అండగా నిలిచిన పోరాట యోధుడని కొనియడారు. సమాజంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు ఉండాలని పోరాటం చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి జేర్రుపోతుల కుమార స్వామి తదితరలు పాల్గొన్నారు.



## నేడు హనుమాన్ జయంతి శోభాయాత్ర

భారీ పోలీసు బందోబస్తు

ట్రాఫిక్ ఆంక్షలు – మద్యం షాపులు బంద్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హనుమాన్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో శనివారం తలపెట్టిన శోభాయాత్రకు పోలీసులు గట్టిపోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పోలీసు కమిషనర్ సివి ఆనంద్ తెలిపారు. ఈ బందోబస్తులో సుమారు 5000మంది పోలీసులు విధులు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో హనుమాన్ శోభాయాత్ర జరిగే మార్గంలో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు.

**హనుమాన్ శోభాయాత్ర రూట్ మ్యాప్ ఇదే..** గౌలిగూడ, పుత్లిబౌలి క్రాస్ రోడ్స్, ఆంధ్రా బ్యాంక్ క్రాస్ రోడ్స్, కోఠి, సుల్తాన్ బజార్ క్రాస్ రోడ్స్, రామ్కోఠి క్రాస్ రోడ్స్, కాచిగూడ క్రాస్ రోడ్స్, నారాయణగూడ వైఎంసీఏ, చిక్కడపల్లి క్రాస్ రోడ్స్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, అశోక్ నగర్, గాంధీ నగర్ బ్యాక్ సైడ్ వైశ్రాయ్ హోటల్, ప్రాగా టూల్స్, కవాడిగూడ, సీజీవో టవర్స్, బన్సీలాల్పేట రోడ్డు, బైబిల్ హౌస్, సిటీలైట్ హోటల్, బాటా షోరూమ్, ఉజ్జయిని మహంకాళి టెంపుల్, ఓల్ రామ్గోపాల్పేట్ రోడ్, పారడైజ్ క్రాస్ రోడ్స్, సీటీవో జంక్షన్, లీ రాయల్ ప్యాలెస్, బ్రూక్ బాండ్, ఇంపీరియల్ గార్డెన్, మస్తాన్ కేఫ్ మీదుగా తాడ్బండ్లోని శ్రీ హనుమాన్ టెంపుల్ వద్దకు శోభాయాత్ర కొనసాగనుంది.

**ట్రాఫిక్ ఆంక్షలు..** ఈ మార్గంలో వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాక మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. లక్డీకాపూల్ నుంచి సికింద్రాబాద్ స్టేషన్, ఉప్పల్ వైపు వెళ్లే వాహనదారులు వీవీ స్టాచ్యూ, సోమాజిగూడ, గ్రీన్ ల్యాండ్స్, బేగంపేట్ ఫ్లై ఓవర్, ప్రకాశ్ నగర్ ఫ్లై ఓవర్, పారడైస్ ఫ్లై ఓవర్ మీదుగా సికింద్రాబాద్ స్టేషన్ చేరుకోవాలని సూచించారు.

## జాతీయ స్థాయిలో ఒకే తాటిపైకి అగ్నిమాపక సేవలు

కేంద్ర ఫైర్ డిజి వివేక్ శ్రీవాస్తవ




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జాతీయ స్థాయిలో అన్ని అగ్నిమాపక సేవలను కనెక్ట్ చేయడానికి ' ఫైర్ సర్వీస్ ఆపరేషన్ ఉమ్మడి వేధిక' బుక్‌ను ఫైర్ సర్వీసెస్, సివిల్ డిఫెన్స్, హోంగార్డ్స్ డిజి వివేక్ శ్రీవాస్తవ శుక్రవారం విడుదల చేశారు. హైదరాబాద్‌లో ఈ నెల 9 నుంచి జరుగుతున్న 45వ స్టాండింగ్ ఫైర్ అడ్వైజరీ కౌన్సిల్ 2025 (ఎస్ఎఫ్ఎసి) సమావేశాలు శుక్రవారం ముగిసాయి. ఈ సందర్భంగా సమావేశాలకు హాజరైన ఆయా రాష్ట్రాల ఫైర్ ఉన్నతాధికారులను ఉద్దేశించి వివేక్ శ్రీవాస్తవ మాట్లాడుతూ..ఆల్ ఇండియా ఫైర్ స్పోర్ట్స్ కంట్రోల్ బోర్డ్ (ఎఐఎఫ్ఎస్‌సిబి) ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు.ఈ సమావేశాల్లో ఎత్తైన భవనాల్లో థర్డ్‌పార్టీ ఆడిట్ , అగ్నిమాపక ఎన్ఓసి కన్సల్టెంట్ల కోసం నిబంధనలు కూడా రూపొందించడం జరిగిందన్నారు.పార్కింగ్ సమస్యలు, పెరుగుతున్న వాణిజ్య భవనాల సంఖ్యపై కూడా కూలంకశంగా చర్చించడం జరిగిందన్నారు. జాతీయ స్థాయిలో అన్ని అగ్నిమాపక సేవలను అనుసంధానించడానికి ఉమ్మడి వేదికపై కమిటి వేయనున్నట్లు తెలిపారు. తెలంగాణ ఫైర్ డిజాస్టర్ రెస్పాన్స్ ఎమర్జెన్సీ అండ్ సివిల్ డిఫెన్స్ డిపార్ట్మెంట్ అనుసరించిన ఆన్లైన్ డిఎస్ఆర్ విజయవంతమైన మోడల్‌ను జాతీయ స్థాయిలో కూడా అనుసరించాలని నిర్ణయించామన్నారు.ఈ సమావేశంలో తెలంగాణ ఫైర్ డిజి వై.నాగిరెడ్డితో పాటు ఆయా రాష్ట్రాలకు చెందిన ఫైర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## పైగా ల్యాండ్స్‌పై బోగస్ కోర్టు ఆర్డర్

సిట్ దర్యాప్తునకు హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్ :** శంషాబాద్ లోని పైగా భూములపై యధాతథస్థితి కొనసాగించాలంటూ గతంలో తామిచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు శుక్రవారం మరోసారి పొడిగించింది. ఈ భూముల విషయంలో హైకోర్టు ఇవ్వకపోయినప్పటికీ ఉత్తర్వులు ఇచ్చినట్లుగా కొందరు తప్పుడు ఆర్డర్ కాపీలను తయారు చేశారనే విషయాన్ని హైకోర్టు గుర్తించింది. ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేయాలని హైకోర్టు రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ వ్యవహారంపై త్వరగా విచారణ జరిగేలా సిట్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ టి వినోద్ కుమార్, జస్టిస్ పి శ్రీసుధలతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో సర్వే నెం 611 నుంచి 664, 720,721, 724 నుంచి 732, 775లో సుమారు 100 ఎకరాల వరకు ఉన్న పైగా భూములపై హక్కులపై మహమ్మద్ తాహెర్ ఖాన్‌కు అనుకూలంగా సివిల్ కోర్టు ఇచ్చిన ఆదేశాలపై హెచ్ఎండీఏ అప్పీల్ చేసింది. దీనిని బెంచ్ విచారించింది. ఈ వివాదంపై అప్పటికే కోర్టులో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుకు సంబంధించి తప్పుడు కోర్డు ఆర్డర్ సృష్టించారనే విషయాన్ని హైకోర్టు గుర్తించింది. జస్టిస్ ఎస్.డి పట్నాయక్ 1988లో డిసెంబర్‌లో హైకోర్టు న్యాయమూర్తి అయితే, అంతుకు ముందే ఆదే ఏడాది ఏప్రిల్‌లో పైగా భూములపై ఆర్డర్ ఇచ్చినట్లుగా తప్పుడు ఉత్తర్వులను సృష్టించిన బాగోతంపై పైవిధంగా ఉత్తర్వులు ఉత్తర్వులు జారీ చేసింది.

## ఉద్యోగ నియామక నోటిఫికేషన్ రూల్స్ మార్చడానికి వీల్లేదు

ఎన్ఐపిహెచ్ఎం ఎడి పోస్టు భర్తీపై హైకోర్టు

**హైదరాబాద్ :** నోటిఫికేషన్‌లోని రూల్స్ ప్రకారమే నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్మెంట్ (ఎన్ఐపిహెచ్ఎం) అసిస్టెంట్ డైరెక్టర్ పోస్ట్ నియామకం ఉండాలని అధికారులకు హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నోటిఫికేషన్ ఇచ్చాక అందులోని నిబంధనలను మార్పు చేయడానికి వీల్లేదని స్పష్టం చేసింది. నోటిఫికేషన్ ప్రకారం అర్హతలు సాదించిన తనను కాకుండా అదనపు అర్హతలు చేర్చడం ద్వారా మరొకరిని అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమించారంటూ ఎన్. లావణ్య దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలో విచారించిన సింగిల్ జడ్జి ఇచ్చిన తీర్పును ఆమె అప్పీల్ దాఖలు చేశారు. ఆమె దరఖాస్తును తిరిగి పరిశీలన చేయాలన్న సింగిల్ జడ్జి ఉత్తర్వులను రద్దు చేయాలనే అప్పీల్‌ను యాక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ యారా రేణుకలతో కూడిన ధర్మాసనం విచారించింది. సీనియర్ లాయర్ కె. లక్ష్మీనరసింహ వాదిస్తూ, నోటిఫికేషన్‌లో నిబంధనల్లో రాత ప్రదీక్ష, పవర్ పాయింట్ ప్రజంటేషన్, ఇంటర్వ్యూ అని ఉందని, అయితే ఎంపిక కమిటీ విద్యార్హతలు, పరిశోధన ప్రచురణలు, శిక్షణ వంటి అదనపు అర్హతలని చెప్పారన్నారు. దీని ప్రకారం డాక్టర్ శ్రీలతను ఏడీగా నియమించడం నోటిఫికేషన్ రూల్స్‌కు వ్యతిరేకమన్నారు. వాదనల తర్వాత ధర్మాసనం, నోటిఫికేషన్ రూల్స్ ప్రకారమే ఎంపిక ప్రక్రియ ఉండాలని తేల్చి చెప్పింది. నిబంధనలకు విరుద్ధంగా ఎంపికైన శ్రీలత ఏవిధమైన హక్కులను కోరేందుకు వీల్లేదని స్పష్టం చేసింది.



## ఎంఎల్‌సి కవిత పోరాటానికి సిపిఐ(ఎం) మద్దతు

**ప్రజాపక్షం / హైదరాబాద్ :** పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు చేయాలనే తెలంగాణ జాగృతి, ఎంఎల్‌సి కవిత పోరాటానికి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని సిపిఐ(ఎం) జాన్ వెస్లీ ప్రకటించారు. మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మింట్ కాంపౌండ్ వద్ద పూలే విగ్రహానికి బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె హైదరాబాద్ ఆర్‌టిసి క్రాస్ రోడ్స్‌లోని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యాలయానికి వెళ్ళి అసెంబ్లీ ఆవరణలో పూలే విగ్రహం ఏర్పాటుకు సిపిఐ(ఎం) మద్దతు కోరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్, సిపిఐ(ఎం) నాయకుల మధ్య చర్చలు జరిగాయి. అనంతరం జాన్ వెస్లీ మాట్లాడుతూ కుల అసమానతలను నిర్మూలించకుండా దేశం అభివృద్ధిలో ముందుకు వెళ్లదని, కుల అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పూలే విగ్రహం అసెంబ్లీలో ఏర్పాటు చేయాల్సిందేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన వివరాలను బహిర్గతం చేయాలని, దేశవ్యాప్తంగా కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ బహుజనుల సాధికారతకు ప్రతీకగా పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ప్రతిష్టించాలన్నారు. పూలే విగ్రహాన్ని ఏర్పాటు సాధనకు అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల మద్దతు కూడగట్టామన్నారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలుతో తొమ్మిది రాష్ట్రాల్లో 50 శాతానికి పైగా రిజర్వేషన్లు అమలవుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును కేంద్రం ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేయాలని, తక్షణమే ప్రధానమంత్రి అపాయింట్‌మెంట్ తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్షాన్ని ఢిల్లీ తీసుకెళ్లాలని ఆమె కోరారు.

## వివాహమైన కుమార్తెకు కారుణ్య నియామకం

పరిశీలన చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

**హైదరాబాద్ :** కుమార్తె వైవాహిక స్థితిని పరిగణనలోకి తీసుకుని కారుణ్య నియామకానికి అర్హురాలు కాదని చెప్పడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు తేల్చిచెప్పింది. వివాహమైనా ఆమె అర్హురాలేనని, అయితే దీనికి వారి ఆర్థిక పరిస్థితి సహా పలు అంశాలను పరిశీంచాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. ఆ అంశాల మేరకు పిటిషనర్ దరఖాస్తును పునః పరిశీలించాలని చెప్పింది. నిబంధనల మేరకు సంబంధిత డాక్యుమెంట్లతో మళ్లీ వినతిపత్రం సమర్పించాలని పిటిషనర్‌ను ఆదేశించింది. కంచన్ బాగ్ పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్ఐగా పనిచేస్తూ యూసఫ్ మృతిచెందారు. కారుణ్య నియామకం కింద తన కుమార్తె ఫాతిమాకు ఏదైనా ఉద్యోగం ఇవ్వాలని చేసిన విజ్ఞప్తిని సీపీ నిరాకరించారంటూ యూసఫ్ భార్య షాహీన్ సుల్తానా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు విచారణ చేపట్టారు. 'షాహీన్‌కు ఇద్దరు కూతుళ్లు, ఓ కుమారుడు. కుమారుడు కెనాడా వెళ్లి తండ్రి అంత్యక్రియలకు కూడా రాలేదు. కూతురు ఫాతిమానే తల్లిని చూసుకుంటోంది. ఆర్థిక ఇబ్బందుల కారణంగా తల్లికి సరైన వైద్యం కూడా అందించలేకపోతోంది. వివాహమైనా కారుణ్య నియామకానికి అర్హురాలేనని గతంలో జార్ఖండ్ హైకోర్టు తీర్పు నిచ్చింది'అని పిటిషనర్ తరఫు న్యాయవాది చెప్పారు. 'పిటిషనర్‌కు కుమారుడు ఉన్నారు. అతను ఉద్యోగం చేస్తున్నారు. అందుకే కారుణ్య నియామక విజ్ఞప్తిని సీపీ తిరస్కరించారు. ఫాతిమా, ఆమె భర్త ఆర్థిక పరిస్థితిని షాహీన్ వెల్లడించలేదు'అని ప్రభుత్వ న్యాయవాది పేర్కొన్నారు. వాదనలు విన్న న్యాయమూర్తి.. ఆమె డాక్యుమెంట్లను పునః పరిశీలన చేసి నిబంధన మేరకు నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

## ఎస్ఆర్‌బిఎస్ రద్దు ఆరోపణలు ఖండించిన..టిజిఎస్ ఆర్‌టిసి

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఎస్ఆర్‌బిఎస్‌ను రద్దు చేస్తోందంటూ యూనియన్‌ల పేరుతో కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తున్నారని, సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేస్తున్నారని శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో టిజిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం తీవ్రంగా ఖండించింది. 'ఆర్‌టిసిని అన్ని తామై ముందుకు నడిపిస్తున్న ఉద్యోగుల సంక్షేమం విషయంలో యాజమాన్యం ఏమాత్రం రాజీపడటం లేదు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉంది. ఎలాంటి గందరగోళానికి గురికావద్దు. గతంలో మాదిరిగానే ఇప్పుడు సంస్థపై చేస్తున్న నిరాధారమైన ఆరోపణలను ఉద్యోగులు నమ్మరని విశ్వసిస్తున్నట్లు టిజిఎస్ ఆర్‌టిసి యాజమాన్యం పేర్కొంది.

## సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిబా పూలే

సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** అసమానతలు, కుల వివక్షకు వ్యతిరేకంగా ఉద్యమించిన సామాజిక విప్లవకారులు మహాత్మ జ్యోతిబా పూలే అని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా సిపిఐ ఆధ్వర్యంలో లాలాపేటలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అసమానతలు, వివక్ష, కట్టుబాట్లను బద్దలు కొట్టి వెనకబడిన వర్గాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే విద్యానే ఏకైక మార్గమని ప్రజలను చేతన్య పరిచారన్నారు. పూలే ఆలోచనలను కొనసాగిస్తూ ముందుకు తీసుకెళ్లడమే అసలైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సికింద్రాబాద్ సహాయ కార్యదర్శి కొమురెల్లి బాబు, నాగరాజు, గౌస్, రవికాంత్, హుస్సేన్ పాల్గొన్నారు.

### తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్

## అసోసియేషన్ అధ్యక్షుడిగా డాక్టర్ శ్రీనాథ్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రం లోని సీనియర్ రెసిడెంట్ డాక్టర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ సీనియర్ రెసిడెంట్ డాక్టర్స్ అసోసియేషన్‌ను (టిఎస్ఆర్‌డిఎ) ఇటీవల కొత్తగా నియమితులైన సీనియర్ రెసిడెంట్లతో పునర్వ్యవస్థీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ మెడికల్ కాలేజీల్లో నియామకాలు పూర్తయ్యాక అసోసియేషన్ను మళ్లీ క్రియాశీలంగా రూపొందించారు. ఇందులో భాగంగానే టిఎస్ఆర్‌డిఎ అధ్యక్షునిగా డాక్టర్ డి. శ్రీనాథ్ (జిఎంసి భూపాలపల్లి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యవర్గంలో ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ సి కరిషిణి (గాంధీ మెడికల్ కాలేజ్),ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్.కె.అఖిల్ (గాంధీ మెడికల్ కాలేజ్), డాక్టర్ మోతె ప్రణయ్ (రిమ్స్ ఆదిలాబాద్), డాక్టర్ అరుణ్ కుమార్ (జిఎంసి ఖమ్మం), డాక్టర్ పవన్ కల్యాణ్ (జిఎంసి నిజామాబాద్), అధికార ప్రతినిధిగా డాక్టర్ కౌశిక్ కుమార పింజరాల (జిఎంసి మహబూబ్‌నగర్ ) నియమితులయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్ మాట్లాడుతూ సీనియర్ రెసిడెంట్ల సమస్యలను ప్రభుత్వాధికారులతో సమన్వయం చేసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## బావోజి జాతర ఏర్పాట్ల పరిశీలన



**ప్రజాపక్షం/నారాయణపేట్:** నారాయణపేట్ జిల్లా కొత్త పల్లె మండలం, తిమ్మారెడ్డిపల్లిలో బావోజి జాతర సందర్భం గా జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఉత్తర్వుల మేరకు మద్దూర్ ఎస్సై విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా బావోజి దేవాలయ పరిసరాల్లో బాంబ్ స్కాడ్, పోలీస్ జాగిలాలతో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ప్రజలకు భక్తులకు ఎవరికి ఎలాంటి అనుమానాస్పద వస్తువులు కనిపించిన వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

## ఇసుక ఉచితంగా సరఫరా చేయాలి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంకు ఇబ్బంది లేకుండా ఇసుక ఉచితంగా సరఫరా చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు అన్నారు. శుక్రవారం అడ్డాకుల మండలం రాచర్ల ఇసుక డంప్ ప్రాంతాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు గనుల శాఖ ఇరిగేషన్ శాఖ అధికారులతో కలిసి సందర్శించారు. ఇసుక లభ్యత గురంచి తెలుసుకున్నారు. లబ్దిదారుల నుంచి గ్రామ పంచాయితీ కార్యదర్శి ఇందిరమ్మ ఇంటి నిర్మాణంకు అవసరమయ్యే ఇసుక సరఫరాకు తహసీల్దార్‌కు కోరిన వెంటనే తహసీల్దార్ మన ఇసుక వాహనం ద్వారా లబ్దిదారునికి సరఫరా చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్‌తో పాటు గనులశాఖ సహాయ సంచాలకులు జి.సంజయ్ కుమార్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గాంప్‌చలో కార్యక్రమంలో ఎంపి

**ప్రజాపక్షం/ఊర్కొండ :** ఊర్కొండ మండలం ముచ్చర్లపల్లి రాంరెడ్డిపల్లి , ఊర్కొండ అభివృద్ధి సంక్షేమంపై దృష్టి, ప్రజలతో మమేకం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గాంప్ చలో కార్యక్రమం పార్టీ కేంద్రకమిటి పిలుపు మేరకు ఊర్కొండ ముచ్చర్లపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాలను ఎంపి డికె అరుణ సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా రాత్రి 10గంటలవరకు పర్యటన ముందుగా ముచ్చర్లపల్లి బూత్ కమిటీ సభ్యులతో సమావేశం, స్వచ్ఛభారత్‌లో దేవాలయంలో మొక్కలు నాటే కార్యక్రమం, అంతకు ముందు రాంరెడ్డిపల్లి పశువైద్యశాలను సందర్శించారు. ఊర్కొండ మండల కేంద్రంలో బిజెపి పార్టీ నూతన కార్యాలయం, హైమాక్స్ లైట్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. గ్రామంలో నెలకొన్న సమస్యలపై ఆరా, ఫిర్యాదులు స్వీకరించారు. డికె అరుణ చేపట్టిన గాంప్ చలో ప్రోగ్రాంకు అపూర్వస్పందన వచ్చింది.

## ఆంజనేయ స్వామి దేవాలయం ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం/బిజినేపల్లి:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండల కేంద్రంలో శ్రీకృష్ణ శిలతో నిర్మించిన శ్రీశ్రీశ్రీ సిరి సంపదల భక్తాంజనేయ స్వామి ఆలయ పున ప్రతిష్టాపన, నూతన వినాయకుడు, దత్తాత్రేయ స్వామి, నవగ్రహాలు, నాగదేవతల ప్రతిష్టపనలు శుక్రవారం నుంచి 13 వరకు జరగనున్నాయని ఆలయ కమిటీ సైదులు తెలిపారు. బిజినేపల్లిలో స్వయంభుగా వెలసిన సిరిసంపదల భక్తాంజనేయ స్వామి వారికి చాలా ప్రత్యేకత ఉంది. ప్రతి రోజు సూర్యోదయం సమయంలో సూర్యకిరణాలు నేరుగా స్వామి వారి పైన పడడం ఇక్కడి ప్రత్యేకత ఆంజనేయ స్వామి ఆలయానికి ఆంజనేయ మాలధారణ వరప్రసాద్ అయ్యగారు కీర్తిశేషులు గడ్డం సత్యనారాయణ ఆలయ పునరుద్ధరణ కోసం వీరు చాలా కృషి చేశారు. వీరు ఆలయ కోసం చేసిన కృషి నేటికి ఫలించిందని, ఈ సమయంలో వారు లేకపోవడం చాలా బాధాకరమని ఆలయ కమిటీ సభ్యులు సేవలను కొనియాడారు.

## నీటి పారుదల శాఖ అధికారుల రివ్యూ మీటింగ్‌లో ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/మక్తల్ :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నీటి పారుదల శాఖ అధికారుల రివ్యూ మీటింగ్‌కు హాజరైన స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ఈ సందర్భంగా మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్నా పనులన్నీ ఈ వేసవిలో పూర్తి చేయడానికి కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించాలని అన్నారు. గతంలో కొన్ని పనులు ఇంకా పూర్తి చెయ్యలేదని గుర్తు చేశారు. కొన్ని లిఫ్ట్‌లలో మోగార్ సిస్టమ్ పని చెయ్యక రైతులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఈ రిజర్వాయర్ గేట్లు సరిగ్గా పని చెయ్యక కొంత నీరు వృధాగా పోతుందని అన్నారు. కాబట్టి ఈ సారైనా పూర్తిగా వాటి మరమ్మత్తులు చేపట్టి ఇంకో సారి ఈ తప్పుడు జరగకుండా చూడాలని అన్నారు. మరో కొన్ని రోజుల్లో వీటన్నికి పరిష్కార మార్గాలతో మళ్ళీ మీటింగ్ ఏర్పాటు చేసి, చర్చించి, సమస్యలను పరిష్కరించాలని అన్నారు. సమస్య పెద్దదైతే ఉన్నత అధికారులతో చర్చించడానికి కూడా సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ అధికారుల, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఉత్సవాలలో ఉప్పల వెంకటేష్



**ప్రజాపక్షం/కల్వకుర్తిరూరల్ :** పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో హనుమాన్ ప్రత్యేక పూజలో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పలచారిటబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాచోటి శ్రీశైలం, డిసిసిడైరెక్టర్ గంప వెంకటేష్‌గుప్తా, పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్‌రెడ్డి, కార్మిక సంఘం అధ్యక్షుడు సూర్యప్రకాష్‌రావు, ఆలయ చైర్మన్ చింతలవెంకటరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొమ్ము శ్రీనివాస్‌యాదవ్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, భగత్‌సింగ్, వెంకటేష్, సత్యం, కిష్టయ్య, రాజు, ఉపసర్పంచులు ఖాజ, శ్రీనునాయక్, శ్రీధర్ పాల్గొన్నారు.

**అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆహ్వానం :**
మండలపరిధిలోని గుండూరు గ్రామంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అతిథిగా రావాలని ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్‌కు గ్రామ ప్రజలు, మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య, శ్యామ్‌రెడ్డి, నాగేంద్రం, మహేష్, నర్సింహ, శేఖర్, పరుషరాములు, రాజేందర్‌లు ఆహ్వానించారు.

## ఘనంగా జ్యోతిబాపూలే జయంతి

**ప్రజాపక్షం/వెల్దండ :** మండలకేంద్రంలోని శ్రీశైలం—హైదరాబాద్ జాతీయ రహదారిపై అంబేద్కర్ విగ్రహం ముందు జ్యోతిబాపూలే జయంతి వేడుకలను వివిధ పార్టీల నాయకులు ఘనంగా నిర్వహించారు. జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులర్పించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పూలే సతీమణి సావిత్రిబాయిపూలెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# పూలే ఆశయాలను కొనసాగిస్తాం



ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి:** మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిస్తామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణం, పద్మావతి కాలనీలోని గ్రీన్ బెల్ట్‌లో గల పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణంలో కావచ్చు, లేదా మహబూబ్‌నగర్ జిల్లాలో కావచ్చు జిల్లా కలెక్టర్ సహకారం తోటి విద్య మీద దృష్టి పెట్టి పేద వర్గాలు, బడుగు బలహీన వర్గాల పిల్లలకు అత్యుత్తమమైన విద్యను అందించే కార్యక్రమంలో ఇప్పుడు ముందుకు పోతున్నామని ఆయన తెలిపారు. అంతేకాకుండా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను లర్నింగ్ సెంటర్‌గా మార్పు చేసి, మున్సిపల్ కార్పోరేషన్‌కు అప్పగించే జీవో లేదా రేపో రాబోతుందని ఆయన తెలిపారు. దానికి పూలే అంబేద్కర్ లెర్నింగ్ సెంటర్ అని నామకరణ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా బిసి స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన శ్రీకాంత్ గ్రూప్ 1లో ఎంపిక అయినందుకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్‌రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు ఎన్‌పి వెంకటేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆనంద్ గౌడ్, టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్, డిసిసి ఉపాధ్యక్షులు సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, ఎస్సీ సెల్ చైర్మన్ సాయిబాబా, ఐఎన్టీయూసి రాములు యాదవ్, గంజి ఆంజనేయులు, ఏర్పుల నాగరాజు, అవేజ్, అజ్మత్ అలి, సల్మాన్, లింగం నాయక్, గోనెల శ్రీనివాస్, కిషన్ నాయక్, సామ్యూల్ దాసరి, నవనీత, చర్ల శ్రీనివాసులు, ఎరుకలి శ్రీనివాసులు, బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్.ఇందిర, డిపిఆర్ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో...**
సమాజ సంస్కర్త , మహానేత మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని జోన్ 7 డిఐజి కార్యాలయం మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జ్యోతిరావు పూలే



మహిళల విద్యా, సామాజిక సమానత్వం కోసం పోరాడిన సంఘ సంస్కర్త అని కొనియాడారు. అన్ని తరాల వారికి ఆయన ఆలోచనలు మార్గదర్శిగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శ్రీరాములు, ఎఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ సుదర్శన్, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసులు, ఎస్‌బి ఇన్స్పెక్టర్ వెంకటేశ్, ఆర్ఐలు కృష్ణయ్య, రవి, నాగేష్, ఇతర పోలీ సు అధికారులు, సిబ్బంది పాల్గొని జ్యోతి రావు పూలే సేవలను స్మరించుకున్నారు.

**బడుగుల ఆశాజ్యోతి పూలేకి భారతరత్న ఇవ్వాలి**
కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు, స్త్రీలు చదువుకోవాల్సిందే అని పట్టుబట్టి, ప్రత్యేక స్కూల్ ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త, బడుగు బలహీన పీడిత వర్గాలకు అండగా నిలిచిన పోరాట యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలని బీసీ సమాజ్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు



ఎం శ్రీనివాస్ సాగర్ డిమాండ్ చేశారు. ఈ మహనీయుని జయంతి సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్ కుమ్మరి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆశన్న ముదిరాజ్ నాయి బ్రాహ్మణ సంఘ పట్టణ అధ్యక్షుడు అశ్విని సత్యం, బీసీ సమాజ్ మహబూబ్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ చిట్టపల్లి దుర్గేష్, బీసీ సమాజ్ మహబూబ్‌నగర్ కో కన్వీనర్ కేశవుల, పాలమూరు వనజీవి, సామాజిక కార్యకర్త రామానంద్, బీసీ సమాజ్ నాయకులు రఘువేందర్ గౌడ్, వీరప్ప, మల్లేపల్లి నరసింహ, భీమేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపాల్ మాజీ చైర్మన్ నర్సిములు, పార్టీ పట్టాన అధ్యక్షులు శివరాజు, సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సవకాంత్, సత్యం యాదవ్, పత్తి వెంకట్రాములు, పాలసత్తి, బాలు ముదిరాజ్, కిషన్ పవర్, వర్ధ భాస్కర్, సుధాకర్ బండమీదిల్లి వెంకటేష్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మట్టితవ్వకాలు

ముమ్మరంగా సహాయక చర్యలు

ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్ లోతేటి



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** శ్రీశైలం ఎడమగట్టుకాల్వ సొరంగంలోని ప్రమాదప్రదేశంలో చిక్కుకున్న వారి ఆచూకి తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నట్లు ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రత్యేకాధికారి శివశంకర్‌లోతేటి తెలిపారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎస్ఎల్‌బిసి టన్నెల్ ఇన్‌లెట్ 1 ఆఫీసు వద్ద సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్నవారి ఆచూకి తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలలో మట్టి తవ్వకాలు కన్వేయర్ బెల్టు ద్వారా టన్నెల్ లోపలభారీ మొత్తంలో ఉన్న మట్టిని బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు, టిబిఎంభాగాలను కత్తిరించే పనులు, స్టీలును బయటకు తరలించే పనులు, ఊటనీటిని బయటకు తరలించే పనులు వేగంగా జరుగుతున్నాయని , సహాయక బృందాలు నిర్విరామంగా టన్నెల్‌లో పల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు, ప్రభుత్వ విపత్తు నిర్వహణ విభాగం, రెస్క్యూటీములు, టన్నెల్ నిపుణుల సమన్వయంతో అత్యాధునిక సాంకేతిక పద్దతులను వినియోగిస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఈసమీక్ష సమావేశంలో ఆర్మీ, ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ అధికారి గిరిధర్‌రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే, హైడ్రా అధికారులు, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ర్యాట్‌హోల్ మైనర్స్ ప్రతినిధి, జేపి కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్



**ప్రజాపక్షం/అడ్డాకుల:** మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ గ్రామం లో ఐకెపి ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం వివరాల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉంచినసదుపాయాలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు వేసవి లో ఇబ్బంది లేకుండా త్రాగు నీరు నీడ కల్పించేందుకు టెంట్‌ఏర్పాటు చేయాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో గన్నీ బ్యాగులు సరిపడా ఉన్నాయా అని నిర్వాహకులను అడిగారు. గన్నీ బ్యాగులు అవసరమైన మేరకు పౌర సరఫరాల సంస్థ నుండి సరిపడా సిద్ధంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తరలించిన రైతులతో మాట్లాడారు బాగా ఆరబెట్, శుభ్రపర్చిన ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని, సన్న ధాన్యనికి అదనంగా క్వింటాలుకు 500 రూపాయలు చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతోందని గుర్తు చేశారు. ఇసుక, మట్టి బడ్డెలు, సేంద్రీయ పదార్థాలు, పొట్టు, తాలు గింజలు వంటివి లేకుండా. తేమ 17 శాతానికి మించకుండా ఎఫ్. ఏ.క్యూ ప్రమాణాల మేరకు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చేలా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను, ఆదేశించారు. తద్వారా పూర్తి స్థాయిలో రైతులకు మద్దతు ధర అందడమేకాకుండా, రైస్ మిల్లుల వద్ద కూడా ఎలాంటి ఇబ్బందులు ఉండవని కలెక్టర్ హితవు పలికారు. కాగా, కొనుగోలు కేంద్రాల వద్ద మాయిశ్చర్ యంత్రాలు, టార్పాలిన్లు, వెయింగ్ మెషిన్లను సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉంచాలని అన్నారు. అనంతరం పొన్నకల్ గ్రామంలో ఇసుక రీచ్‌ను పరిశీలించారు. ఇసుక రీచ్ నుండి ఇందిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇండ్లకు ఉచితంగా మన ఇసుక వాహనం ద్వారా లబ్ధిదారులకు ఇంటి నిర్మాణంకు అవసరమైన ఇసుక సరఫరా చేయాలని సూచించారు. మండల ఎంపిడిఓ శ్రీనివాసులు, మండల తహసీల్దార్ కే శేఖర్, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ శశికిరణ్, సుజాన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఎంపిక

ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి




**ప్రజాపక్షం/మక్తల్ :** సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తిపారదర్శకంగా, నిజమైన లబ్దిదారులకే అందేలా చూడాలని మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి కాంగ్రెస్ నాయకులకు సూచించారు. పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ... గతంలో దేశ వ్యాపగా కాంగ్రెస్ హయాంలో అన్ని రాష్ట్రాల్లో ఇందిర్మ ఇళ్ల పథకాన్ని విజయవంతంగా అమలు చేశామని, దీంతో అన్ని రాష్ట్రాల్లో ఎక్కడికి వెళ్లినా ఇందిర్మ ఇల్లు దర్శనమిస్తున్నాయని తెలిపారు. అదే స్ఫూర్తితో రాష్ట్రంలో మరోసారి ఇందిరమ్మ ఇళ్ల పథకానికి రాష్ట్ర ప్రభుత్వంశ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా మక్తల్ నియోజకవర్గానికి 175 కోట్లతో 3500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా ఉండాలని, నిజమైన లబ్దిదారులకే ఇందిరమ్మ ఇల్లు దక్కాలని సూచించారు. పార్టీలకతీతంగా, ఎలాంటి బేషజాలకు పోకుండా పూరి గుడిసెలు, పెంకుటిల్లలో నివసిస్తున్న వారి వివరాలు తీసుకుని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు దక్కేలా చొరవ తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులకు సూచించారు. రాబోయే రోజుల్లో మరో 100 కోట్ల రూపాయలతో మరికొన్ని ఇందిరమ్మ ఇళ్లను సైతం తీసుకొచ్చేందుకు తాను కృషిచేస్తానని హామీ ఇచ్చారు. మక్తల్ నియోజకవర్గం లో 3500 ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఇంటి నిర్మాణ సమయంలో ఫోటోలు దిగి తాను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగిలేటి సుధాకర్ రెడ్డి కు పంపించడం జరుగతుందని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తానని సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ సమావేశంలో నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూలే సేవలు సమాజానికి మార్గదర్శకం



**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్ ప్రతినిధి :** జ్యోతిబాపూలే సేవలు సమాజానికి మార్గదర్శకమని, అణగారినవర్గాల అభివృద్ధికి పాటుపడిన మహనీయుడు జ్యోతిబాపూలే జీవితం అందరికి ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో మహాత్మాజ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకొని జిల్లా బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మజ్యోతిబాపూలే జయంతి కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో కులవ్యవస్థకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు జ్యోతిబాపూలే అని కొనియాడారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ అమరేందర్, బిసి సంక్షేమ శాఖ అధికారి ఖాజ నజీంఆలీ అప్సర్, డిఎస్‌పి శ్రీనివాసులు, బిసిసంఘాల నాయకులు, జిల్లా అధికారులు, కలెక్టరేటుసిబ్బంది, ఇతర అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సమానత్వానికి జ్యోతిబాపూలే కృషి



**ప్రజాపక్షం/నారాయణపేట జిల్లా :** విద్య, మహిళల బలోపేతానికి మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి అపూర్వమని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మహాత్మాజ్యోతిబాపూలే 199వ జయంతిని పురస్కరించుకుని జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే సాధించిన ఘనత దేశానికి మార్గదర్శకమైందని, చదువుకోసం, మహిళల సాధికారత కోసం ఆయన చేసిన కృషి అపూర్వమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి అబ్దుల్ ఖలీల్, డీపిఆర్ఓ ఎం.ఏ.రషీద్, సీపీవో యోగానంద్, షెడ్యూలు కులాల అభివృద్ధి అధికారి ఉమాపతి, రచయిత నరసింహ, గాయకుడు గౌరీశంకర్, రజక సంఘం నాయకులు మడివాల్ కృష్ణ, బాల్‌రాజు, నాయి బ్రాహ్మణసంఘం నాయకుడు సాయిరామ్, ముదిరాజ్ సంఘం నాయకుడు హనుమంతు,దళిత సంఘం నాయకులు ప్రవీణ్, వినోద్, బీసీ సంఘం నాయకులు కాశినాథ్, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/పెబ్బేరు :** పెబ్బేరు మండలంలోని గవర్నమెంట్ ఆసుపత్రి ముందు ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసిన పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు , వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

**వీపనగండ్లలో ...**
బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారతదేశంలో కుల వివక్ష అంటరానితనాన్ని అరికట్టడంలో మొదటి పాత్ర పోషిస్తూ దేశంలో గొప్ప విద్యావేత్తగా పేరుగాంచిన వ్యక్తి మహత్మ జ్యోతిరావుపూలే అని సిపిఎం మండల కార్యదర్శి డి.బాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, నాయకులు వెంకటేష్ గౌడ్, నక్క శ్రీనివాసులు, పోతుల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

**కొత్తకోటలో ...**
కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే పునర్విభజనలో జ్యోతిరావు పూలేను స్ఫూర్తిగా తీసుకొని పార్టీలకతీంగా మన ఐక్యతను చాటుతూ కొత్తకోటను నియోజకవర్గంగా సాధించుకుందామని మాజీ జడ్పీటీసీ పోగాకు విశ్వశ్వర్ అన్నారు. శుక్రవారం కొత్తకోట మున్సిపాల్టీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా పక్కన మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి అక్కడ జరిగిన సభలో ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్, మాజీ కౌన్సిలర్లు కొమ్ము భరత్ భూషణ్, మహేశ్వరి, రాములు యాదవ్, పాపయ్య, కృష్ణారెడ్డి, ప్రశాంత్, జేఎం మిషేక్, శేఖర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వినోద్ సాగర్, ఇజ్రాయిల్, మహేష్, పెంటన్నయాదవ్ పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్‌లో ....**
మహాత్మా జ్యోతిరావు పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలని బీసీ పొలిటికల్ జేఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతిని పురస్కరించుకొని వనపర్తి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలకు ఆయన హాజరై ఆ మహనీయునికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడుపాండురంగ యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు అరవిందాచారి, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, ఆత్మకూర్ మండల ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్ గౌడ్, మ్యాదరి రాజు, రామన్ గౌడ్ , ధర్మేంద్ర, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎస్పీ ఆధ్వర్యంలో ....**
అంటరాని తనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు బలహీన వర్గాల కోసమే కాకుండా, మహిళా హక్కుల కోసం కృషి చేసిన గొప్ప మహనీయుడు మహత్మ జ్యోతిబా పూలే అని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు సాయుధ దళ అదనపు, ఎస్పీ వీరారెడ్డి, ఏఓ సునందన, స్పెషల్ బ్రాంచ్ సిఐ నరేష్ , డిసిఆర్బి సిఐ, రవిపాల్ , రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ , ఎస్ఐలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు అంబేద్కర్




**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** భారతీయుల గుండెల్లో ఎప్పటికి నిలిచిపోయే మహనీయుడు అంబేద్కర్ అని జిల్లాప్రధాన న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం నాగర్‌కర్నూల్ కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవికాంత్, మధుసూదన్, బార్ అసోసియేషన్ మెంబర్స్, జ్యూడిషియల్ ఎంప్లాయిస్ పాల్గొన్నారు.

## నేడు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా 7వ మహాసభ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) అనుబంధ సంఘం నల్లగొండ జిల్లా ఏడవ మహాసభలు నెల 12వ తేదీ శనివారం నల్లగొండలోని ఎస్‌విఆర్ ఫంక్షన్ హాల్లో జరుగుతున్నాయని ఈ మహాసభకు జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు కోరారు. భవన నిర్మాణ కార్మికుల హక్కుల కోసం ఎఐటియుసి నిరంతరం రాజీలేనీ సమర శీల పోరాటాలు నడుపుతుందని అన్నారు సంక్షేమ బోర్డులో పేరు నమోదు చేసుకున్న కార్మికులకు సంక్షేమ పథకాలు అందించడంలో తీవ్రజాప్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్మికుల సమస్యలపై ఈ మహా సభలో చ ర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు రూపొందిస్తామని ఆయన తెలి పారు. మహాసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నెల్లికం టి సత్యం, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉజ్జిని రత్నాకరావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/ఉండవెల్లి :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రావు పూలే జయంతి వేడుకలను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే విజయుడు ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వేడుకను ఘనంగా నిర్వహించారు. జ్యోతి రావు పూలే గురుకుల పాఠశాలలోనూ పాఠశాల ప్రిన్సిపాల్ దామోదర్ రెడ్డి దివాకర్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. జ్యోతిరావు పూలే ఆశాలను యువతి యువకులు కచ్చితంగా అమలు చేయాలని ఆయన ఆదర్శంగా తీసుకుని సమాజంలో జరుగుతున్న అక్రమాలు అరికట్టాలని వారు కోరారు. ప్రతి ఒక్కరు పూలే ను ఆదర్శంగా తీసుకుని నడుచుకోవాలని వారు కోరారు. స్థానిక ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ గురుకులాల్లోని విద్యార్థులు ఉన్నత స్థాయిలో చదువుకుని దేశానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని వారు కోరారు. జ్యోతిరావు పూలే సమాజంలోనూ పెనుమార్పు తీసుకొచ్చి గొప్ప సంస్కర్తగా పేర్లు తెచ్చుకున్నారని ఆయన ఆశాలను ప్రతి ఒక్కరు అమలు ఏవిధంగా చూడాలని కోరారు.



## అనాధ పిల్లలకు ప్రభుత్వం అండ

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**ప్రజాపక్షం/యాదాద్రి :** అనాధ, పాక్షిక అనాధ పిల్లలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని దానికి అనుకూలంగా బాలసదన్ భవనం నిర్మించుకుంటున్నామని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి బై పాస్ రోడ్ సింగన్నగూడెం ఎస్టి పోస్ట్ మెట్రిక్ హాస్టల్ చౌరస్తా సముదాయం పక్కన దాదాపు 1 కోటి 34 లక్షల అంచనాతో బాలసదనం భవనాన్ని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా భువనగిరి శాసనసభ్యులు మాట్లాడుతూ భవన నిర్మాణం నాణ్యత ప్రమాణాలతో పనులు చేపట్టాలని, నిర్మాణ పనులు 6 నెలల వ్యవధిలో పూర్తిచేసి 6 నుండి 18 సంవత్సరాల లోపు వయసు అనాధ, పాక్షిక పిల్లలకు ఉపయోగపడేలా భవనం అందంగా తీర్చిదిద్దాలని, త్వరతగతిన పనులు పూర్తి చేసి అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ కమిషనర్ రాజలింగం, ఏసిడిపిఓ రమ, బీఆర్‌బీ కోఆర్డినేటర్ అనంతలక్ష్మి , జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అండగా ఎఐకెఎస్



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** రైతులకు అండదండలుగా నిలిచిన ఏకైక సంఘం ఆల్ ఇండియా కిసాన్ సభ(ఏఐకెఎస్)అని ఏఐకెఎస్ జాతీయ కార్యవర్గ సభ్యులు కొప్పోజు సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం ఏఐకెఎస్ 90 వ వ్యవస్థాపక దినోత్సవంను హుజూర్‌నగర్‌లో ఘనంగా జరుపుకున్నారు. హుజూర్‌నగర్‌లోని సిపిఐ పార్టీ కార్యాలయం ముందు ఆల్ ఇండియా కిసాన్ సభ జెండాను కొప్పోజు సూర్యనారాయణ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐకెఎస్ ను 90 సంవత్సరాల క్రితం ఎన్.జి రంగా, స్వామి సహజానంద్‌ల ఆధ్వర్యంలో స్థాపించబడిందని తెలియజేశారు. గ్రామ, మండల, జిల్లా ,రాష్ట్ర కమిటీలను ఏర్పాటు చేసుకొని రైతుల పక్షాన,రైతుల సమస్యలపై అనునిత్యం పోరాడుతున్న సంఘం ఏఐకెఎస్ అన్నారు. అఖిల భారత 30 వ మహసభలను ఈనెల 15,16,17వ తేదీలలో తమిళనాడు రాష్ట్రంలోని నాగపట్నంలో జరుపబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు,జక్కుల రమేష్,మామిడి నర్సయ్య,జక్కుల శ్రీనివాస్,జక్కుల రమణ,రణబోతు వెంకటరెడ్డి,గూడెపు మంగయ్య తదితరులు పాల్నొన్నారు.

## సాగర్ కుడి ఎడమ కాలువల నీటి విడుదల నిలిపివేత



**ప్రజాపక్షం/నందికొండ:** నాగార్జునసాగర్ కుడి ఎడమ కాలువలకు సాగునీటి విడుదలను డ్యాం అధికారులు శుక్రవారం పూర్తిగా నిలిపివేశారు. ఎడమ కాలువకు సాగునీటి అవసరాలు తీరడంతో నీటిని నిలిపివేసినట్టు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు. మరోవైపు ఎడమ కాలువకు నీటి విడుదల ఆపివేసిన తర్వాత కూడా కుడి కాలువకు నీటి విడుదల కొనసాగింపు పై కృష్ణ రివర్ మేనేజంట్ బోర్డు నుంచి ఒత్తిడి రావడంతో నీటి విడుదలను ఆపివేశారు. తమకు ఇప్పటివరకు కేఎంఆర్ బి నుంచి ఎటువంటి ఆదేశాలు రాకపోవటం వల్లనే నీటి విడుదల కొనసాగించినట్లు వారు బుకాయిం చారు.ఇక గత ఏడాది నవంబర్ చివరి వారం నుంచి యాసంగి పంటకు కుడి ఎడమ కాలువల ద్వారా నీటి విడుదల కొనసాగుతూనే ఉంది. అయితే సాగునీటి అవసరాలు తీరడంతో శుక్రవారం రెండు కాలువలకు నీటి విడుదలను ప్రాజెక్టు అధికారులు ఆపివేశారు.

## కన్న కూతురుని హత్య చేసిన తల్లికి ఉరిశిక్ష

**ప్రజాపక్షం/మోతె:** కన్న కూతురుని హత్య చేసిన తల్లికి న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది. దీనికి సంబంధించిన వివరాలను మండల ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని బుర్కచర్ల ఆవాసమైన మేకపాటితండాకు చెందిన బాణోతు భారతి అలియాస్ లాస్య అలియాస్ బుజ్జి తన మానసిక పరిస్థితి బాగ లేక ఏ మాత్రికుడివద్దకు వెళ్లగా సర్పదోషం ఉందని చెప్పాడు. దీంతో తన భర్త కృష్ణకు ఫోన్ చేసి తన పాపను హత్య చేస్తున్నట్లు చెప్పి గొంతుకోసి 15 ఏప్రిల్ 2021న హత్య చేసింది. ఆనాడు తన భర్త కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భారతిపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ ఎం శ్యాంశ్రీ ఆమెకు రూ.5వేల జరిమానా విధించడంతో పాటు ముద్దాయిని ఉరి తీయాలని తీర్పునిచ్చింది. అనంతరం విచారణలో చిన్నారిని హత్య గుప్త నిధుల కోసమని తెలింది.

## రైస్ మిల్లుకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దిగుమతి చేసుకోవాలి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** రైతులు పండించిన పంటను ధాన్యం కొనుగోలు కేంద్రంకు తీసుకొచ్చిన వెంటనే ఎగుమతి చేసి రైస్ మిల్లులకు పంపించాలని జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాసచారి కొనుగోలు కేంద్ర నిర్వాహకులకు ,అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని నెమ్మాని, తొండ్లాయి గ్రామాలలో పర్యటించి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. ఈమేరకు రైతులు కేంద్రానికి తెచ్చిన ధాన్యాన్ని ఉన్నదిఉన్నట్లే కొనాలని, మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా చూడాలని రైతులు అదనపు కలెక్టర్‌కు విన్నవించారు. రైతుల వాదనకు స్పందిస్తూ ఆయన మీ ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళుతానని, అదే విధంగా కేంద్రానికి తీసుకొచ్చే ధాన్యంను ప్రభుత్వం సూచించన మార్గదర్శకాలను అనుసరించి కొనుగోలు చేస్తామని, ఇట్టి విషయంపై రైతులు సహకరించాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో స్థానిక తహశీల్దార్ వెంకటేశ్వర్లు, మండల వ్యవసాయాధికారి గౌతమ్, వెలుగు ఎపియం శ్రీదేవి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కుల వివక్షత, అంటరానితనం రూపుమాపేందుకు కృషి

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం



**ప్రజాపక్షం/నల్లగొండ ప్రతినిధి:** దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబాపూలే అని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం కొనియాడారు. మహాత్మా జ్యోతిబాపూలే 199వ జయంతిని పురస్కరించుకొని జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ చౌరస్తాలో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం శాసనమండలి సభ్యులు సత్యం మాట్లాడుతూ సమానత్వం లేని కాలంలో సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి సమానత్వానికి కృషి చేశారన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, సంఘసంస్కర్తగా సేవలందించారని తెలిపారు. స్వాతంత్రం సాధించి 79 సంవత్సరాలైనప్పటికీ ఇంకా సమాజంలో కుల వివక్షత, రెండు గ్లాసుల విధానం అక్కడక్కడ అంటరానితనం ఉందని, వీటిని రూపుమాపేందుకు, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ విద్య ,మహిళల బలోపేతానికి మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి అపూర్వమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కుల ,మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి చదువుకునేలా ఒక్కొటి 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాలలను రాష్ట్రవ్యాప్తంగా స్థాపిస్తున్నదని, ఇందులో భాగంగానే నల్లగొండ జిల్లాలో 6 పాఠశాలలు మంజూరయ్యాయని, ఇందులో ఎస్‌సి, ఎస్‌టి,బిసి, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలు ఉంటారన్నారు. మూడో విడత దేవరకొండకు కుడా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ పాఠశాల మంజూరయ్యిందని తెలిపారు. ప్రతి ఒక్కరు జ్యోతిబాపూలేని ఆదర్శంగా తీసుకొని బాగుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి శరత్ చంద్ర పవర్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్,విశ్రాంత ఐఎఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, అడిషనల్ ఎస్‌పి రమేష్, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డి ,ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి ,డిఎస్‌పి శివరామిరెడ్డి, సహాయ బీసీ సంక్షేమ అధికారి సంజీవ, బిసి సంఘాల నాయకులు లక్ష్మీనారాయణ, చక్రధర్ పాల్గొన్నారు. అదేవిధంగా సమాచార పౌరసంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతి సారథి కళాకారులు మహాత్మా జ్యోతిబాపూలే గొప్పతనాన్ని తమ సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఆహుతులకు తెలియజేశారు.



## రాజ్యాంగ విలువలను కాపాడటం కాంగీయుల లక్ష్యం : వీరేశం

**ప్రజాపక్షం/చిట్యాల(నకిరేకల్):** రాజ్యాంగ విలువలను కాపాడటం కాంగ్రెస్ నాయకులు లక్ష్యం అనాదిగా వస్తుందని నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. నియోజకవర్గం కేంద్రంలో శుక్రవారం రోజున భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నియోజకవర్గ కేంద్రంలో శాసనమండలి సభ్యులు శంకర్‌నాయక్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గం, బిఆర్ అంబేద్కర్ అందించిన సమానత్వం, న్యాయం వంటి విలువలను గౌరవించేందుకు కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. గాంధీజీ చూపిన శాంతి, అంబేద్కర్ సామాజిక న్యాయం ప్రజలకు అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో కొన్ని శక్తులు మన రాజ్యాంగాన్ని స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితులలో మనందరం ఐక్యంగా నిలిచి పార్టీ చేపడుతున్న ఉద్యమంలో పాలు పంచుకోవాలని వీరేశం అన్నారు.

## ధరల పెంపుతో సామాన్యులపై భారం

**ప్రజాపక్షం/డిండి:** కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్‌పై రూ. 50లను అధనంగా పెంచడం వల్ల సామాన్య, మధ్య తరగతి కుటుంబాలపై మరింత ఆర్థిక భారం పడుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, జిల్లా సమితి సభ్యులు తూం బుచ్చిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వంట గ్యాస్ సిలిండర్ల ధర పెంపుదలకు నిరసనగా శుక్రవారం డిండి మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో ఖాళీ సిలిండర్లతో శ్రీశైలంహైదరాబాద్ జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ చర్య మూలిగే నక్క పై తాటిపండు పడిన చందంగా ఉందని వారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మేలు చేయడానికి రూ. 500లకే గ్యాస్ సిలిండర్లు ఇస్తుంటే కేంద్ర ప్రభుత్వం తన ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బొల్లె శైలేష్, కార్యవర్గ సభ్యులు కేశవులు, వెంకటేశ్వర్లు, వెంకటయ్య, హుస్సేన్, నాయకులు శాఖ కార్యదర్శులు చక్రి, శ్రీనివాస్‌రెడ్డి, పురుషోత్తం, లక్ష్మారెడ్డి, వెంకటయ్య, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నవీన్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు వినయ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రత్యేక ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వయో వృద్ధులు, దివ్యాంగుల కై ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సదరం సర్టిఫికెట్లు జారీ చేయాలని, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, పెన్షన్లు మంజూరు చేయాలని దివ్యాంగులు దరఖాస్తులను సమర్పించగా, తమ పిల్లల నుండి పోషణ భత్యం ఇప్పించాలని, పిల్లలు తమను పోషించే విధంగా చూడాలని, అలాగే భూముల సమస్యలు ష్కరించాలని కోరుతూ వయోవృద్ధులు దరఖాస్తులను సమర్పించారు.దరఖాస్తుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక ప్రజావాని ద్వారా వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని అన్నారు. కాగా కర్ణాటక రాష్ట్రం గుల్బర్గ పట్టణానికి చెందిన నాగమ్మ అనే మహిళ మనస్థాపానికి గురై ఇంట్లో నుండి బయటకు వచ్చి నల్లగొండ రైల్వే స్టేషన్ లో ఉండగా సామాజిక కార్యకర్త భీమనపల్లి శ్రీకాంత్ గుర్తించి మహిళా శిశు సంక్షేమ శాఖకు సమాచారం అందించగా, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు నాగమ్మను వైద్య కళాశాలలో చేర్పించి ప్రథమ చికిత్స అందించిన అనంతరం గత 3 రోజులుగా సఖి సెంటర్లో ఆశ్రయం కల్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా సమాచారం అందించగా, శుక్రవారం నాగమ్మ కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ సమక్షంలో నాగమ్మ ను కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జెడ్పి సీఈఓ ప్రేమకరణ్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని కృష్ణవేణి,ఆర్‌డిఓలు వై. అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సదరం సర్టిఫికెట్లకు సంబంధించి యుడిఐడిపై రూపొందించిన గోడపత్రికను ఆవిష్కరించారు.

## స్థానిక ఎన్నికలలో సిపిఐ పోటీ



**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కౌన్సిల్ సమావేశం సలిగంజి కృష్ణ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ సంస్థగతంగా అన్ని గ్రామాలలో సిపిఐ పార్టీ గ్రామ శాఖలలో మహాసభలు నిర్వహించుకోవలసి ఉన్నది పార్టీ బలోపేతానికి ఈ మహాసభలు వేదిక కానున్నాయి. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా వేములకొండలో గొప్ప బహిరంగ సభ నిర్వహించడం జరిగిందని అన్నారు. సంస్థగత పరంగా గ్రామ శాఖ మహాసభలు, ఏప్రిల్ చివరి వరకు గ్రామ శాఖ మహాసభలు నిర్వహించి మే నెలలో మండల మహాసభలు నర్సాపురం గ్రామంలో నిర్వహించాలని నిర్ణయించడం జరిగినది అని అన్నారు. వలిగొండలో మే చివరలో వలిగొండ మండల కేంద్రంలో వెయ్యి మందితోని శత జయంతి ఉత్సవాల బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలలో అన్ని గ్రామ శాఖలలో సర్పంచ్, ఎంపీటీసీ జెడ్పీటీసీ స్థానాలకు పోటీ చేయాలని పార్టీ నిర్ణయించినది అని అన్నారు. అనంతరం కౌన్సిల్ మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, కౌన్సిల్ సభ్యులు బాలగోని సత్యనారాయణ, ఎల్లంకి మహేష్, పులి పలుకులు మల్లేశం, సల్వాద్రి రవీందర్, కట్ల యాదగిరి, సుద్దాల సాయికుమార్, మచ్చ లక్ష్మి నారాయణ, మేడి దేవేందర్, చేగురి పాపయ్య, అంబటి అంజయ్య, పోషబోయిన బొందయ్య, లింగయ్య పాల్గొన్నారు.

## కామ్రేడ్ వెంకటయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, గీతపనివారుల సంఘం నిర్మాణంలో ప్రముఖ నాయకులు కామ్రేడ్ బొమ్మగాని వెంకటయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవన్‌లో ఆయన రెండవ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు మాట్లాడూతూ కామ్రేడ్ బొమ్మగాని వెంకటయ్య సిపిఐలో కీలక పాత్ర పోషించారన్నారు. భూపోరాటాల్లో లాల్ బహుదూర్ శాస్త్రీనగర్, గిరినగర్ ఇండ్ల పట్టాలు పేదలకు ఇప్పించడంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బొమ్మగాని శ్రీనివాస్, ఐఎల్ జిల్లా కార్యదర్శి తోగటి మురళి, టైలరింగ్ యూనియన్ అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, ఎల్‌ఐసి యూనియన్ నాయకులు వెంకట్ రెడ్డి, గీత కార్మిక సంఘం నాయకులు అనంతుల జానయ్య, ఎఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు బూర సైదులు, మహిళా సంఘం అధ్యక్షురాలు దేశగాని హేమలత, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రతీ ధాన్యం గింజను కొనుగోలు చేస్తాం

### ఎమ్మెల్యే బాలు నాయక్

**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి :** రైతుల పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దేవరకొండ శాసనసభ్యుడు నేనా వత్ బాలునాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పీఏపల్లి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పార్టీ శ్రేణులతో పాటు అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బోల్లు గోవిందు యాదవ్ సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రమణారెడ్డి పి ఎస్ సి హెచ్ చైర్మన్ తేరా మణిపాల్ రెడ్డి ,మాజీ ఎంపీపీలు వంగల ప్రతాప్ రెడ్డి,తెర సత్యనారాయణరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎల్లయ్య మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి సతీష్ రెడ్డి ,ముచ్చర్ల ఏడుకొండలు యాదవ్ తదితరులున్నారు.



## అకాల వర్షంతో అపారనష్టం

### చేతికొచ్చిన పంట నేల రాలడంతో అన్నదాతకు తీరని శోకం.... ప్రభుత్వం తమను ఆదుకోవాలని అన్నదాత ఆవేదన

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల వ్యాప్తంగా గురువారం రాత్రి ఉరుములు, మేరుపులు గాలితో కూడిన అకాల వర్షం భీభత్సాన్ని సృష్టించింది. మండల వ్యాప్తంగా వరి, మామిడి, సపోట ఇతర పంటలు నెలరాలిన దుస్థతి నెలకొంది. మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన రైతులు రహిం, శోభ, పురుషోత్తం రెడ్డి, అనంతారం గ్రామంలో హమీద్, అమృత రైతులకు చెందిన మామిడి తోటలు గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పూర్తి స్థాయిలో కాయలు నెలరాలి అపార నష్టం వాటిల్లిందని రైతులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అదే విధంగా మండల వ్యాప్తంగా చేతికొచ్చిన వరి పంట కూడా వర్షానికి పూర్తిగా నెలకు ఒరిగి పోయిందని, ఒక వైపు కళ్లాలలోని వరి తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమయానికి రైతులు తీసుకువచ్చిన వరి పంటను అధికారులు కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీసుకువచ్చిన పంట మొత్తం వర్షానికి కొట్టుకుపోయి, తడిసి, రంగు మారాయని తక్షణమే రైతులు తీసుకువచ్చిన పంటను కొనుగోలు కేంద్రాలలో త్వరితగతిన కొనుగోలు చేయాలని, రంగు మారిన, తడిసిన ధాన్యా న్ని కూడా కొనుగోలు చేసి మద్దతు ధరను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా అకాల వర్షాలకు తీవ్రంగా నష్టపోయిన మామిడి, సపోట రైతులకు ప్రభుత్వం అండగా ఉండి అధికారులకు నష్టపోయిన రైతుల వద్దకు పంపి సర్వే నిర్వహించి నష్ట పరిహారాన్ని అంచనా వేయించి రైతులు నష్టపరిహారం అందజేయాలని రైతులు కోరుతున్నారు.





## మద్దతు ధర రాక మండిపడ్డ రైతు

### మార్కెట్‌కు తీసుకువచ్చిన ధాన్యానికి మంటపెట్టిన వైనం

**ప్రజాపక్షం/సూర్యాపేట:** ఆరుకాలం ఎంతో కష్టపడి పండించిన పంటకు కనీస మద్దతు ధర రాకపోవడంతో ఓ రైతు కడుపు మండి మార్కెట్‌కు తీసుకవచ్చిన తన వరి ధాన్యాన్ని తగులపెట్టిన సంఘటన సూర్యాపేట వ్యవసాయ మార్కెట్‌లో శుక్రవారం చోటు చేసుకుంది. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మునగాల మండలంలోని రేపాల గ్రామానికి చెందిన బత్తుల లింగరాజు అనే రైతు ఇతరుల వద్ద ఐదు ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వరిని సాగు చేశాడు. తాను పండించిన 70బస్తాల ధాన్యం( సన్న ధాన్యం చింట్లు) మార్కెట్‌కు అమ్మకానికి తెచ్చాడు. మార్కెట్‌లో ఖరీదుదారులు తన ధాన్యానికి క్వింటాకు రూ.1600 ధర పెట్టడంతో ఇంత తక్కువకు ధాన్యం కొనుగోలు చేయడం ఏమిటని ప్రశ్నించాడు. సన్న ధాన్యానికి ప్రభుత్వం క్వింటాకు రూ. 2320లతో పాటు అదనంగా బోనస్ క్వింటాకు రూ. 500లు ఇస్తుంటే ఇంత తక్కువ ధరకు కొనుగోలు చేస్తామని చెప్పడంతో ఆవేదన చెందాడు. తాము ఈ ధరకే కొనుగోలు చేస్తామని ఇష్టం ఉంటేనే అమ్ముకొండే లేకుండే ఇంటికి మీ ధాన్యాన్ని తీసుకుపోండి అంటూ ఖరీదుదారులు చెప్పడంతో కడుపు మండి తమ ధాన్యానికి నిప్పు పెట్టాడు. అక్కడ ఉన్న తోటి రైతులు అప్రమత్తమై మంటను చల్లార్చి రైతును ఓదార్చారు. ఈ విషయం తెలుసుకున్న మార్కెట్ అధికారులు రైతుతో మాట్లాడి మద్దతు ధర వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో సదరు రైతు శాంతించారు.

# ఫోకస్

# సైన్స్

## ఈ ప్రశ్నకు బదులేదీ?

అనంత విశ్వంలో జీవరాశి ఉనికి ఉందా? ఈ ప్రశ్న శతాబ్దాలుగా మనిషి మెదడును తొలిచేస్తున్నది. కానీ, ఇంత వరకూ నిర్దిష్టమైన సమాధానం మాత్రం లభించలేదు. మనిషిని పోలిన జీవిని మాత్రమే ఊహిస్తున్నామేగానీ, అందుకు భిన్నంగా జీవులు ఉండే అవకాశాలు లేకపోలేదన్న కోణంలో ఆలోచనలు ముందుకు సాగడం లేదన్నది వాస్తవం. విశ్వంలో ఎక్కడైనా, మనకు తెలియని లేదా మనం ఊహించలేని వాతావరణం ఉంటే, అక్కడి జంతుజాలం మనకు పూర్తి భిన్నంగా లేదా మన ఊహకు అందని రీతిలో జీవనం సాగిస్తుండవచ్చు కదా? మనిషిని లేదా జంతువులను పోలిన జీవం ఉండకపోవచ్చు. భూమిపై జీవపరిణామం ఎలా జరిగి ఉంటుందో తెలుసుకోవడానికి ఆధునిక మానవులు ప్రయత్నిస్తూనే ఉన్నారు. భూమి రూపొందిన తొలి 100 కోట్ల సంవత్సరాల కాలంలో ఆకాశంనుంచి వచ్చి పడే ఉల్కలూ, భూగోళం లోపల రగులుతున్న మేగ్మా, లావాల వేడిమీ వగైరాల ఉత్పాతాల కారణంగా జీవరాశి ఆవిర్భవించగలిగిన పరిస్థితులు ఏర్పడలేదు. ఆ తరవాత జరిగిన సంఘటనల గురించి శాస్త్రవేత్తలు ఊహించగలిగారు. నిర్జీవ పదార్థానికీ, సేంద్రియ (ఆర్గానిక్) పదార్థానికీ తేడా ఉంటుందనీ, తొలి జీవకణాలనేవి పునరుత్పత్తి సాధించగలిగిన జీవరసాయనిక కణాల కలయిక వల్లనే ఏర్పడ్డాయనీ, ఆ విధంగా మొదటగా తయారైన జీవకణాల సూప్ ఎన్ని అవాంతరాలు వచ్చినా ఎదుర్కుంటూ గత 300 కోట్ల సంవత్సరాలకు పైగా కొనసాగుతూ వస్తోందనీ అర్థం చేసుకున్నారు. ఇటువంటి కణాలు కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో భూమిమీద రూపొంది ఉంటాయని శాస్త్రవేత్తలు ప్రతిపాదిస్తారు. అలా కాకుండా ఇవి ఆకాశం నుంచి ఉల్కలూ, తోకచుక్కల రూపంలో వచ్చి పడ్డాయనే సిద్ధాంతం కూడా ఉంది. దీన్ని ఫ్రెడ్ హోయ్‌ల్ అనే బ్రిటిష్ శాస్త్రవేత్తా, విక్రమసింఘ అనే సింహళ పరిశోధకుడూ ప్రతిపాదించారు. విశ్వాంతరాళంలో కొన్ని రకాల జీవరసాయనిక కణాలు తేలుతూ ఉంటాయనీ, అవి గడిచిపోయిన యుగాల్లో తక్కిన గ్రహాలమీద రాలినట్టే మన వాతావరణంలోకి ప్రవేశించగా అనుకూల పరిస్థితులవల్ల ఇక్కడ నిలదొక్కుకో గలిగాయనీ వీరి ఉద్దేశం. వాదనలు, సిద్ధాంతాలు ఎలా వున్నా, ప్రస్తుత మన సౌర కుటుంబంలో మాత్రం మనం ఏకాకులమే. అందులో సందేహం లేదు. ఇతర గ్రహాలు లేదా వాటి చంద్రులపై జీవాన్వేషణ కొనసాగుతున్నప్పటికీ, ఆశాజనకమైన ఫలితాలు వెలువడలేదు. గ్రహాంతర జీవుల ఉనికి ప్రస్తుతానికి సమాధానం లేని ప్రశ్నగానేభావించాలి.





## అంగారకుడిపై వింత వస్తువులు?

మన సౌర మండలంలోని గ్రహమైన అంగారకుడు (మార్స్)పై వింత వస్తువులను పరిశోధకులు కనిపెట్టారు. 'లైవ్ సైన్స్' ప్రకారం అక్కడ అసాధారణంగా కనిపించే కొన్ని వస్తువులు ఉన్నాయి. భూమికి అత్యంత దగ్గర పోలికలున్న గ్రహాల్లో మార్స్ ఒకటి. కాబట్టి, అక్కడ జీవజాలం ఉండవచ్చన్న అభిప్రాయం శాస్త్రవేత్తల్లో ఉంది. దశాబ్దాలుగా ప్రయోగాలు, అధ్యయనాలు కూడా జరుగుతున్నాయి. అయితే ఇప్పటి వరకూ అలాంటి సూచనలేవీ కనిపించలేదు. అమెరికా అంతరిక్ష పరిశోధనా సంస్థ 'నాసా', ఇతర అంతరిక్ష సంస్థలు రోబొటిక్ టెక్నాలజీని ఉపయోగించి, 'రెడ్ ప్లానెట్' ఉపరితల వాతావరణాన్ని అధ్యయనం చేస్తున్నాయి. అదే విధంగా మార్స్ ఉపరితల నిర్మాణం, ఆకృతులను కూడా విశ్లేషిస్తున్న క్రమంలో ఈ వింత వస్తువులను గుర్తించారు. ఇవి ఏమిటనే ప్రశ్నకు సమాధానం వెతికే ప్రయత్నం జరుగుతున్నది. ఈ వస్తువులు ధూళి గ్రహానికి చెందినవి కావని, వీటిలో చాలా వరకు పరేడోలియా ఫలితంగా ఏర్పడినవేనని అభిప్రాయపడుతున్నారు. అంగారకుడిపై నీటి ఆనవాళ్ల కోసం జరిగిన దశాబ్దాల అన్వేషణ ఫలితాన్ని ఇవ్వలేదు. కాగా, అక్కడ కనిపిస్తున్న వస్తువుల్లో పుస్తకాన్ని పోలిన ఆకారం ఉంది.దీనిని రాయిగా భావిస్తున్నారు. ధూళి లేదా వాయువులతో నిండిన గ్రహంపై రాయిలాంటి వస్తువు ఎక్కడి నుంచి వచ్చిందో అర్థం కావడం లేదు. అరిజోనా విశ్వవిద్యాలయం (UA) జనవరి 2023లోవిడుదల చేసిన ఒక చిత్రంలో, మార్టిన్ టెడ్డీ బేర్ ముఖాన్ని పోలిన ఆకారం కనిపించింది. రెండు పూసల కళ్ళు, ఒక బటన్ ముక్కు . పైకి తిరిగిన నోటితో నవ్వుతున్నట్టు కనిపిస్తున్న ఈ ఆకార్ధం విస్తుగొలుపుతున్నది. ఘనీభవించిన ఖనిజ పుష్పాల మాదిరి కనిపిస్తున్న వస్తువు కూడా వింతగా ఉంది. ఇటువంటి ఖనిజ నిక్షేపాలు అంగారక గ్రహం అంతటా ఉన్నాయనే వాదనను బలోపేతం చేస్తున్నది. అదే నిజమైతే, ఈ వాతావరణం నీరు, పచ్చదనానికి కేంద్రకం కావచ్చు. రెడ్ ప్లానెట్‌పై తెలివైన గ్రహాంతర వాసుల జీవితానికి ఉనికిగా పేర్కొంటున్న 'ద్వారం' ఈ వింత వస్తువుల్లో ఉంది. రహస్య మార్స్ బంకర్‌లలో క్యాంప్ చేసిన మానవ వ్యోమగాముల రహస్య సమాజానికి సంకేతంగా కొంతమంది దీనిని పేర్కొంటున్నారు. గ్రహాంతర జీవులు ఒకప్పుడు అంగారక గ్రహ ఉపరితలం మీదుగా స్కిటర్ చేసి, శిలాజ ట్రాక్‌లను రాళ్లలో పొందుపరినట్టు శిలాజ జంతు జాడలు అనుమానం కలిగిస్తున్నాయి. క్రల మాదిరి కనిపించే బియ్యం గింజ పరిమాణంలో ఉన్న పదార్థం లవణం కావచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఈ అంచనా నిజమైతే, మార్స్‌పై ఒకప్పుడు నీరు ఉండేదన్న వాదన నిజమవుతుంది. నాసా ప్రయోగించిన ఆపర్చునిటీ రోవర్ గుర్తించిన ఇనుముతో కూడిన గోళాలు బిలియన్ సంవత్సరాల క్రితం సమృద్ధిగా ఉన్న నీటి ఒత్తిడి కారణంగా నునువు తేలినట్టు శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇక మార్టిన్ దక్షిణ ధ్రువం దగ్గర నిద్రాణ స్థితి నుండి వేలకొద్దీ 'స్పైగ్లీ బ్లాక్ స్పైడర్స్' ఆకారాలు కనిపించాయి. అయితే, ఇవి సజీవమైనవి కావు. కాలానుగుణంగా వాతావరణం వేడెక్కినప్పుడు, కార్బన్ డయాక్సైడ్ మంచు సబ్లిమేటింగ్ లేదా వాయువుగా మారడం వల్ల ఏర్పడిన ఆకారాలుగా యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ (ఇఎస్ఎ) ప్రకటించింది. మార్టిన్ దక్షిణ ధ్రువం సమీపంలో విశాలమైన, పురాతన నగరం యొక్క శిధిలాల మాదిరి కనిపించే ఆసక్తికరమైన నిర్మాణాలు ఉన్నాయి. 53 మైళ్ళు (86 కిమీ) వ్యాసం కలిగిన ఒక పెద్ద వృత్తంలో భాగంగా ఉన్న ఈ నిర్మాణాలు యుగాల క్రితం జరిగిన ఉల్కాపాతం నుండి చాలా పెద్ద ప్రభావ బిల భాగమని శాస్త్రవేత్తలు అనుమానిస్తున్నారు. ఇలాంటి పలు రకాల వస్తువుల ఉనికిపై ఉదయిస్తున్న ప్రశ్నలకు శాస్త్రవేత్తలు సమాధానం ఇవ్వడం ఖాయం. అప్పటి వరకూ కొంత సస్పెన్స్ తప్పదు.





## రంగులు వెదజల్లుతున్న 'రోసెట్టే'



వివిధ రకాల రంగులతో ఆకర్షణీయంగా కనిపించే రోసెట్టే నెబ్యులాను కాల్డల్ 49 అని కూడా పిలుస్తారు. పాలపుంతలోని మోనోసెరోస్ ప్రాంతంలో ఉన్న అతిపెద్ద పరమాణు మేఘం చివరిగా ఉన్న హెచ్ II ప్రాంతమే ఈ రోసెట్టే నెబ్యులా. న్యూ జనరల్ కేటలాగ్ (ఎన్‌జిసి) జాబితాలో, ఓపెన్ క్లస్టర్ ఎన్‌జిసి 2244 (కాల్డల్ 50) నెబ్యులోసిటీతో రోసెట్టేకి దగ్గరి సంబంధాలున్నాయి. ఈ క్లస్టర్‌లోని నక్షత్రాలు నెబ్యులా పదార్థం నుండి ఏర్పడ్డాయి. మానవ పుర్రెను గుర్తుకు తెచ్చే ఆకారం ఉన్న కారణంగా దీనిని 'స్కల్ నెబ్యులా' అని పిలుస్తారు. ఎన్‌జిసికి సంబంధించిన ప్రాంతాలకు నంబర్లను జతకలిపి ప్రస్తావిస్తారు. వీటిలో ఎన్‌జిసి 2237 – నెబ్యులస్ ప్రాంతంలో భాగం (మొత్తం నెబ్యులాను సూచించడానికి కూడా ఉపయోగిస్తారు). ఎన్‌జిసి 2238 – నెబ్యులస్ ప్రాంతంలో ఒక భాగం, ఎన్‌జిసి 2239 – నెబ్యులస్ ప్రాంతంలో ఒక భాగం. దీనిని జాన్ హెర్షెల్ కనుగొన్నాడు. ఎన్‌జిసి 2244 – నెబ్యులా లోపల ఉన్న ఓపెన్ క్లస్టర్ 1690లో జాన్ ఫ్లామ్‌స్టీడ్ దీనిని తొలుత గుర్తించాడు. ఎన్‌జిసి 2246 – నెబ్యులస్ ప్రాంతంలో ఒక భాగం. క్లస్టర్, నెబ్యులాలు భూమి నుంచి సుమారు 5000 కాంతి సంవత్సరాల దూరంలో ఉన్నాయి. వీటి వ్యాసం 130 కాంతి సంవత్సరాలు. యువ నక్షత్రాల నుండి వచ్చే రేడియేషన్ నెబ్యులాలోని అణువులను ఉత్తేజపరుస్తుంది. దీనివల్ల అవి స్వయంగా రేడియేషన్‌ను విడుదల చేస్తాయి. మనం చూసే ఉద్గార నిహారికను ఉత్పత్తి చేస్తాయి. నెబ్యులా ద్రవ్యరాశి సుమారు 10,000 సౌర ద్రవ్యరాశి ఉంటుందని అంచనా. మూన్ ఎక్స్‌రే అబ్జర్వేటరీతో నెబ్యులాపై జరిపిన సర్వేలో ఆప్టికల్ రోసెట్ నెబ్యులా లోపల దట్టమైన పరమాణు మేఘంలో నిండిన అనేక నవజాత నక్షత్రాలు ఉన్నాయని వెల్లడైంది. మొత్తంగా, సుమారు 2500 యువ నక్షత్రాలు ఈ నక్షత్రఏర్పడే సముదాయంలో ఉన్నాయి. నిరంతరంగా కొనసాగుతున్న నక్షత్రనిర్మాణ కార్యకలాపాలలో ఎక్కువ భాగం ఈ బుడగలోని ఆగ్నేయం ప్రాంతంలోని దట్టమైన పరమాణు మేఘంలో జరుగుతోంది. బుడగలోని నక్షత్రాల మధ్య విస్తరించిన ఎక్స్‌రే గ్లో కూడా కనిపిస్తుంది. ఈ పరిణామాలే రోసెట్టే నెబ్యులాకు ఆకర్షణీయమైన కాంతులను సంతరించిపెట్టాయి.



## ఐక్యతతోనే సమస్యలు పరిష్కారం

### బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి జిల్లా కార్యదర్శి జాడి పోశం




**ప్రజాపక్షం/మంచిర్యాల :** భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం సమగ్ర చట్టాన్ని తీసుకురావాలని టిఎస్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి జిల్లా కార్యదర్శి జాడి పోశం అన్నారు. జిల్లా మూడవ మహాసభల విజయవంతం కోసం శుక్రవారం మంచిర్యాల పట్టణంలో లేబర్ అడ్డా వద్ద కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జాడి పోశం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో వేలాది మంది సభ్యులుగా ఉన్నారని, హక్కులను కాపాడేందుకు కార్మికుల ఐక్యత అవసరమని చెప్పారు. భవన నిర్మాణ కార్మికుల జీవనానికి అవసరమైన ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బోర్డులో ఉన్న నిధులను ఇతర అవసరాలకు కాకుండా కార్మికుల సంక్షేమానికి వినియోగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు శాతం సుమన్, పట్టణ కార్యదర్శి పొనగంటి ఏసేపు, చీకటి సత్యనారాయణ, కోశాధికారి గోశిక స్వామి, కొంకల రాజేష్, మామిడి గోపి , బండారి సత్తయ్య, దుర్గం సుధాకర్ పాల్గొన్నారు.

## వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధర పెంపుతో సామాన్యులపై భారం



**ప్రజాపక్షం/ఇల్లందు :** వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరల పెంపుతో సామాన్యులపై ఆర్థికభారం పడుతుందని, కేంద్రప్రభుత్వం పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని ఎఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ కె.సారయ్య డిమాండ్ చేశారు. సిపిఐ జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పట్టణంలోని పాతబస్టాండ్ సెంటర్‌లో గ్యాస్‌బండను వీపున మోస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్రప్రభుత్వం వంటగ్యాస్‌పై రూ.50లు పెంచి పేద, మధ్య తరగతి, సామాన్య పెనుభారం వేసిందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో క్రూడాయిల్ ధరలు తగ్గించినప్పటికీ భాజపా ప్రభుత్వం వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలపై భారం మోపడంపై మండిపడ్డారు. మోదీ ప్రభుత్వంలో నిత్యావసర వస్తువులు రోజురోజుకూ ఆకాశాన్ని అంటుతున్నాయని, పదకొండేళ్ల పాలనలో వంటగ్యాస్ ధరలు అనేకమార్లు పెంచుతూ మహిళలను మళ్లీ కట్టెలపొయ్యివైపు మళ్లించేలా చేస్తున్నారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దేవరరకొండ శంకర్, బంధం నాగయ్య, మండల కార్యదర్శి ఉడత ఐలయ్య, మాజీ వైస్ ఛైర్మన్ బాస శ్రీనివాస్, మాజీ కౌన్సిలరర్ కుమ్మరి రవిందర్, బొప్పిశెట్టి సత్యనారాయణ, తాండ్ర లక్ష్మీనారాయణ, మంచాల వెంకటేశ్వర్లు, కె.నగేశ్, బొల్లి కొమరయ్య, బొల్లి కొమరయ్య, సాంబమూర్తి, రాందాస్, ఎస్.కె.వలీ, నెల్లి కొమరయ్య, యాదగిరి, సుశీల, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిభాపూలే ఆశయసాధనకు పోరాడుదాం

### సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు

### ఘనంగా జ్యోతిభా పూలే జయంతి



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిభాపూలే ఆశయసాధనకు పోరాడదామని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. జ్యోతిభా పూలే జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లాకేంద్రంలోని సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ దేశంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా అణగారినవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబాపూలే కొనియాడారు. సమానత్వం లేని కాలంలో సత్యశోధక సమాజాన్ని ఏర్పాటు చేసి సమానత్వానికి కృషి చేశారన్నారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా, సంఘసంస్కర్తగా సేవలందించారని తెలిపారు. స్వాతంత్ర్యం సాధించి 79 సంవత్సరాలైనప్పటికీ ఇంకా సమాజంలో కుల వివక్షత, రెండు గ్లాసుల విధానం అక్కడక్కడ అంటరానితనం ఉందని, వీటిని రూపుమాపేందుకు, మహాత్మ జ్యోతిబాపూలే ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, మహిళల బలోపేతానికి మహాత్మా జ్యోతిబాపూలే చేసిన కృషి అపూర్వమన్నారు. సామాజిక ఉద్యమకారునిగా, కుల వివక్షతకు వ్యతిరేకంగా, అన్ని వర్గాల సమానత్వానికి కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే ఆశయ సాధనకు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు, బిసి హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మేకల శ్రీనివాసరావు, తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఏపూరి లతాదేవి, పోటు కళావతి, నాయకులు గాదె లక్ష్మినారాయణ, నూనె శశిధర్, తాటి నిర్మల, జ్వాలా నర్సింహారావు, మేకల రవికుమార్, పోటు పూర్ణచందర్‌రావు, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి :** మహాత్మా జ్యోతిభాపూలే జయంతిని శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లాకేంద్రంలోని లక్ష్మణాచారి భవనంలో నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.బాల్‌నర్సింహ్మ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాలకు చదువు చెప్పించాలని, ముఖ్యంగా మహిళలకు చదువునేర్పించాలనే తపనతో తనభార్య సావిత్రిబాయిపూలేతో కలిసి మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో సిపిఐ టౌన్ కార్యదర్శి గోపిచారి, ఎఐటియూసి జిల్లాప్రధాన కార్యదర్శి శివశంకర్, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి బండి లక్ష్మిపతి, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు మధుగౌడ్, జిల్లాసహాయ కార్యదర్శి శివకృష్ణ, బాలపీరు, శ్రీను, కుర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మహాత్మా జ్యోతిభాపూలే భారత ఆత్మగౌరవ శిఖరంగా వెలుగొందారని సిపిఐ జిల్లా కార్యదర్శి బృంగి బాలకిషన్ కొనియాడారు. పూలే జయంతి సందర్భంగా సురవరం వెంకటరామిరెడ్డి భవన్‌లో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొండపల్లి రాము, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, రాజశేఖర్, గణేష్, బాలరాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ ప్రతినిధి :** బహుజన వర్గాలకు విద్యను అందించి సామాజిక చైతన్యంతో అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం చేసిన బడుగుల విప్లవ జ్యోతి మహాత్మాజ్యోతిబా పూలే అని బికెఎంయు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ కొనియాడారు. శుక్రవారం మహాత్మాజ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని బికెఎంయు ఆధ్వర్యంలో కోతిరాంపూర్‌లోని జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సంధర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిబా పూలేకుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడని, మహిళలు చదువుకోవాల్సిందేనని పట్టుబట్టి వారి కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేసిన గొప్ప సంఘ సంస్కర్త అన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కూన రవీందర్, నల్లగొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.









## 'వర్కర్ టూ ఓనర్' ప్రారంభించాలి

### ఎఐటియుసి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కడారి రాములు, అజ్జ వేణు డిమాండ్

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేతన ఒప్పందం ప్రకారం కూలీ ఇస్తూ, బోనస్ చట్టం అమలు చేసి, వర్కర్ టూ ఓనర్ పథకం అమలు చేయాలని, విద్యుత్ సమస్య పరిష్కరించి పవర్లూమ్స్ త్వరగా ప్రారంభం అయ్యేలా చూడాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, జిల్లా అధ్యక్షుడు అజ్జ వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సుభాష్ నగర్ ఎఐటియుసి కార్యాలయంలో సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. యారన్ సబ్సిడీ 10 శాతం వెంటనే చెల్లించాలన్నారు. అన్నిరకాల పవర్ లూం సమస్యలు పరిష్కరించాలన్నారు. కనీస సౌకర్యాలైన మంచినీటి సౌకర్యం, టాయిలెట్‌ల సౌకర్యం కార్మికులకు కల్పించాలని కోరారు. సమావేశంలో సంఘం నాయకులు కెవి అనసూయ, మీసం లక్ష్మణ్, గాజుల పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.




## దండకారణ్యంలో ఆదివాసీలపై దాడులు ఆపాలి

### ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగసభ కరపత్రం ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** ఆదివాసీలపై దాడులకు వ్యతిరేకంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించనున్న బహిరంగ సభ కరపత్రాన్ని శుక్రవారం స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఆవిష్కరించారు. సందర్భంగా ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక కన్వీనర్ ముడిమడుగుల మల్లన్న మాట్లాడుతూ అడవులలో కోట్లాది అటవీ, ఖనిజ సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టడానికి 1990 నుంచి 2025 వరకు ఆపరేషన్ జన జాగరన్ అభియాన్, సల్వాజుడుం, గ్రీన్ హంట్, ఆపరేషన్ సమాధాన్, ఆపరేషన్ ఆనకొండ, చివరకు ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులను అడవుల నుంచి వెళ్లగొట్టే ప్రయత్నాలు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. అందులో భాగంగానే ఆరు నెలల పసిగుడ్డు మంగ్లీ సోడి మొదలు రేణుక మిడ్కో వరకు దాడులు, హత్యలు, అత్యాచారాలు కొనసాగిస్తున్నదని ఆరోపించారు. దీన్ని అడ్డుకోడానికి ఆదివాసీలకు అన్నివర్గాల ప్రజలు, దళితులు, మేధావులు, హక్కుల కార్యకర్తలు అండగా ఉండాలని కోరారు. భూమి, భుక్తి, విముక్తి , ఆత్మగౌరవం కోసం జరిగిన ఇంద్రవెల్లి పోరాటంలో ఆదివాసులపై జరిగిన హత్యకాండను నిరసిస్తూ ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తుందని తెలిపారు. ఈసభకు వక్తలుగా వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి. సిఎల్‌సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నారాయణరావు, సిపిఐ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు కట్ట విశ్వనాథ్, సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు, రైతులు, రైతు కూలీలు, కార్మిక కర్షక, మహిళా యువజన, విద్యార్థి నాయకులు పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కరీంనగర్ సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, కొయ్యడ సృజన్ కుమార్, విరసం బాలసాని రాజన్న, సిఎల్‌సి బొడ్డుపల్లి రవి, డిహెచ్‌పిఎస్ తాళ్లపల్లి లక్ష్మణ్, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జిందం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్ GREATER HYDERABAD

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



ప్రజాపక్షం/నాగారం: సిసి రోడ్డు పనులకు సహకరించిన మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్, పిసిసి ఉపాధ్యక్షులు వజ్రేష్‌యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలని నాగారం మున్సిపాలిటీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు రాజ్‌సుఖ్ నగర్ కాలనీ రోడ్ నంబర్‌లో నిర్మిస్తున్న సిసి రోడ్డును ఆయన పరిశీలించారు. సిసి రోడ్డుకు సహకరించిన వజ్రేష్ యాదవ్‌కు కాలనీవాసులతో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి, అన్నంరాజు సురేష్, సతీష్ గౌడ్, దాసు, వేణు గోపాల్, తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి కార్యక్రమాల్లో స్పీకర్

ప్రజాపక్షం/మర్పల్లి : వికారాబాద్ నియోజకవర్గంలోని మర్పల్లి మండల పరిధిలోని 18గ్రామాల లో శుక్రవారం స్పీకర్ ప్రసాద్‌కుమార్ సుడిగాలి పర్యటన చేశారు. మర్పల్లి మండలంలో మొత్తం రూ.5061కోట్లతో నూతనంగా వేసిన సిసిరోడ్డును ప్రారంభించారు. కొంశెట్టిపల్లి 38లక్షలు, మొగిలిగుండ్ల 18లక్షలు, పట్లూర్ 75లక్షలు, ఘణపూర్18లక్షలు, జంషెడ్‌పూర్ 8లక్షలు, రాంపూర్‌లో 10లక్షలు, మర్పల్లిలో 1.25కోట్లు, కోట్మర్‌పూర్ 40లక్షలు, సిరిపురం 40లక్షలు, నర్సాపూర్‌లో 18లక్ష, పిల్లిగుండ్ల18లక్షలు, నర్సపూర్‌తండా16లక్షలు, దర్గులపల్లి16లక్షలు, బిల్కల్ 21లక్షలు, మల్లిఖర్జునగిరిలో 18లక్షలతో అభివృద్ది కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అనంతరం రామపూర్ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి గర్బిణీలకు, బాలింతలకు, చిన్నారులకు ఇచ్చే పోషక పదార్థాలను స్పీకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వికారాబాద్ నియోజకవర్గంను అన్ని రంగాల్లో అభివృద్దికి చేస్తు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి అందిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలిపారు. గ్రామాలలో పంచాయితీరాజ్ రోడ్ల నిర్మాణానికి అవసరమైన నిధులను మంజూరు చేయిస్తామని, ప్రజలు కోరిన మేరకు రోడ్లు, డ్రైనేజీ, పొలాలకు వెళ్లే దారులకు నిధులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు. రాష్ట ప్రభుత్వ పేదలకు సన్నబియ్యం అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అధికారులు పాల్గోన్నారు.

## ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీలో మాజీ ఎమ్మెల్యే పర్యటన



ప్రజాపక్షం/ నిజాంపేట్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం డివిజన్ ఒక్షిత్ హిల్ వ్యూ కాలనీలో మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పర్యటించారు. కాలనీలో పాదయాత్ర చేసి స్థానికంగా నెలకొన్న సమస్యలను కూన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ గత పాలకుల పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధిని మరిచారని అన్నారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా నిధులను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బుచ్చిరెడ్డి, నరేశ్ రెడ్డి, కృష్ణ గౌడ్, సురెందర్, రామా నాయుడు, తదితరులు పాల్గొన్నారు.





## వక్ఫ్ చట్టం సవరణ బిల్లు ఉపసంహరించుకోవాలి

ప్రజాపక్షం/ఘట్‌కేసర్ : జామా మసీద్ ముస్లిం సోదరులు శుక్రవారం ప్రార్థనల తర్వాత వక్ఫ్ బిల్లుకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జామా మసీద్ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వక్ఫ్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోకపోతే బిల్లును ఉపసంహరించుకునే వరకు మేమంతా కలిసికట్టుగా నిరసనలు చేస్తామని వక్ఫ్ భూములను కాజేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ ఖాయ్యూం, ప్రధాక కార్యదర్శి నబి, ఫారుక్, సిరాజ్, ఖలీల్, కమిటి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్స్ పోటీలో వీఆర్ఎస్ విజ్ఞాన్ జ్యోతి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాపక్షం/ నిజాంపేట్ : జాతీయ స్థాయి రోబోటిక్స్ పోటీలో వీఆర్ఎస్ విజ్ఞాన్ జ్యోతి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. మార్చి29, 30 తేదీలలో ఐఐటి ఢిల్లీలో జరిగిన టక్రేడియన్స్ జాతీయ స్థాయి రోబోటిక్స్ పోటీలో వీఆర్ఎస్ విజ్ఞాన్ జ్యోతి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు తమ అసాధారణమైన ప్రతిభను ప్రదర్శించారు. దేశ వ్యాప్తంగా ప్రతిభావంతులైన యువతతో పోటీ పడుతూ వీఆర్ఎస్ విద్యార్థులుఅత్యుత్తమ ప్రదర్శనతో రెండవ స్థానం సాధించారు. ఈ పోటీలో 138 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో 34 జట్లు తుది దశకు అర్హతను సాధించాయి. ఇందులో వీఆర్ఎస్ స్కూల్ నుండి ఆరు జట్లు ఫైనల్‌కి ఎంపికయ్యాయి. తుది పోటీలో వీఆర్ఎస్ విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం, సమస్యల పరిష్కరణ సామర్థ్యం, నూతన ఆలోచనలను ప్రదర్శించి జ్ఞానాన్ని చాటుకున్నారు. వీరి రోబోటిక్స్ మోడల్ అర్దుయినో ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ ఉపయోగించి రూపొందించారు. ఇది సి ప్లస్ ప్లస్ కి సమానమైనది. కోడింగ్, లాజికల్ థింకింగ్ మరియు ఇంజనీరింగ్ సూత్రాలను సమర్థవంతంగా ఉపయోగించి విజయం సాధించారు. ఈ విశేష విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. విజేతలను పాఠశాల ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ రమణ వల్లూరుపల్లి విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు. రోబోటిక్స్ విజేతలతో పాటు సర్వసాధారణంగా పాఠశాల ఫస్ట్, సెకండ్ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ఈ కార్యక్రమంలో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ విద్యారంగంలో, సాంకేతిక రంగంలో విద్యార్థులు సాధించిన విజయాల పట్ల పాఠశాల గర్వంగా ఉందని అన్నారు. పాఠశాల భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు.



# ఆస్తిపన్ను వసూళ్లలో... జిహెచ్ఎంసి కొత్త రికార్డు

☞రూ.2038 కోట్ల మైలురాయి దాటిన పన్ను వసూళ్లు
☞ఈ సంవత్సరం రూ.3 వేల కోట్లు వసూలే లక్ష్యం
జిహెచ్ఎంసి కమిషనర్ డాక్టర్ కె. ఇలంబర్తి





ప్రజాపక్షం/హైదరాబాద్ : అభివృద్ధి పనుల కోసమే ఆస్తిపన్ను ద్వారా సమకూరిన ఆదాయాన్ని ఖర్చు చేస్తామని జిహెచ్ఎంసి కమిషనర్ డాక్టర్ కె.ఇలంబర్తి అన్నారు. ప్రజలు చెల్లించే ఆస్తిపన్నులో ప్రతి రూపాయికి న్యాయం చేస్తామని తెలిపారు. జిహెచ్ఎంసికి 2024–25 ఆర్థిక సంవత్సరానికి రికార్డ్ స్థాయిలో ఆస్తిపన్ను సమకూరిన నేపథ్యంలో, అందుకు కృషి చేసిన రెవెన్యూ అధికారులు, బిల్ కలెక్టర్లు, ట్యాక్స్ ఇన్ స్పెక్టర్లు, ఎఎంసిలు, డిప్యూటీ కమిషనర్లకు శుక్రవారం బంజారాహిల్స్‌లోని బంజారా భవన్‌లో అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ ఆస్తిపన్నుకు సంబంధించిన సమస్యలను ఆరు నెలల్లో ఆన్‌లైన్‌లోనే పరిష్కరించాలని నిర్ణయించామని వెల్లడించారు.

నగరంలో చేపట్టిన జిఐఎస్ సర్వే ద్వారా 9 లక్షల ఆస్తుల సర్వే పూర్తయిందన్నారు. దాని వల్ల ఆస్తిపన్ను వసూళ్లు మరింత పెరిగొచ్చు అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.3 కోట్ల లక్ష్యంగా నిర్దేశించుకున్నామని కమిషనర్ ఇలంబర్తి వెల్లడించారు. రూ. 2 వేల కోట్లకు పైగా ఆస్తిపన్ను వసూలు చేయడంలో క్షేత్రస్థాయి అధికారులు బాగా పని చేశారని వారిని ఆయన అభినందించారు. ఆస్తిపన్ను వసూళ్లలో జిహెచ్ఎంసి రికార్డ్ స్థాయిలో అద్భుతమైన వసూళ్లను సాధించి చరిత్ర సృష్టించిందన్నారు. రికార్డు స్థాయిలో ఈ సంవత్సరం ఆస్తిపన్ను లక్ష్యాన్ని మించి పన్ను వసూలు కావడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. పన్ను వసూలు ఎంత ఎక్కువగా వస్తే ప్రజలకు అంత మెరుగైన సేవలు అందించేందుకు వీలవుతుందన్నారు.

ఎన్నో అభివృద్ధి పనుల ద్వారా ప్రజలకు మౌలిక వసతులు కల్పన, సుస్థిర అభివృద్ధి జరగాలంటే పన్నుల వసూలు సవ్యంగా జరగాలన్నారు. ఆస్తి పన్ను బకాయిలపై వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఓటిఎస్) పథకం అమలుతో మంచి ఫలితాలు వచ్చాయని తెలిపారు. అధికారులు, ఆయా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పన్ను చెల్లింపుదారులను ప్రోత్సహించడంతో ఈ ఏడాది అత్యధికంగా పన్ను వసూలైందన్నారు. పూర్తి బాధ్యత, శ్రద్ధతో పన్నుల వసూళ్లలో భాగస్వామ్యులైన వివిధ కేటగిరీ ఉద్యోగులు, అధికారులను ప్రతి ఒక్కరిని ఈ సందర్భంగా కమిషనర్ అభినందించారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది రూ.121కోట్లకు పైగా ఆస్తిపన్ను అదనంగా సమకూరిందన్నారు. గత ఆర్థిక సంవత్సరం 2023–2024లో ఆస్తి పన్ను రూ.1917కోట్లు వసూలు కాగా, 2024–2025 ఆర్థిక సంవత్సరం రూ.2038 కోట్లపైగా పన్ను వచ్చిందన్నారు. ఎస్టేట్ విభాగం నుండి కూడా ఈ సంవత్సరం రెవెన్యూ పెరిగిందని చెప్పారు.

ఈ సందర్భంగా అత్యధికంగా పన్ను వసూళ్లు చేసిన బిల్ కలెక్టర్లకు, ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్లకు ఈ సందర్భంగా ప్రశంసా పత్రాలు, మెమెంటోలను కమిషనర్ అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్లు అనురాగ్ జయంతి, వేణుగోపాల్ రెడ్డి, సి.ఎస్. రఘు ప్రసాద్, వేణుగోపాల్, సామ్రాట్ అశోక్, సరోజ, జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, ఉపేందర్ రెడ్డి, ఎన్. రవికిరణ్, వెంకన్న, చీఫ్ సిటీప్లానర్ కె. శ్రీనివాస్, జాయింట్ కమిషనర్(రెవెన్యూ) మహేష్ కులకర్ణి, డిప్యూటీ కమిషనర్లు, ఐటి విభాగం అధికారులు పాల్గొన్నారు.

# బలహీనవర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాఫూలే


## పలుచోట్ల ఘనంగా జయంతి వేడుకలు



ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి: జిల్లాలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంతో పాటు వివిధ ప్రాంతాల్లో శుక్రవారం జ్యోతిబాఫూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖాధికారి టి.ఝాన్సి, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖాధికారి జి.వినోద్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖాధికారి సాంబశివరావు, జిల్లా పరిపాలనాధికారి ఎల్.రామ్మోహన్, కల్లుగీత కార్మిక సంఘ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు నర్సయ్య తదితరులు కల్సి జ్యోతిబాపూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

**జవహర్‌నగర్‌లో....**జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ కూడలిలో ఎఐటియుసి





మండల అధ్యక్షుడు అంబాల ఎల్లయ్య అధ్యక్షత న సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి తోటపల్లి శంకర్ జ్యోతి బాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దర్శనం యాదగిరి, గిరిజన సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి వి.స్వరూప నాయక్, ఎఐటియుసి మండల అధ్యక్షుడు అంబాల ఎల్లయ్య, గిరిప్రసాద్ నగర్ శాఖ కార్యదర్శి కొండ సత్యం సాగర్, సిపిఐ సీనియర్ నేత అశోక్ చారి, మహిళా సమాఖ్య నాయకురాలు మల్లిక తదితరులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో....**మల్లాపూర్‌లోని ఎలిఫెంట్ సర్కిల్ వద్ద జ్యోతిరావు పూలే విగ్రహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డితో కల్సి పూలమాలలు వేసిఘన ం గా నివాళులర్పించారు.

**గౌతంనగర్‌లో...**

గౌతంనగర్ చౌరాస్తాలో జరిగిన జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వాసంశెట్టి శ్రీనివాస్, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్, బలరాం, వెంకటయాదవ్, బాలసుబ్రహ్మణ్యం, మంగేష్, తదితరులు, అదే ప్రాంతం లో జరిగిన మరో కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




**సైనిక్‌పురిలో...**సైనిక్‌పురిలోని పూలే విగ్రహానికి గున్నాల చంద్రశేఖర్ యాదవ్, మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివ గౌడ్‌లు పూలేకు నివాళులర్పించారు. సిపిఐ ఆల్వాల్ మండల సమితి ఆధ్వర్యంలో మండల కార్యదర్శి కె.సహదేవ్, జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహిళల సామాజిక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. ఈ కార్యక్రమంలో వంశరాజ్, మల్లేష్, రైతు సంఘం ఎఐఎస్ అధ్యక్షుడు డి. జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.



**ఘట్‌కేసర్:** మహాత్మా జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను అడ్‌హాక్ కమిటి కన్వీనర్ బర్ల దేవేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ళ ముత్యాలు యాదవ్, మాజీ రైతుసమన్వయ అధ్యక్షులు కొంతం అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షులు కోరుబోతు నాగరాజ్ ముదిరాజ్ యూత్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ కుతాడి రవీందర్, జహంగీర్, డిసిసి కార్యదర్శి ఉల్లి ఆంజనేయు లు యాదవ్, మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ ప్రసా ద్, తదితరులు పాల్గొన్నారు.

**కుషాయిగూడలో:** కుషాయిగూడ కూరగాయల మార్కె ట్ వద్ద కుషాయి గూడ వెల్ఫేర్ అసోసియేషన్, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సింగిరెడ్డి సోమ శేఖర్‌రెడ్డి,
పనగట్ల చక్రపాణిగౌడ్, అంబేద్కర్ యూత్ అధ్యక్షులు క్యాత దినేష్, గణేష్‌గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

**నిజాంపేట్‌లో:** కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధిలోని సుభాష్‌నగర్ డివిజన్ జీడిమెట్ల బస్ డిపో వద్ద జ్యోతిరావ్ పూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే కెపి వివేక్ విచ్చేసి జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చూపిన బాటలో ప్రతిఒక్కరు పయనించాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు హేమలత సురేశ్ రెడ్డి, సత్యనారాయణ, నాయకులు మన్నెరాజు, శ్రీకాంత్, బాస్కర్, అశోక్, సిద్ధిక్, ఉమాదేవి, కవిత, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

**బాచుపల్లిలో...** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి, రాజీవ్ గాంధీ నగర్‌లో జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశ్ ముదిరాజ్ విచ్చేసి జ్యోతిరావ్ పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కాసాని సుధాకర్ ముదిరాజ్, నాయకులుచంద్రహాస్, తదితరులు పాల్గొన్నారు.

**చర్లపల్లిలో** : బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు జ్యోతిరావు పూలే అని టిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి నీరుగొండ సతీష్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మల్లేష్ వంశరాజ్, శివానంద్, గోబెర్ రమేష్, శంకర్ వంశరాజ్, రాజు వంశరాజ్, తదితరులు పాల్గొన్నారు.

**అల్వాల్‌లో:** మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా సిపిఐ పార్టీ అల్వాల్ మండల సమితి ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం ఏఐకేఎస్ అధ్యక్షులు డి. జంగయ్య, ప్రధాన కార్యదర్శి నిమ్మల నర్సింలు, భవన నిర్మాణ కార్మికులు వై.వె ంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

**బోడుప్పల్‌లో** : ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీల సంక్షేమ సంఘాల సమైక్య ఫడరేషన్ చైర్మన్ డాక్టర్ రాపోలు రాములు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. రాపోలు సందీప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రాపోలు సువర్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు నెలల ఉచిత కుట్టు మిషన్ శిక్షణ పూర్తయిన సందర్భంగా మహిళలకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎడ్ల శ్రీనివాసరెడ్డి, అధ్యక్షుడు అబ్రహం లింకన్, ప్రధాన కార్యదర్శి గడ్డం యాదగిరి, రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నిర్మల, ఫడరేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

**వికారాబాద్‌లో** : వికారాబాద్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహత్మాజ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా కలెక్టర్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, ఉపేందర్, మల్లేశం, మోహన్‌బాబు డిఎంహెచ్ఓ తదితరులు పాల్గోన్నారు.

**కుత్బుల్లాపూర్‌లో:** శుక్రవారం గాంధీనగర్ ఎఐటియుసి కార్యాలయం వద్ద తెలంగాణ రాష్ట్ర బిసి హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్, మున్సిపల్ సంఘం జిల్లా అధ్యక్షులు హరినాథ్ రావులు పాల్గొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు.



మహిళలకు, నిమ్న కులాల వారికి విద్య దాని ద్వారా మాత్రమే సాధ్యమని జ్ఞానోదయం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు యాదగిరి, సిపిఐ గిరినగర్ శాఖ కార్యదర్శి యాకుబ్, నవీన్, డివిజన్ కాంగ్రెస్ బీసీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ విలువలు కాపాడేందుకే
## 'జై బాపు—జైభీమ్—జై సంవిధాన్'




ప్రజాపక్షం/నిజాంపేట్ : రాజ్యాంగ విలువలు, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమమని రాష్ట్ర కాంగ్రెస్ నేత కొలను శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో భారీ ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. నిజాంపేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లిలోని 1 డివిజన్‌లో పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ నాయకులు నినాదాలు చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌లు కొలను వీరేందర్ రెడ్డి, చిట్ల దివాకర్, ఇంద్రజిత్ రెడ్డి, ఆవుల జగదీశ్, కాంగ్రెస్ నాయకులు కొలను జీవన్ రెడ్డి, హరియా నాయక్, రాజిరెడ్డి, ఇందిరా, వాసు, మదుసూదన్ రెడ్డి, శ్రీనివాస్ రావు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.




**బోడుప్పల్‌లో** : ఏఐసీసీ పీసీసీ పిలుపు మేరకు మేడ్చల్ నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో జై బాపు,జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ రక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగమని అలాంటి రాజ్యాంగాన్ని రక్షించుకోవడం మన అందరి హక్కు బాధ్యత అని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పోగుల నర్సింహా రెడ్డి, బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, ప్రధాన కార్యదర్శులు, మాజీ కార్పొరేటర్లు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిపిఐ నాయకుడు మృతికి సంతాపం

ప్రజాపక్షం/శామీర్‌పేట : తూంకుంట మున్సిపాలిటి అంతాయిపల్లికి చెందిన కామ్రేడ్ సిపిఐ సీనియర్ నాయకుడు అక్కోళ్ల నర్సింహా(56) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఇట్టి విషయాన్ని సిపిఐ కార్యకర్తల ద్వార తెలుసుకున్న మేడ్చల్ జిల్లా సిపిఐ కార్యదర్శి డిజి సాయిలుగౌడ్ హుటాహుటిన అంతాయిపల్లికి చేరుకుని నర్సింహా భౌతిక కాయానికి సిపిఐ పార్టీ జెండా కప్పి ఘనంగా నివాళ్లర్పించారు. నర్సింహా భార్య అక్కోళ్ల కలమ్మను వారి కుటుంబీకులను పరమార్శించి మనో ధైర్యాన్ని నింపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సింహా పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని, ఎన్నో భూపోరాట సమస్యలపై పోరాటాలు చేశాడని గుర్తు చేశారు. నర్సింహా కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్ డిజి నరేంద్రప్రసాద్, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి జంగయ్య, ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి నిమ్మల నర్సింహా, మాజి సిపిఐ మండల కార్యదర్శి మహేందర్, స్థానిక ప్రజలు, రైతులు, పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నా రు.





# మహానగరి
గ్రేటర్ హైదరాబాద్
GREATER HYDERABAD

## అక్రమ లేఔట్లను అడ్డుకోవాలి : సిపిఐ



**ప్రజాపక్షం/గండిపేట:** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండపల్లి గ్రామంలో సర్వే నంబర్ 212, 213 లో అక్రమ లేఅవుట్లను అడ్డుకోవాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు రాచమల్ల యాదగిరి, మండల కార్యదర్శి నర్రగిరి, ఎఐటియుసి మండల అధ్యక్షుడు అన్నపు ప్రభు అధికారులను డిమాండ్ చేశారు. శంషాబాద్ మండలం 111 జీవో పరిధిలో ఉన్నందున అనుమతి లేకుండా రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలకు పాల్పడుతున్నారు. ఆ విషయాన్ని స్థానిక మండల, మున్సిపాలిటీ అధికారులకు తెలిసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పనులను నిలిపివేయాలని, లేనియెడల హై డా కమిషనర్‌కు ఫిర్యాదులు చేస్తామని వారు డిమాండ్ చేశారు.

## అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యం

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజాపక్షం/షాద్‌నగర్ :** అన్నివర్గాలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వివరించారు. శుక్రవారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 17వ వార్డు నెహ్రునగర్ కాలనీలో సన్నబియ్యం లబ్ధిదారు మంజుల ఇంట్లో సహపంక్తి భోజనం చేశారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న సన్న బియ్యం ఎలా ఉన్నాయి.. ఏమైన ఇబ్బందులు ఉన్నాయా..అని అడిగి తెలుసుకున్నారు. గతంలో దొడ్డు బియ్యం ఇచ్చే వారని దాంతో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొనే వాళ్ళమని, నేడు సన్నబియ్యం ఇవ్వడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేస్తుండటంతో ఇంటిల్లిపాది ఎంతో సంతోషంగా భోజనాలు చేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా పేదలకు సన్నబియ్యం సరఫరా చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, సర్వర్ పాషా, కృష్ణారెడ్డి, కొంకళ్ళ చెన్నయ్య, వన్నాడ ప్రకాష్ గౌడ్, సయ్యద్ ఖదీర్, జాంగారి పాండులు, లింగారెడ్డిగూడ అశోక్, సీతారాములు పాల్గొన్నారు.

## లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలి

కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్‌లోని మైల్‌స్టోన్ కాలనీలో విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, మరి కొన్ని కాలనీల్లో లోవోల్టేజ్ సమస్యలు ఉన్నాయని వాటిని తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శుక్రవారం డివిజన్లోని మైల్‌స్టోన్ కాలనీ వాసులతో కలిసి లోవోల్టేజ్ సమస్యను పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఎడి రామచంద్రయ్య స్థానిక కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి, కాలనీ వాసులు కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ కాలనీల్లో లోవోల్టేజ్ ఉన్న కాలనీలను గుర్తించి అదనపుగా ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటేష్, ఉపాధ్యక్షులురాజిరెడ్డి, కోశాధికారి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సునీల్, బాబు, అన్నపూర్ణ, వైష్ణవి, సరిత, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల పోస్టర్ ఆవిష్కణ




**ప్రజాపక్షం/గండిపేట:** భవన నిర్మాణ కార్మిక సంఘం (ఎఐటియుసి) తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు ఏప్రిల్ 21, 22 శంషాబాద్‌లోని ఎలైట్ హోటల్లో రెండు రోజులపాటు జరగనున్న సందర్భంగా బహిరంగ సభ పోస్టర్‌ను శుక్రవారం శంషాబాద్ మండల కేంద్రంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ మహాసభలకు కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్‌రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి కన్య గారి నరసింహారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు నర్రగిరి సక్రు నాయక్ అన్నపు ప్రభ ఎండి షకిల్ ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రజతోత్సవ సభకు చెక్కు అందజేత



**ప్రజాపక్షం/షాబాద్ :** బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తన వంతు విరాళంగా రూ. 25 లక్షల చెక్కును మాజీ మంత్రి కేటిఆర్‌కు అందజేసిన్నట్లు షాబాద్ మాజీ జడ్పిటిసి పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సహాయ సహకారలు అందించాలని తెలిపారు. చేవెళ్ల ప్రాంత పార్టీ పెద్దలు సబితా ఇంద్రారెడ్డి, పట్నం నరేందర రెడ్డి అడుగు జాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతం చేయడానికి నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.

## వరంగల్ మహాసభకు తరలాలి



**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ మహాసభలను దిగ్విజయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్ గుప్తా పిలుపునిచ్చారు. శుక్రవారం డివిజన్లోని వారి కార్యాలయంలో డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల రవికుమార్ గుప్తా, డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. డివిజన్ నుంచి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరవాలని కోరారు. స్థానిక ఎంఎల్ఎ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నాయకత్వంలో వరంగల్‌లో జరిగే పార్టీ రజతోత్సవాలని జయప్రదం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గొని శ్రీధర్ గౌడ్, మధుగౌడ్, ఆనంద రాజ్, అజయ్ యాదవ్, మల్లేష్ గౌడ్, చాపల శ్రీనివాస్ యాదవ్, జైపాల్‌రెడ్డి, కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లాకు మోటార్లు బిగిస్తే జరిమానా, కేసు

జలమండలి అధికారుల హెచ్చరిక

అక్రమంగా బిగించిన మోటార్లు స్వాధీనం





**ప్రజాపక్షం/హైదరాబాద్ :** పైపులైన్ నల్లాలకు మోటార్లు బిగిస్తే జరిమనా విధించడంతో పాటు కేసులు నమోదు చేస్తామని జలమండలి అధికారులు హెచ్చరించారు. శుక్రవారం జలమండలి అధికారులు పలుచోట్ల తనిఖీలు చేశారు. పైపులైన్‌కు నేరుగా విద్యుత్ మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న వినియోగదారులను గుర్తించి జలమండలి విజిలెన్స్ సిబ్బంది మోటార్లు సీజ్ చేశారు. ఓ అండ్ ఎం డివిజన్ నంబర్2, మూసారాంబాగ్ సెక్షన్ పరిధిలోని శాలివాహన నగర్ రోడ్ నంబర్ 12,13,14 ప్రాంతాల్లో పర్యటించి, పైపులైన్‌కు అక్రమంగా బిగించిన 8 మోటార్‌లను స్వాధీనం చేసుకున్నారు. వినియోగదారులు ఇలా తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడితే, వారిపై జలమండలి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు మోటార్లు సీజ్ చేస్తామన్నారు. రెండోసారి మోటార్లు బిగిస్తే రూ.5 వేలు జరిమానా విధించి కేసులు నమోదు చేస్తామన్నారు. వినియోగదారులెవరూ నల్లాలకు మోటార్లు బిగించవద్దని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ తక్కువ ప్రెజర్‌తో నీరు సరఫరా అయినా, లేదా నీటి సరఫరాలో ఏవైనా ఇతర సమస్యలు తలెత్తినా తమకు దగ్గరలోని సంబంధిత మేనేజర్, డిజిఎం, జిఎం అధికారులను సంప్రదించాలని అధికారులు సూచించారు. జలమండలి కస్టమర్ కేర్ నెంబరు 155313కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చు అని సూచించారు. వాటిపై తప్పకుండా తగిన చర్యలు తీసుకుని, సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

### కొండాపూర్ ఫిల్లింగ్ స్టేషన్ తనిఖీ చేసిన జలమండలి ఇడి మయాంక్ మిట్టల్

జలమండలి ఓ అండ్ ఎం డివిజన్15 కొండాపూర్ లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మయాంక్ మిట్టల్ శుక్రవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో ట్యాంకర్ డిమాండ్ అధికంగా ఉన్న కొండాపూర్ ఆయన సందర్శించారు. ట్యాంకర్ బుకింగ్ స్టేటస్, రోజుకు ఎన్ని ట్యాంకర్లు బుక్ అవుతున్నాయి?, ఎన్ని డెలివరీ చేస్తున్నారు? తదితర వివరాలు తనిఖీ చేశారు. అనంతరం తాగునీరు సరఫరా, సీవరేజ్ పనులు, రెవెన్యూ బిల్లింగ్, కలెక్షన్, ఎంసిసి ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై ఆరా తీశారు. కొండాపూర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో 2ఫిల్లింగ్ పాయింట్స్, 28 ట్యాంకర్లు ఉండగా, రోజుకి 300 ట్రిప్పులు డెలివరీ చేస్తున్నారు. సందర్శనలో సిజిఎం నారాయణ, జిఎం బ్రిజేష్ ఉన్నారు.



## పూలేకు టిడిపి నివాళి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు ఎం.అరవింద్ కుమార్ గౌడ్ అన్నారు. దోమల్‌గూడ నగర పార్టీ కార్యాలయంలో టిడిపి సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు పి.సాయిబాబా ఆధ్వర్యంలో జరిగిన జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబర్‌పేట్‌లోని అలీ కేఫ్ చౌరస్తాలోని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అరవింద్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజకీయంగా అధికారం కల్పించాలన్నదే పూలే ఆశయమని, ఆయన ఆశయ సాధన కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నల్లెల్ల కిషోర్, బాల్‌రాజ్ గౌడ్, ఎస్.ప్రకాష్, శ్రీనివాస్‌గౌడ్, ఎం.రాజు, జాన్సీ, ప్రమీల, ఎబిఆర్.మోహన్, జగదీష్ గౌడ్, ప్రసాద్, రామారావు, బి.రాజు, సుక్రవేది, మహేంధర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా విద్యకు మార్గదర్శకుడు..

అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్



**ప్రజాపక్షం రంగారెడ్డి ప్రతినిధి:** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు మార్గదర్శకులు మహాత్మా జ్యోతిబా పూలే అని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ అన్నారు. జ్యోతిబాపూలే జయంతి సందర్బంగా శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నేటితరం మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాలను స్పూర్తిగా తీసుకోవాలన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా సమాజం కోసం పోరాడిన, బహుజన తత్వవేత్త సామాజిక దార్శనికుడు జ్యోతిబా పూలే అని, ఆయన ఆశయసాధనకు కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు బి.రమేష్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, బిసి సంక్షేమ అధికారి బి.కేశురాం, పిడి మెప్మా మల్లీశ్వరి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి శ్రీనివాస్, పద్మావతి, డిపిఆర్‌ఒ పిసి.వెంకటేశం, బిసి ఫ్రంట్ చైర్మన్ జి.మల్లేష్ యాదవ్, వడ్డెర సంఘం ప్రతినిధి బోసు రవి, కల్లు గీత కార్మిక సంఘం ప్రతినిధి సుధాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన భూములు వారికే ఇవ్వాలి

గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శివ ప్రచండ



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి :** కొండగల్ తండా ప్రజల భూసమస్యను పరిష్కరించి గిరిజన భూములు గిరిజనులకు ఇవ్వాలని గిరిజన సమాఖ్య రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ ప్రచండ డిమాండ్ చేశారు. శంకర్‌పల్లి మండలంలోని కొండకల్ తాండలో గిరిజనుల ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలు శుక్రవారం 91 రోజులకు చేరుకుంది. ఈ సందర్బంగా శివ ప్రచండ మాట్లాడుతూ కొండకల్ తండా లో వివిధ సర్వే నంబర్లలో గల భూములు గిరిజనులకు చెందినవి కాగా అమాయక గిరిజన ప్రజలని మాయ మాటలు చెప్పి వారికి సంబంధించిన భూములను కొన్ని సంస్థలు కొంతమంది వ్యక్తులు తమ చేతిలోకి తీసుకుని గిరిజనులకు అన్యాయం చేస్తున్నారన్నారు. 91రోజులుగా దీక్షలు చేస్తున్న కొండకల్ తండా ప్రజల సమస్యలు ప్రభుత్వం పట్టించుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు అన్యాయం జరిగితే సహించేది లేదని గిరిజనుల భూములు గిరిజనులకు దక్కేంత వరకు పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాత్లావత్ లక్ష్మణ్ నాయక్, రవి రాథోడ్, శంకర్ రాథోడ్, చందర్ నాయక్, ఎం.సత్యనారాయణ, కె.వసుంధర, మూడావత్ చంద్రకళ, శంకరమ్మ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## పూలే ఆలోచనా విధానం ఆచరణీయం

రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్



**ప్రజాపక్షం/గండిపేట :** మహాత్మా జ్యోతిభా పూలే ఆలోచన విధానం ఆచరణీయమని రాజేంద్ర నగర్‌ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల్లో పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని జ్యోతిబా పూలే విగ్రహాలు,చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపి విహెచ్ హనుమంతరావు, మాజీ మండలి చైర్మన్ స్వామి గౌడ్, మాజీ జాతీయ బిసి కమిషనర్ సభ్యులు ఆచార్య, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేశం, మహేందర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుమార్ పాల్గొన్నారు.

**షాద్‌నగర్ :** షాద్‌నగర్ పట్టణంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి నివాలర్పించారు. బిసి మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానవపాటి ప్రదీప్‌కుమార్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యుసెట్ శ్రీను, యువత అధ్యక్షుడు ఏవీఎం శ్రీధర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

**షాబాద్ :** జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గుడి మల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మెన్ కావలి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా వివిధ పార్టీల నాయకులు, కుల సంఘాల నాయకులు జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బిసి సంఘం రాష్ట నాయకులు బర్క కృష్ణయ్య, రాపోలు నర్సింలు, కాంగ్రెస్ యువ నాయకులు దండు రాహుల్ గుప్త, రమేష్ యాదవ్, కమ్మరి శ్రీను, అశోక్ తదితరులు ఉన్నారు.





## బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి..

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి




**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్ :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా హస్తినాపురం డివిజన్‌లోని జడ్పీ రోడ్ వై జంక్షన్ వద్ద బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కంచర్ల శివరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే జయంతిలో ఎంఎల్ఎ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొన్నారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళిలర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతకి కృషి చేసిన మహానీయుడు పూలే అన్నారు. మహిళా హక్కుల కోసం పోరాడి సాధికారత కల్పనకు కృషి చేసిన మహనీయుడన్నారు. దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా, అంటరానితనం రూపుమాపడానికి పూలే పోరాడారని తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆందోజు సత్యం చారి, నారగోని శ్రీనివాస్ యాదవ్, సయ్యద్, బాలం ఈశ్వర్, అనిత, శ్రీనివాస్ నాయక్, సల్వాచారి, ఇబ్రహీం, కృష్ణ, వేణు తదితరులు పాల్గొన్నారు.

**సరూర్‌నగర్ :** బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాత్మా జ్యోతిరావు పూలే అని గడ్డిఅన్నారం డివిజన్ మాజీ కార్పోరేటర్‌లు భవాని ప్రవీణ్‌కుమార్, గద్దగంటి రమేష్‌ముదిరాజ్‌లు అన్నారు. శుక్రవారం డివిజన్ పరిధిలోని సరస్వతినగర్ కాలనీలో జక్కుల శ్రీశైలంయాదవ్ ఆధ్యక్షతన జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళిలర్పించారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి, ప్రదీప్‌గౌడ్, కృష్ణ, యాదశంకర్, విక్కిగౌడ్, నర్సింహా, శైలజ, మల్లిక, విజయలక్ష్మి , అరుణ, పరమేశ్వరి, వాణి, లక్ష్మి , హసీనా, ఉమ, నాగమణి, వరలక్ష్మి , ఉష తదితరులు పాల్గొన్నారు.



# జ్యోతిభాపూలే ఆశయ సాధనకు కృషి చేద్దాం

సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి

**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి:** సమ సమాజ స్థాపన, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషిచేసిన మహానుభావుడు మహాత్మా జ్యోతిభా పూలే ఆశయసాధనకు కృషి చేద్దామని అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి పిలుపునిచ్చారు. శుక్రవారం మహాత్మా జ్యోతిభా పూలే జయంతిని సిపిఐ బాలాపూర్ మండల సమితి కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రవీంద్రచారి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు విద్యను అందించేందుకు తన జీవితాన్ని అంకితం చేసిన మహాత్ముడు జ్యోతిభాపూలే అని, ఆయన ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో బాలాపూర్ మండల మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి బండ యాదమ్మ, జిల్లా బిసి ఉపాధ్యక్షుడు దేరంగుల శంకరయ్య, జిల్లా గిరిజన సమైక్య ట్రెజరీ రామావత్ శత్రు నాయక్, బాలాపూర్ మండల గిరిజన సమైక్య ప్రెసిడెంట్ జె.రెడ్యానాయక్, సోమ్లా నాయక్, మహమ్మద్ హుస్సేన్, శ్రీనివాస్, రాజు పాల్గొన్నారు.



**శేరిలింగంపల్లి :** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని శేరిలింగంపల్లి సిపిఐ మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి సిపిఐ కార్యదర్శి రామకృష్ణ హాజరై జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రజానాట్యమండలి అధ్యక్షుడు కె. సుధాకర్, గోపి, కొండల్, శ్రీనివాసులు, సిపిఐ నాయకులు దేవేందర్ యాదవ్, నారయణ, నరసమ్మ, ఏఐఎస్ఎఫ్ నితిష్ తదితరులు పాల్గొన్నారు.

**ఎల్‌బి నగర్ :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన మహానేత, మహిళా విద్యకి మార్గదర్శకుడైన మహాత్మా జ్యోతిరావు పూలే సేవలు మరువలేమని ఎల్‌బి నగర్ సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హయత్ నగర్ సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన విగ్రహాలను పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ పూలే ఆశయ సాధనకు నేటి యువత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శేషురాజుపల్లి శ్రీదేవి, సహాయ కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీవర్ధన్‌రెడ్డి, ఏఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి రమావత్ సక్రు నాయక్, మహిళ సమాఖ్య అధ్యక్షరాలు కర్నె సుజాత, ప్రజానాట్య మండలి కార్యదర్శి జ్యోతి, శాఖ నాయకులు సౌజన్య, అనిత, శ్రీధర్ రెడ్డి, రాములు, శ్రీకాంత్, రేణుక, మమత, శివ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.






# క్రీడ

## వెస్టిండీస్ వరల్డ్ కప్ ఆశలు సజీవం




ఐసిసి మహిళల వరల్డ్ కప్ క్వాలిఫయర్స్ 2025లో మాజీ ఛాంపియన్ వెస్టిండీస్ అదరగొట్టింది. స్కాట్లాండ్ చేతిలో ఓటమి నుంచి తేరుకున్న విండీస్ ఆఖరి ఓవర్ థ్రిల్లర్‌లో ఐర్లాండ్‌ను ఓడించింది. కెప్టెన్ హేలీ మాథ్యూస్ (4–24) అద్భుత బౌలింగ్ ప్రదర్శనతో వరల్డ్ కప్ అవకాశాల్ని సజీవంగా ఉంచుకుంది. శుక్రవారం జరిగిన పోరులో 182 లక్ష్యాన్ని నిర్దేశించిన విండీస్.. 6 పరుగుల తేడాతో గెలుపొందింది ఆఖరి ఓవర్లో 7 పరుగులు అవసరం కాగా.. అల్లెయె కెల్లీ(18) ని బౌల్డ్ చేసిన మాథ్యూస్ జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించింది. వర్షం కారణంగా మ్యాచ్‌ను 33 ఓవర్లకు కుదించారు. మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్‌కు ఆదిలోనే షాక్. కెప్టెన్ హేలీ మాథ్యూస్(23), ఓపెనర్ క్వియానా జోసెఫ్ 4 పరుగులకే ఔటయ్యారు. 29వ ద్దే రెండు వికెట్ల పడినా సరే.. జైదా జేమ్స్(36)తో కలిసి స్టెఫానీ ఐర్లాండ్ బౌలర్లపై విరుచుకుపడింది. ఆ తర్వాత వచ్చిన చినెల్లె హెన్రీ(46 నాటౌట్) కడదాకా నిలబడి జట్టుకు భారీ స్కోర్ అందించింది.

అనంతరం ఛేదనలో ఐర్లాండ్ ఓపెనర్లు అమీ హంటర్(48), గాబీ లెవిస్(17) దంచికొట్టారు. తొలి వికెట్‌కు 52 రన్స్ జోడించి విజయానికి గట్టి పునాది వేశారు. అయితే.. మాథ్యూస్ విజృంభణతో ఐరిష్ బ్యాటర్లు వరుసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. మిడిల్ ఓవర్లలో కీలక భాగస్వామ్యం నెలకొల్పిన లారా డెలానీ(32), కౌల్టర్ కెల్లీ(26)లను అలియాహ్ అల్లెయ్నే వెనక్కి పంపి ఐర్లాండ్‌ను కష్టాల్లోకి నెట్టింది. చివర్లో ధాటిగా ఆడిన అల్లెయె కెల్లీని() ఔట్ చేసిన మాథ్యూస్ విండీస్‌ను గెలిపించింది.

## అదొక్కటే నన్ను బాధిస్తోంది

### ప్రియాన్ష్ ఆర్య




ఐపిఎల్ 2025లో భాగంగా ఇటీవల చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్ జట్ల ఉత్కంఠభరితమైన మ్యాచ్ జరిగిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో యువ ఆటగాడు ప్రియాన్ష్ ఆర్య వేగంగా సెంచరీ బాదేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఏప్రిల్ 8న జరిగిన ఈ మ్యాచ్ లో పంజాబ్ యువ బౌలర్ చెన్నై బౌలర్లకు చుక్కలు చూపించాడు. 8 ఓవర్లలోనే 5 వికెట్లు కోల్పోయినా.. కేవలం 39 బంతుల్లో సెంచరీ సాధించి జట్టుకు విజయాన్ని అందించాడు. ఈ మ్యాచ్ అనంతరం ప్రియాన్ష్ ఆర్య మాట్లాడుతూ.. ధోనితో మాట్లాడాలని అనుకున్నప్పటికీ తనకు ఆ ఛాన్స్ దొరకలేదని.. అదొక్కటే తనను బాధిస్తోందని చెప్పాడు. ధోని లాంటి ఆటగాళ్లతో ఆడే గొప్ప అవకాశం చాలా కొద్ది మందికి మాత్రమే వస్తుందని ప్రియాన్ష్ పేర్కొన్నాడు. ధోనితో ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నాడు. వికెట్ల వెనుక ధోని ఉన్నప్పుడు ఒత్తిడే సహజమేనని.. అశ్విన్ లాంటి లెజండరీ బౌలర్లను ఎదుర్కొన్నప్పుడు కూడా ఒత్తిడి ఉంటుందన్నాడు. అలాంటి సమయంలో శతకం సాధించడం చాలా ఆనందంగా ఉందన్నాడు. మ్యాచ్ తర్వాత ధోనితో మాట్లాడలనుకున్నానని.. కానీ ఇంటర్వ్యూ ముగించుకునేసరికి ఆయన వెళ్లిపోయారని.. ధోనితో మాట్లాడలేకపోయానని ప్రియాన్ష్ ఆర్య చెప్పుకొచ్చాడు. పంజాబ్ కోచ్ రికీ పాంటింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ గురించి కూడా ప్రియాన్ష్ ఆర్య మాట్లాడాడు. సీఎస్కేతో మ్యాచ్ కంటే ముందు రాజస్థాన్ తో తొలి బంతికే ఔటయ్యానని .. దానికి చాలా బాధ పడ్డానంటూ ప్రియాన్ష్ ఆర్య చెప్పుకొచ్చాడు. కానీ కోచ్ రికీ పాంటింగ్, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఒక్కసారి కూడా విమర్శించలేదన్నాడు. బ్యాటింగ్ ఎలా మెరుగుపరచుకోవాలో చెప్పి తనలో స్ఫూర్తినింపారని ప్రియాన్ష్ ఆర్య స్పష్టం చేశాడు.

## కేకేఆర్ భారీ విజయం



ఐపిఎల్ 2025లో భాగంగా చెన్నైసూపర్ కింగ్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు అలవోకగా విజయం సాధించింది. చెపాక్ స్టేడియంలో సీఎస్కేను 8 వికెట్ల తేడాతో కేకేఆర్ చిత్తుచిత్తుగా ఓడించింది. టాస్ గెలిచిన కేకేఆర్ బౌలింగ్ ఎంచుకోగా.. సీఎస్కే బ్యాటింగ్ చేసింది. సీఎస్కే నిర్ణీత 20ఓవర్లలో 9వికెట్లు కోల్పోయి కేవలం 103 పరుగులు మాత్రమే చేయగలిగింది. 104పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన కోల్‌కతా జట్టు 10.1 ఓవర్లలోనే రెండు వికెట్లు మాత్రమే కోల్పోయి సునాయాసం గా విజయాన్ని సాధించింది. కేకేఆర్ ఈ మ్యాచ్ గెలిచి పాయింట్ల పట్టికలో మూడో స్థానంలో నిలిచింది.

**చెలరేగిన క్వింటన్ డికాక్, సునీల్ నరైన్**

లక్ష్య ఛేదనకు దిగిన కేకేఆర్ ఓపెనర్లు క్వింటన్ డికాక్, సునీల్ నరైన్ ముందు నుంచే దూకుడుగా ఆడారు. క్వింటన్ డికాక్ 16 బంతుల్లోనే 23 పరుగులు చేయగా.. సునీల్ నరైన్ 18 బంతుల్లోనే 44 పరుగులు చేసి ఔటయ్యారు. అనంతరం రహానే(20), రింకూ సింగ్ (15)లు ఇద్దరూ కలిసి కోల్‌కతా జట్టును విజయ తీరాలకు నడిపించారు. సీఎస్కే బౌలర్లలో అన్షుల్ కాంబోజ్, నూర్ అహ్మద్ తలో వికెట్ తీయగలిగారు.

**సీఎస్కే బ్యాటింగ్ పూర్తిగా విఫలం**

కేకేఆర్‌తో జరిగిన మ్యాచ్‌లో సీఎస్కే బ్యాటింగ్ విఫలమైంది. కేకేఆర్ బౌలర్లు సీఎస్కే ఓపెనర్లు ఇద్దరినీ 16పరుగుల స్కోరు వద్ద పెవిలియన్‌కు పంపారు. విజయ్ శంకర్, రాహుల్ త్రిపాఠి మిడిలార్డర్ లో ఇన్నింగ్స్ నిర్వహించడానికి ప్రయత్నించారు. కానీ వారు కూడా కేకేఆర్ బౌలర్ల ముందు నిలబడలేకపోయారు. విజయ్ శంకర్ 21 బంతుల్లో 29 పరుగులు చేశాడు. రాహుల్ త్రిపాఠి 22 బంతుల్లో 16 పరుగులు చేశాడు. ఒకవైపు శివం దూబే సీఎస్కే తరపున పోరాటం చేశాడు. కానీ అతను కూడా జట్టు తరపున వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. సీఎస్కే తరపున శివం దూబే చివరి వరకు నాటౌట్‌గా నిలిచాడు. 29 బంతుల్లో 31పరుగులు చేశాడు. ధోనితో సహా జట్టులోని 6మంది బ్యాటర్లు 6పరుగులు మాత్రమే జోడించారు. ఈ కారణంగానే సీఎస్కే సొంతమైదానంలో విఫలమైంది.

**కేకేఆర్ బౌలింగ్.. అద్భుతమే**

సీఎస్కేపై కేకేఆర్ బౌలింగ్ గురించి చెప్పాలంటే.. చాలా అద్భుతంగా ఉంది. కేకేఆర్ తరపున సునీల్ నరైన్ అత్యధికంగా మూడు వికెట్లు పడగొట్టాడు. హర్షిత్ రాణా, వరుణ్ చక్రవర్తిలు కూడా తమ మ్యాజిక్ ను ప్రదర్శించి తలో రెండు వికెట్లు పడగొట్టారు. వైభవ్ అరోరా, మొయిన్ అలీలు తలో వికెట్ తీసుకున్నారు.

# రీల్




## అక్కకి ప్రియ తమ్ముడిని

### విజయశాంతి కాళ్లకు నమస్కరించిన పృథ్వీ

కల్యాణ్‌రామ్ కథానాయకుడిగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'. విజయశాంతి కీలక పాత్ర పోషిస్తున్నారు. సయీ మంజ్రేకర్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఏప్రిల్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది. చిత్ర ప్రచార కార్యక్రమంలో భాగంగా 'ముచ్చటగా బంధాలే' అంటూ సాగే లిరికల్ వీడియోను చిత్ర బృందం విడుదల చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విజయశాంతి చిత్ర బృందాన్ని పరిచయం చేశారు. ఈ సందర్భంగా బబ్లూ పృథ్వీరాజ్‌ని పిలవగా ఆయన వచ్చి విజయశాంతి కాళ్లకు నమస్కారం చేశారు. 'మీరు నా చిన్న తమ్ముడు' అని అనగా.. 'నేను అక్కకు ప్రియమైన తమ్ముడిని' అంటూ పృథ్వీ వేదికపై చెప్పిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా వైరల్ అవుతోంది. దీంతో వీరిద్దరూ కలిసి ఎప్పుడు సినిమాల్లో నటించారా?అని నెటిజన్లు తెగ వెతికేస్తున్నారు. 1997లో వచ్చిన 'పెళ్లి'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన పృథ్వీ దాదాపు 200లకు పైగా తమిళ, మలయాళ చిత్రాల్లో నటించారు.

## భర్త బ్లేజర్ ధరించి..



అలనాటి నటి భానుప్రియ సోదరి, నటి శాంతి ప్రియ తన లేటెస్ట్ లుక్‌తో అందరినీ షాక్‌కు గురి చేశారు. చనిపోయిన తన భర్త సిద్ధార్థ్ రాయ్ బ్లేజర్ ధరించి.. గుండుతో ఫొటోలకు పోజులిచ్చారు. దీనికి సంబంధించిన ఫొటోలను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. అందానికి తనదైన శైలిలో నిర్వచనం ఇచ్చేందుకే తాను ఈవిధంగా చేసినట్లు చెప్పారు. మనోధైర్యంతో తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.''ఇటీవల నేను గుండు చేయించుకున్నా. విభిన్నమైన అనుభూతిని పొందుతున్నా. మహిళగా మనం జీవితంలో కొన్ని పరిమితులు పెట్టుకుంటాం. సమాజం పెట్టిన కట్టుబాట్లు, నియమ నిబంధనలు పాటిస్తూ మనల్ని మనమే కట్టడి చేసుకుంటాం. ఈవిధమైన మార్పుతో అన్నింటినుంచి నేను విముక్తి పొందాను. ప్రపంచం మనపై విధించిన అందం ప్రమాణాలను విచ్ఛిన్నం చేయాలనే ఉద్దేశంతో ఇలా చేశాను. మనసు నిండా ధైర్యం, నమ్మకంతో ఇలా చేశా. నా భర్తకు సంబంధించిన బ్లేజర్ ధరించి.. ఆయన ఇంకా నా వద్దనే ఉన్నారనే అనుభూతిని పొందాను'' అని శాంతిప్రియ రాసుకొచ్చారు. దీనిపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తంచేస్తున్నారు. కొంతమంది ఆమె నిర్ణయాన్ని విమర్శిస్తున్నారు. ఇది ఏమాత్రం బాలేదంటున్నారు.

## ఇంట్రో సీన్స్‌తో స్టార్ట్




ప్రశాంత్ నీల్ – ఎన్టీఆర్ కలయికలో రాబోతున్న సినిమా పై రోజుకొక రూమర్ వినిపిస్తోంది. ఈ సినిమా షూట్ ఈ నెల 22 నుంచి కొత్త షెడ్యూల్ స్టార్ట్ కానుంది. ఐతే, తాజాగా ఈ షెడ్యూల్ గురించి వినిపిస్తున్న అప్ డేట్ ప్రకారం ఈ సినిమాలో ఎన్టీఆర్ ఎంట్రీ సీన్స్‌ను షూట్ చేస్తారని టాక్. ఇక ఈ మూవీ టైటిల్ 'డ్రాగన్' అని ప్రచారంలో ఉంది. ఐతే, 'డ్రాగన్' సినిమా ని ఎన్టీఆర్ కెరీర్ లోనే అత్యుత్తమ సినిమాల్లో ఒకటిగా చేయాలని ప్రశాంత్ నీల్ ప్రయత్నం చేస్తున్నాడట. అందుకే, ఈ సినిమా స్క్రిప్ట్ కోసం ప్రశాంత్ నీల్ చాలా టైమ్ తీసుకున్నాడు. కాబట్టి, ఇప్పటి వరకూ ప్రశాంత్ నీల్ తీసిన అన్ని సినిమాల్లోకల్లా బెస్ట్ సినిమా ఇదే అవుతుందని అంచనాలు ఉన్నాయి.

## మిమ్మల్ని చూస్తుంటే భయంగా ఉంది


- త్రిష



సోషల్‌మీడియా వేదికగా నెగెటివిటీని వ్యాప్తి చేసే వారిపై నటి త్రిష అసహనం వ్యక్తంచేశారు. ఇతరులపై బురద జల్లడమే వారి పనన్నారు. 'విషపూరితమైన వ్యక్తులు.. అసలు మీరెలా జీవిస్తున్నారు? మీకు ప్రశాంతంగా నిద్ర ఎలా పడుతుంది? ఖాళీగా కూర్చొని ఇతరులను ఉద్దేశించి సోషల్‌మీడియాలో పిచ్చిపిచ్చి పోస్టులు పెట్టడమేనా మీ పని? మిమ్మల్ని చూస్తుంటే నిజంగా భయమేస్తుంది. మీతోపాటు జీవించే వారి విషయంలో బాధగా అనిపిస్తుంది. నిజం చెప్పాలంటే మీది పిరికితనం. ఆ దేవుడు ఆశీస్సులు మీకు ఉండాలని కోరుకుంటున్నా' అని త్రిష ఇన్‌స్టా వేదికగా పోస్ట్ పెట్టారు. ఉన్నట్టుండి త్రిష ఈవిధంగా పోస్టు పెట్టడానికి కారణం లేకపోలేదు. ఆమె నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇందులో ఆమె రోల్‌ను కొంతమంది మెచ్చుకుంటున్నారు. ఆమె అందంగా కనిపించారని అంటున్నారు. మరికొంత మంది మాత్రం ఆమె యాక్టింగ్ ఏమీ బాలేదంటున్నారు. తమిళం తెలిసినప్పటికీ సినిమాలోని తన పాత్రకు వేరే వారితో డబ్బింగ్ చెప్పించడం ఏమిటని ఆమెను ప్రశ్నిస్తున్నారు. ఈమేరకు ఆమె గురించి నెగెటివ్ పోస్టులు పెడుతున్నారు.

## 'కంచగచ్చిబౌలి భూమి' ప్రభుత్వానిదే...

### 'ఎంపవర్ కమిటీ' వివరాలను వెల్లడించిన ఎంపిలు కిరణ్ కుమార్ రెడ్డి, రఘురాంరెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కంచ గచ్చిబౌలిలోని శేరిలింగంపల్లి మండలంలోని సర్వే నెం 25లోని భూమి పూర్తిగా ప్రభుత్వ భూమి అని కాంగ్రెస్ ఎంపిలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘురాంరెడ్డి సుప్రీం కోర్ట్ ఏర్పాటు చేసిన ఎంపవర్ కమిటీకి వివరించారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని ఎంపవర్ కమిటీ సభ్యులను కిరణ్‌కుమార్ రెడ్డి, రఘురాంరెడ్డి శుక్రవారం కలిసి వివరాలతో కూడిన నివేదికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవెన్యూ రికార్డుల ప్రకారం కంచ గచ్చిబౌలి సర్వే నం.25లోని భూమి 'కంచ అస్తబల్ పోరంబోకే సర్కారీ' అంటే ప్రభుత్వ భూమిగా నమోదైందని వివరించారు. 1975లో యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కంచ గచ్చిబౌలి గ్రామంలోని సర్వే నంబర్ 25,ఇతర సర్వే నంబర్లలో ఉన్న మొత్తం భూమిని స్వాధీనం చేసుకున్నారని వివరించారు. ఈ భూమి అన్యాక్రాంతమైందన్నారు. రెవెన్యూ రికార్డులు, అటవీ శాఖ ప్రకారం సర్వే నంబర్ 25లోని భూమిని 'అటవీ'గా వర్గీకరించలేదని, తెలిపారు.

## బీజేపీ తమిళనాడు కొత్త అధ్యక్షుడు నాగేంద్రన్

**చెన్నై:** బిజెపి తమిళనాడు కొత్త అధ్యక్షుడిగా తిరునల్వేలి శాసనసభ్యుడు నైనార్ నాగేంద్రన్ పగ్గాలు చేపట్టనున్నారు. ప్రస్తుతం రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా ఉన్న అన్నామలై స్థానంలో నాగేంద్రన్ బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ పదవికి నాగేంద్రన్ ఒక్కరే శుక్రవారం నామినేషన్ వేశారు. దీంతో ఆయన నియామకం ఖాయమైంది. నాగేంద్రన్ పేరును అన్నామలై ప్రతిపాదించగా... పార్టీ ఇతర నేతలు బలపరిచారు. నాగేంద్రన్ నియామకానికి సంబంధించిన అధికారిక ప్రకటన ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో శనివారం ప్రకటించనున్నారు. నైనార్ నాగేంద్రన్ ప్రస్తుతం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. తొలుత ఆయన అన్నాడీఎంకేలో పనిచేశారు. ప్రస్తుతం ఆయన తిరునల్వేలి నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యేగా ఉన్నారు.

## ప్రభుత్వానికి నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

నిర్ణయించింది. ఆ జీవోను సవాల్ చేస్తూ పి. శ్యాంసుందర్‌రెడ్డి ఇతరులు దాఖలు చేసిన పిటిషన్లను తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజయ్ పాల్, జస్టిస్ రేణుక యారాలతో కూడిన ధర్మాసనం గురువారం విచారించింది. పిటిషనర్ల తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ పాత నిబంధనల ప్రకారం ఎస్టీకు ఆరు శాతమే రిజర్వేషన్లు ఉండాలని, పెంపుదల చేయడం చెల్లదని, పెంచిన రిజర్వేషన్ల వల్ల ఇతర వర్గాలకు అన్యాయం జరుగుతుందని అన్నారు. ఇదిలా ఉండగా, పెంచిన రిజర్వేషన్లను కొనసాగించాలంటూ ఎస్టీ సంఘాలు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశాయి. ఈ పిటిషన్‌లో తమ వాదనలు కూడా వినాలని కోరాయి. రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించి ఎస్టీలకు 10 రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించిందని చెప్పాయి. వాదనల తర్వాత ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిన హైకోర్టు తదుపరి విచారణను జూన్ 12కి వాయిదా వేసింది. ప్రభుత్వం నియామకాలు జరిపితే అవి తుది తీర్పునకు లోబడి ఉంటాయని షరతు విధించింది.

## అమలు ఎప్పుడు? (మొదటి పేజీ తరువాయి)

హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. దీనిని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్‌పాల్, జస్టిస్ రేణుక యారా బెంచ్ శుక్రవారం విచారించింది. 2025–26 విద్యా సంవత్సరం నుంచి ఆర్‌టీఈ చట్టంలోని సెక్షన్ 12(1)(సీ)ని అమలు చేస్తారో లేదో చెప్పాలని రాష్ట్రాన్ని కోరింది.




## ఔటర్ పరిధిలో హద్దుల నిర్ణయానికి ఎన్ఆర్ఎస్‌సితో ఒప్పందం

- ఇక భూమి వివరాలు ఎంతో సులభం
- ఎంఓయుపై ఇరు సంస్థల సంతకం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలో ప్రభుత్వ స్థలాలు, చెరువుల సంరక్షణలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న హైడ్రా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో హద్దులు నిర్ణయించేందుకు నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌తో (ఎన్ఆర్ఎస్‌సి)తో శుక్రవారం ఎంఓయు కుదుర్చుకుంది. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్, ఎన్ఆర్ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఇరు శాఖలకు చెందిన పలువురు అధికారులు కూడా పాల్గొన్నారు. ఎన్ఆర్ఎస్‌సి సహకారంతో శాటిలైట్ చిత్రాల ద్వారా సరిహద్దులు నిర్ణయించనున్నట్లు హైడ్రా కమిషనర్ ఎ.వి. రంగనాథ్ తెలిపారు. ఎక్కడ చెరువు ఉంది, ఆ చెరువు విస్తీర్ణం ఎంత, కాలువలు, నాలాల పరిస్థితి ఏంటనే వివరాలను రూపొందించడంలో ఎన్ఆర్ఎస్‌సి సాంకేతికత తమకు ఉపయోగపడుతుందన్నారు. చెరువుల ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లకు సంబంధించి హద్దుల విషయంలో ఎలాంటి అపోహలకు ఆస్కారం లేకుండా సరైన సమాచారం అందించడమే హైడ్రా లక్ష్యమని తెలిపారు. ఔటర్ పరిధిలో ప్రభుత్వ స్థలాల సరిహద్దులను నిర్ణయించడంలో ఇక నుంచి తేలిక అవుతుందన్నారు. ప్రభుత్వ, ప్రజావసరాలకు ఉద్దేశించిన భూముల వివరాలతో పాటు చెరువుల హద్దులు అందుబాటులో ఉంటే ఆక్రమణలకు ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. ప్రముఖ విద్యా సంస్థలకు చెందిన నిపుణులతో 100 శాతం నమ్మకమైన సమాచారాన్ని అందుబాటులోకి తీసుకు రావడంలో ఎన్ఆర్ఎస్‌సి శాటిలైట్ చిత్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రహదారులు ఇలా ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాల సమాచారం ప్రజలకు అందుబాటులోకి తీసుకురాడానికి ఎన్ఆర్ఎస్‌సితో నేడు కుదుర్చుకున్న ఒప్పందం మైలు రాయి లాంటిదన్నారు. 1970వ సంవత్సరంలో సర్వే ఆఫ్ ఇండియా సర్వే చేసిన టోపో షీట్లు, కెడెస్ట్రియల్ మ్యాప్స్, రెవెన్యూ రికార్డులు, చెరువులకు సంబంధించిన సమాచారంతో పాటు ఎన్ఆర్ఎస్‌సి శాటిలైట్ ఇమేజీలతో సమగ్ర సమాచారం అందుబాటులోకి తీసుకురావడమే హైడ్రా లక్ష్యమన్నారు. చెరువుల పునరుద్ధరణ, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ, పర్యావరణ హితమైన నగరాన్ని రూపొందించడానికి ఇంత పెద్దయెత్తున చర్యలు తీసుకున్న మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలబడుతుందని ఎన్ఆర్ఎస్‌సి డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్ అన్నారు. పర్యావరణాన్ని కాపాడుకుంటే, దేశంలోనే గొప్ప నగరంగా హైదరాబాద్‌కు పేరు ప్రఖ్యాతలు వస్తాయన్నారు. హైడ్రా చర్యలతో ఇది సాధ్యమౌతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ విషయంలో హైడ్రాకు పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు.

## చైనా ఎదురుదాడి

(మొదటి పేజీ తరువాయి)

చైనా. అమెరికా టారిఫ్‌లను విపరీతంగా పెంచడం ప్రపంచ వాణిజ్య చరిత్రలో ఒక పరిహాసంగా మిగిలిపోతుందని చైనా కస్టమ్స్ టారిఫ్ కమిషన్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుత సుంకాల రేటుతో అమెరికా వస్తువులను దిగుమతి చేసుకోవడానికి అమెరికా మార్కెట్ సిద్ధంగా ఉండదని వ్యాఖ్యానించింది. ఒకవేళ అమెరికా సుంకాలు ఇంకా పెంచితే, ఆ దేశ వస్తువులను చైనా పూర్తిగా దూరం పెడుతుందని పేర్కొంది. అమెరికా నుంచి చేసుకుంటున్న దిగుమతులపై పెంచిన టారిఫ్ శనివారం నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. అయితే, ఈ సమస్యను చర్చించడానికి చైనా ఎప్పుడూ సిద్ధంగానే ఉందని స్పష్టం చేసింది.

## పిడుగుల వర్షం

(మొదటి పేజీ తరువాయి)

గయ, పాట్నా, షేక్‌పురాలో నలుగురు చొప్పున, జమైలో ముగ్గురు, జెహనాబాద్‌లో ఇద్దరు, గోపాల్‌గంజ్, ముజఫర్‌నగర్, అర్వాల్, దర్భాంగ, బెగుసరాయ్, సహ్రస, కటిహార్, లఖిసరాయ్, నవాడ, భగల్‌పూర్ జిల్లాల్లో ఒకరు చొప్పున మృతి చెందారు. అదే విధంగా పిడుగులు, వడగళ్ల వర్షాలకు అనేక మంది ధ్వంసమయ్యాయి. పశువులు మృత్యువాత పడ్డాయి. వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయి. ప్రభావిత ప్రాంతాల్లో ఉపశమన, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని జిల్లా మేజిస్ట్రేట్ పేర్కొన్నారు. మృతదేహాలను పోస్టు మార్టం తరువాత వారి బంధువులకు అప్పగించాలని ఆదేశాలు జారీ చేశారు. అనేక ప్రాంతాల్లో రోడ్లపై చెట్లు కూలిపోగా వాటిని తొలగిస్తూ వాహన రాకపోకలకు అంతరాయం లేకుండా చేస్తున్నారు. ఈ చర్యల్లో పోలీసు సిబ్బంది పెద్ద సంఖ్యలో మోహరించి యుద్ధప్రాతిపదికన పనులు చేస్తున్నారు. కాగా, పిడుగులు, వర్షం సంబంధిత ఘటనల్లో మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరి చొప్పున రూ. 4 లక్షల పరిహారం ప్రకటిస్తునట్లు ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పేర్కొన్నారు. ప్రజల ఎవరూ అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని విజ్ఞప్తి చేశారు. బుధవారం, బీహార్‌లోని నాలుగు జిల్లాల్లో పిడుగుపాటుకు 13 మంది మరణించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన తాజా బీహార్ ఆర్థిక సర్వే (2024–25) నివేదిక ప్రకారం... 2023లో రాష్ట్రంలో 275 పిడుగులు/ఉరుములతో కూడిన మరణాలు సంభవించాయి. రోహ్తాస్ (25), గయ (21), ఔరంగాబాద్ (19), జముయ్ (17), మాధేపురా, భాగల్పూర్ (16 చొప్పున)లలో నమోదయ్యాయి. ఇదిలా ఉండగా, జార్ఖండ్ హజారిబాగ్ జిల్లాలో పిడుగుపాటుకు నలుగురు మృతి చెందారు. పద్మ, చుర్చు బ్లాక్‌లలో గురువారం మధ్యాహ్నం ఈ ఘటనలు జరిగాయి. పద్మలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వారు పశువులను మేపేందుకు వెళ్లగా వర్షం కారణంగా ఓ గుడిసెలకి వెళ్లారు. దీంతో గుడిసెపై పిడుగుపడడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. అదే విధంగా చుర్చులో వంటక చెరకుకోసం అడవికి వెళ్లగా పిడుగుపడి ఓ వ్యక్తి మరణించాడు. మృతదేహాన్నింటినీ పోస్టుమార్టం నిమిత్తం షేక్ భిఖారీ మెడికల్ కాలేజీ, ఆసుపత్రికి గురువారం సాయంత్రం తరలించారు.

## గోండియా–బల్హార్షా డబ్లింగ్ ప్రాజెక్ట్‌కు ఆమోదం




### తెలంగాణకు జరిగే ప్రయోజనాలు వెల్లడించిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** గోండియా–బల్హార్షా డబ్లింగ్ ప్రాజెక్ట్‌కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలపిందని, ఈ ప్రాజెక్ట్ వల్ల తెలంగాణ, ఛత్తీస్‌ఘఢ్ రాష్ట్రాలకు ప్రయోజనాలు చేకూరుతాయని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. కేంద్రం తీసుకున్న నిర్ణయాలను ముంబై నుంచి అశ్వినివైష్ణవ్ అధికారులతో వర్చువల్‌గా మాట్లాడారు. సికింద్రాబాద్‌లోని సంచాలన్ భవన్ నుండి సికింద్రాబాద్ డివిజన్ డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, ఇతర డివిజన్ సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. కేంద్ర మంత్రివర్గం ఆమోదించిన గోండియా–బల్హార్షా డబ్లింగ్ ప్రాజెక్టు ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య ప్రయాణీకులకు అలాగే సరుకు రవాణాకు ఎంతగానో సహాయపడుతుందని అన్నారు. గోండియా–బల్హార్షా మధ్య 240 రూట్ కిలోమీటర్ల మేర డబ్లింగ్ ప్రాజెక్టును రూ.4,819 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్నామని తెలిపారు. ఈ డబ్లింగ్ ప్రాజెక్టు మహారాష్ట్రలోని విదర్భ, మరాఠ్వాడ ప్రాంతాలలో ఉత్తర తెలంగాణ ప్రాంతంలోని అనేక జిల్లాల్లో ఆర్థిక కార్యకలాపాలను మెరుగుపరుస్తుందని రైల్వే మంత్రి పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత మహారాష్ట్రలోని గోండియా, భండారా, గడ్చిరోలి, చంద్రాపూర్ జిల్లాలు, తెలంగాణలోని కొమరంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలు ఎంతో ప్రయోజనం పొందుతాయని తెలియజేశారు. గోండియా బల్హార్షా మధ్య ఉన్న సెక్షన్ లో 29 స్టేషన్లు, 36 వంతెనలు, 338 చిన్న వంతెనలు, 67 ఆర్‌యుబిలు ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్ట్ పర్యాటక రంగానికి ఊతం ఇవ్వడమే కాకుండా, కాజీపేట బల్హార్షా గ్రాండ్ ట్రంక్ మార్గం ద్వారా మరిన్ని సరుకు రవాణా, ప్రయాణీకుల రైళ్లను నడపడంలో సహాయపడుతుందని తెలిపారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at H.No 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda Main Road, Nagole, Hyderabad - 500 068 RNI APTEL /1998/04664 **Editor : Makkena Subbarao,** Editorial : 040-29884450/51, E-mail : editorprajapaksham@gmail.com